PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 303 | విజయవాడ, శుక్రవారం 7 జూన్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 7 June 2024 | Rs

మహిళలు, చిన్నారుల మృతదేహాలు

ఉగ్రదాడులను మించిన ఉన్మాదం

- గాజాలో పాఠశాలపై ఇజ్రాయిల్ బాంబు దాడి
- 23 మంది మహిళలు, చిన్నారులు సహా 68 మంది మృతి

గాజా : అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో చెలరేగుతోంది. హమాస్‌ను అంతమొందించే పేరుతో గత ఎనిమిది మాసాలుగా అమాయకులైన పాలస్తీనియన్ పౌరులను ఊచకోత కోస్తున్న నెతన్యాహు ప్రభుత్వం తాజాగా సెంట్రల్ గాజాలో నిర్వాసితులైన పాలస్తీనియన్లు తలదాచుకున్న పాఠశాల భవనంపై బాంబుల వర్షం కురిపించి 68 మంది ప్రాణాలను బలిగొన్నది. వీరిలో 23 మంది మహిళలు, పిల్లలు వున్నారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. ఈ దాడిలో మృతుల సంఖ్య ఇంకా పెరగొచ్చని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సెంట్రల్ గాజాలో కొత్తగా వైమానిక, పదాతి దాడులు ప్రారంభిస్తున్నట్లు మిలటరీ ప్రకటించిన కొద్దిసేపటికే ఈ దాడి జరిగింది. స్కూలుపై జరిగిన దాడికి సంబంధజంచి ఇంతవరకు ముప్పయి మృతదేహాలు ఆసుపత్రికి వచ్చాయని అల్ అక్సా మార్టియర్స్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇవి కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో ఇంకా అనేక మంది చనిపోయారని ఈ వర్గాలు తెలిపాయి. మంగళ, బుధవారాల్లో జరిగిన దాడుల నేపథ్యంలో 70 మృతదేహాలు తమ వద్దకు వచ్చాయని, 300 మందికి పైగా గాయపడ్డారని డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ తెలిపింది. పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న ఈ స్కూలుపై తమ యుద్ధ విమానాలు దాడి చేసిన మాట నిజమేనని ఇజ్రాయిల్ మిలటరీ అంగీకరించింది. అయితే హమాస్, ఇస్లామిక్ జిహాదీలు ఉన్నారని సమాచారం ఉన్నందునే దాడి చేసినట్లు సాకు చూపింది.

ఇక సెలవు

- మీ ఆదరాభిమానాలకు ధన్యవాదాలు : సునీల్ ఛెత్రీ
- భారత్-కువైట్ ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రా

8

రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం

ఆ దిశలోనే ఢిల్లీలో పని • ఎంపిలకు బాబు దిశానిర్దేశం • 12న ప్రమాణస్వీకారం చేస్తానని వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని ఎంపిలకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గతంలో వైసిపి అధినేత జగన్, ఆ పార్టీ ఎంపిలు కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదని అన్నారు. దానికి భిన్నంగా టిడిపి ఎంపిలు వ్యవహరించాలని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా పని చేయాలని అన్నారు. 'స్టేట్ ఫస్ట్' నినాదంతో పని చేయాలన్నారు. ప్రజలు తమకు అనుకూలంగా భారీ తీర్పు ఇచ్చారని, అయితే ఈ తీర్పుతో ఎవరూ ఆకాశంలో ఎగరొద్దని చెప్పారు. నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, జగన్ విషయంలో అదే జరిగిందని చెప్పారు. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ నెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ వస్తారని చెప్పారు.

బ్యూరోక్రాట్ల పాలన ఉండదు

తాను అధికారుల మాటలే వింటానని అపవాదు ఉందని, ఇక నుండి ఆ పరిస్థితి ఉండదని చెప్పారు.

పార్టీ పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

'రాష్ట్రంలో బ్యూరోక్రాట్‌ల పాలన ఉండదు. అన్ని విషయాలు నేనే వింటా' అని అన్నారు. 'ఇక నుండి మారిన చంద్రబాబుని చూస్తారు' అని అన్నారు. ఎంపిలందరూ తరచూ తనను కలవాలని, తాను బిజీగా ఉన్నా పక్కకు వచ్చి మాట్లాడి వెళ్తానని చెప్పారు. ఇక నుంచి ప్రతి అంశం తానే వింటానని, తానే చూస్తానని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు కూడా కలిసి పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు కలిసి కార్యకర్తలు, నేతలకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ ఐదేళ్ల నేతలు, కార్యకర్తలు తనకోసం ప్రాణాలిచ్చారని, కత్తి మీద పెట్టినా పార్టీని, తనను వీడలేదన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదని చెప్పారు. కార్యకర్తల ఇబ్బందులు మనోవేదనను కలిగించాయన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పెమ్మసాని చంద్రశేఖర్, కేశినేని చిన్ని, కృష్ణప్రసాద్, ఎం భరత్, పుట్టా మహేష్ యాదవ్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మిగిలిన ఎంపిలు జూమ్ యాప్ ద్వారా పాల్గొన్నారు.

11న టిడిఎల్‌పి

తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్ష (టిడిఎల్‌పి) సమావేశం ఈ నెల 11వ తేదీన జరగనుంది. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. అదేవిధంగా మంత్రుల జాబితా కూడా అదే రోజు వెల్లడించే అవకాశం ఉంది.

ఢిల్లీకి చంద్రబాబు

చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని ఎన్‌డిఎ మిత్రపక్షాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. ఈ బృందంలో చంద్రబాబు కూడా ఉంటారు.

జైరాం రమేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం

- విచారణకు జెపిసి వేయండి
- రాహుల్‌గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు షేర్లలో పెట్టుబడులు పెట్టాలంటూ స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా సూచనలిచ్చారని, ఫలితంగా రిటైల్ ఇన్వెస్టర్లు లక్షల కోట్ల రూపాయిలను పోగొట్టుకున్నారని, ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణమని వ్యాఖ్యానించారు. ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆయన, బూటకపు ఎగ్జిట్ పోల్స్ తర్వాత స్టాక్ మార్కెట్లు ఎగిశాయని, జూన్ 4న ఫలితాలు వచ్చిన తర్వాత కుప్పకూలాయన్నారు.

"ఎన్నికల సందర్భంగా ప్రధాని, కేంద్ర హోం మంత్రి, ఆర్థిక మంత్రి స్టాక్ మార్కెట్‌పై వ్యాఖ్యలు చేయడాన్ని మేం తొలిసారిగా గమనించాం. స్టాక్ మార్కెట్ అత్యంత వేగంగా పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. హోం మంత్రి మాట్లాడుతూ జూన్ 4న స్టాక్ మార్కెట్ ఎగిసిపడుతుందని, ఈలోగా మీరందరూ అందులో ఇన్వెస్ట్ చేయాలని కోరారు. ఆర్థిక మంత్రి కూడా ఇలాగే వ్యాఖ్యలు చేశారు. జూన్ 4లోగా షేర్లు కొనాలని అమిత్ షా అంటే, జూన్ 4న స్టాక్ మార్కెట్లు రికార్డులు బద్దలు కొడతాయని మోడీ వ్యాఖ్యానించారు. అసలు ప్రధాని, హోం మంత్రి ఇన్వెస్టర్లకు ఎందుకు ఇలా పెట్టుబడులు పెట్టాలని సూచనలు చేశారు." అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా రిటైల్ ఇన్వెస్టర్లు రూ.30లక్షల కోట్లు నష్టపోయారన్నారు. ఇది అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణమని వ్యాఖ్యానించారు.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఐదు కోట్ల కుటుంబాలకు వారెందుకు నిర్దష్టంగా సూచనలు చేశారని రాహుల్ ప్రశ్నించారు. పెట్టుబడులు పెట్టాలని సూచించడం వారి పనా? స్టాక్ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడినందుకు సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన ఒకే మీడియాకు ఇద్దరూ మిగతా 2లో

సెలవుపై సిఎస్

- ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కూడా
- త్వరలో మరికొందరు అధికారులు

3

షరతులు వర్తిస్తాయి

- బిజెపికి నితీష్ మెలిక
- 'అగ్నివీర్', కులగణన, బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ల ప్రస్తావన

7

ఎపి, బీహార్‌లకు ప్రత్యేక హోదా నెరవేరుస్తారా..?

- మోడీకి జైరాం రమేష్ ప్రశ్నలు



కాన్వాయ్ వెళ్తున్న ప్రాంతంలో ట్రాఫిక్ ఆపొద్దు

- భద్రతా సిబ్బందికి చంద్రబాబు సూచన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉండవల్లి కరకట్టతోపాటు ఇతర ప్రాంతాల్లో తన కాన్వాయ్ వెళ్తున్న సమయంలో ట్రాఫిక్‌ను ఆపొద్దని భద్రతా సిబ్బందికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సూచించారు. ఉండవల్లి నుంచి గురువారం ఢిల్లీకి వెళ్తున్న క్రమంలో సాధారణ ప్రజల వాహనాలను పోలీసులు నిలిపివేశారు. విఐపి భద్రత పేరుతో కాన్వాయ్ వెళ్లే దారిలో గంటల తరబడి వాహనాలు నిలిపివేసే విధానాలకు స్వస్తి పలకాలని చెప్పారు. తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అతి తక్కువ సమయం మాత్రమే పౌరుల వాహనాలు నియంత్రించి వాహనదారులు ఇబ్బందిపడకుండా చూడాలని సూచించారు. భద్రతా చర్యలు పాటిస్తూనే సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తన రాకపోకలు ఉండేలా చూడాలని ఆదేశాలిచ్చారు. బారికేడ్లు, పరదాలు, రోడ్లు మూసివేత, షాపుల బంద్ వంటి పోకడలకు స్వస్తి చెప్పాలని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరారెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

విభజన చట్టం సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం..

- చంద్రబాబుకు రేవంత్ ఫోన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందించారు. ఎపి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకుందామని, అందుకు సహకరించాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఫలితాలపై సమీక్ష జరిగింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంపి బలరాంనాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచంద్రనాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. అదే సమావేశం నుంచి చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు.

సిఎం కార్యదర్శిగా ముద్దాడ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రను నియమించనున్నట్లు తెలిసింది. ఈమేరకు ప్రక్రియ పూర్తయినట్లు సమాచారం. గతంలోనూ ఆర్థికశాఖలోనూ, సంక్షేమశాఖల్లోనూ పనిచేసిన ముద్దాడకు సౌమ్యుడిగా పేరుంది. ఆయన్ను సిఎం కార్యదర్శిగా నియమించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. 1996 బ్యాచ్‌కు చెందిన ముద్దాడ ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. 2023 వరకూ మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించారు. 2023 జులై నుండి పోస్టింగు కోసం వెయిటింగ్‌లో ఉన్నారు.

ప్రజలు మెరుగైన అభివృద్ధిని కోరుకున్నారు

- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కన్నా మెరుగైన పాలనను ప్రజలు కోరుకున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అదే తమ ఓటమికి కారణంగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. విజయనగరంలోని మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సయ్య నివాసంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ఓటమికి కేవలం జగన్‌మోహన్‌రెడ్డిని బాధ్యులను చేయడం సరికాదన్నారు. ఓటమిలో తామంతా భాగస్వాములమేనని తెలిపారు. ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్లుగా తమకు మంచి పాలన అందించే అవకాశం కల్పించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇకపై కూడా ప్రజలకు, వైసిపి శ్రేణులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలని హితవుపలికారు. సిపిఎస్ రద్దు, డిఎస్‌సి నోటిఫికేషన్ వంటి హామీలను వందశాతం నెరవేర్చాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉందని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రులు పి.రాజన్నదొర, పి.పుష్పశ్రీవాణి, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అరకు లోక్‌సభ స్థానంలో..
బిజెపిని నిలువరించిన సిపిఎం

- ఎర్రజెండాకు ఏజెన్సీలో పెరిగిన ఆదరణ

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించిన 'కూటమి' విజయానికి అరకు లోక్‌సభ స్థానంలో మాత్రం సిపిఎం బ్రేక్ వేసింది. ఈ ఎన్నికల్లో కూటమి తరుపున అరకు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత విజయాన్ని సిపిఎం అభ్యర్థి పి.అప్పలనర్స అడ్డుకున్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న ఆదివాసీ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం సాగిస్తున్న సిపిఎం ఈ సారి ఇక్కడి పార్లమెంట్ బరిలో నిలిచింది. ఇదిలా ఉండగా గతంలో వైసిపి తరపున అరకు ఎంపిగా గెలిచిన కొత్తపల్లి గీత ఈసారి బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె అభ్యర్థిత్వం పట్ల ఏజెన్సీ అంతటా వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి చలువతో ఆమె విజయం సాధిస్తుందని పలువురు భావించారు. ఆ అంచనా ఇప్పుడు తప్పయింది. అరకు లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా వాటిలో ఐదు స్థానాల్లో టిడిపి, జనసేన అభ్యర్థులు గెలిచారు. కేవలం అరకు, పాడేరుల్లో మాత్రమే వైసిపి గెలుపొందింది. ఈ లెక్కన బిజెపి అభ్యర్థి గీత తప్పనిసరిగా గెలుపొందాలి. వాస్తవానికి అరకు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూటమి అభ్యర్థులకు 5,50,000 ఓట్లు వచ్చాయి. ఈ అసెంబ్లీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లన్నీ ఎంపి అభ్యర్థి గీతకు వచ్చి ఉండుంటే ఆమె సునాయాసంగా గెలిచేది. కానీ ఆమెకు 4,26,425 ఓట్లు వచ్చాయి. సరిగ్గా విజయానికి ఆమె 50,580 ఓట్లు దూరంలో ఉండిపోయారు. ఆమె విజయానికి సిపిఎం అభ్యర్థి పి.అప్పలనర్స బ్రేక్ వేశారన్న చర్చ ఏజెన్సీలో సాగుతోంది. ముఖ్యంగా అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో వైసిపి 97,656 ఓట్లు సాధించింది. సరిగ్గా ఈ ఓట్లే ఆదివాసీ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్న బిజెపిని నిలువరించాయి.

అంకెల్లో ఇలా..

అరకు అసెంబ్లీ సెగ్మెంట్‌లో బిజెపి ఎంపి అభ్యర్థి గీత 29, 254 ఓట్లతో మూడో స్థానంలోకి పడిపోయారు. ఇక్కడ సిపిఎం అభ్యర్థి అప్పలనర్స 45,109 ఓట్లతో బిజెపిపై 15,855 ఓట్ల ఆధిక్యత కనబరిచారు. అలాగే రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్‌లో గెలుపొందిన టిడిపి అభ్యర్థి మిరియాల శిరీష దేవి సాధించిన ఓట్లు 90, 087 కాగా అక్కడ బిజెపి ఎంపి అభ్యర్థి గీతకు 75, 766 ఓట్లు మాత్రమే లభించాయి. 15 వేల ఓట్ల పైచిలుకు క్రాస్ జరిగాయి. ఇక్కడ సిపిఎం ఎంపి అభ్యర్థి అప్పలనర్సకు 24,847 ఓట్లు వచ్చాయి. అలాగే ఇక్కడ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావుకు 21,265 ఓట్లు రాగా ఎంపి అభ్యర్థికి ఆ సంఖ్యకు అదనంగా 3,582 ఓట్లు పడ్డాయి. పాడేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో టిడిపి అభ్యర్థి గిడ్డి ఈశ్వరికి 48,832 ఓట్లు రాగా అరకు ఎంపి అభ్యర్థి గీతకు 35,836 ఓట్లు మాత్రమే పడ్డాయి. ఇక్కడ 12,996 ఓట్లు క్రాస్ అయ్యాయి. ఈ సెగ్మెంట్‌లో సిపిఎం ఎంపి అభ్యర్థి అప్పలనర్స 27,700 ఓట్లు సాధించారు. అల్లూరి జిల్లాలోని ఈ మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇండియా బ్లాక్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థుల కంటే సిపిఎంకు అధికంగా ఓట్లు పోలయ్యాయి. పార్టీలకతీతంగా ఎర్రజెండాను ఆదివాసీలు ఆదరించారు. మొత్తానికి అరకు పార్లమెంట్ స్థానంలో బిజెపి ఓటమిలో సిపిఎం కీలకంగా మారింది.

గెలిచినా పార్లమెంట్ స్థానంలో పట్టుకోల్పోయిన వైసిపి

అరకు పార్లమెంట్ స్థానాన్ని వైసిపి దక్కించుకున్నా తన పట్టును ఈసారి కోల్పోయింది. గత ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ విజయం సాధించి, ఎంపి స్థానాన్ని సైతం దక్కించుకున్న ఆ పార్టీ ఈసారి ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటమి పాలయ్యింది. కేవలం పాడేరు, అరకుల్లో మాత్రమే ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులు గెలుపొందారు. అయితే లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో వైసిపి అసెంబ్లీ అభ్యర్థులకు, ఎంపి అభ్యర్థికి క్రాస్ ఓటింగ్ లేకుండా ఇంచుమించుగా సరిసమానంగా ఓట్లు రావడంతో ఎంపి స్థానాన్ని వైసిపి నిలబెట్టుకోగలిగింది.

అరకు పార్లమెంట్ స్థానంలో ఎవరికెన్ని ఓట్లు

గుమ్మ తనూజారాణి (వైసిపి) - 477005
కొత్తపల్లి గీత (బిజెపి) - 426425
పి.అప్పలనర్స (సిపిఎం) - 123129

శిబిరాల ఎత్తివేతపై కమిటీ

- చంద్రబాబుతో చెప్పి చేయాలని నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధానిలో గత ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన నిరసన దీక్షా శిబిరాల ఎత్తివేతపై కమిటీ వేయాలని రైతులు నిర్ణయించారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌తో చర్చిస్తున్నారు. భవిష్యత్‌లో ఏమి చేయాలనే అంశంపై తమ అభిప్రాయాలు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతితో దీక్షలు విరమించుకోవాలని నిర్ణయించారు. దీనిపై బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించగా కొంత ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో శిబిరాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకూ అమరావతిలో జరిగిన ప్రత్యక్ష విధ్వంసంపైనా ఒక నివేదికను రూపొందించాలని, దాన్ని చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించాలని నిర్ణయించారు. త్వరలోనే అమరావతిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉన్న నేపథ్యంలో ఆ కార్యక్రమం అనంతరమే విరమణ కార్యక్రమాన్ని పెట్టుకోవాలని, ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగాలని నిర్ణయించారు. ఉద్యమంలోనూ, వైసిపి ప్రభుత్వ వేధింపుల వల్ల చనిపోయిన వారి జ్ఞాపకంగా ఒక జ్ఞాపికను నిర్మించాలని అనుకున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదు.

పోలీసుల ఆధీనంలోకి ముఖ్య కార్యాలయాలు

- ఫైబర్‌నెట్, సిఐడి ఆఫీసులకు తాళాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కీలక కార్యాలయాల్లో ఫైళ్ల తస్కరణకు, మార్పిడికి అవకాశం ఉందంటూ నిఘా వర్గాలు చేసిన హెచ్చరికతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్య కార్యాలయాల వద్ద పోలీసుల భద్రతను పెంచింది. కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి ఏకంగా తాళాలు వేశారు. అక్కడ సిబ్బంది మొత్తాన్ని బయటకు పంపించేశారు. కుంచనపల్లిలో సిట్ కార్యాలయంలో చంద్రబాబు నాయుడి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. ఆ విచారణకు సంబంధించిన సమాచారం అంతా అక్కడే ఉంది. దాన్ని తారుమారు చేస్తారన్న అనుమానంతో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. ఎపి ఫైబర్ నెట్, డిజిటల్ కార్పొరేషన్ కార్యాలయాలకు కూడా తాళాలు వేశారు.

ఇప్పటికే రాష్ట్ర సచివాలయంలోని ఐటి విభాగం వద్ద ఉన్న డేటా మొత్తాన్ని సేకరించారు. డిలీట్ చేయడానికి వీల్లేకుండా ఆదేశాలు ఇచ్చారు. ఎస్‌డిఆర్‌ఐ కార్యాలయాన్ని కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మంగళగిరిలోని ఎపిఐఐసి కార్యాలయంలో ఉన్న సిసిఎల్ఎలోనూ ఎటువంటి ఫైళ్లు బయటకు వెళ్లకూడదని ఆదేశించినట్లు తెలిసింది. వీటితోపాటు అనేక ప్రభుత్వ శాఖలపైనా నిఘా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆర్థికశాఖలో ఎటువంటి లావాదేవీలు జరపొద్దని ఆదేశించారు. సిబ్బందిపైనా నిఘా ఏర్పాటు చేశారు. తమకు ఆర్థికపరమైన అంశాల్లో ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగించారంటూ బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు సిఎస్, ఆర్థికశాఖ కార్యదర్శిపై ఫిర్యాదు చేశారు. తాడిగడపలోని మైనింగుశాఖ కార్యాలయంలోనూ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. రాష్ట్రంలో జరిగిన అత్యంత అవినీతి వ్యవహారంలో ఇసుక కూడా ఉంది. దీంతో అక్కడ సిబ్బంది వివరాలు, వారు చేసే పనులు, పాస్‌వర్డులు ఎవరివద్ద ఉంటాయి. సమాచారాన్ని ఎవరు మానిటరింగ్ చేస్తారనే విషయాలన్నీ నమోదు చేసుకున్నారు. ప్రసాదంపాడులోని అబ్కారీ శాఖ కార్యాలయాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇక ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అశోక్ నగర్‌లోని పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారులకు ఫైళ్లు కదిలించవద్దంటూ ఆదేశాలు జారీ అయ్యాయి.

సమాచార కమిషనర్ విన్నపానికి తిరస్కరణ

సమాచారశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి డిప్యుటేషన్ రద్దు కోరుతూ ప్రభుత్వానికి విన్నవించుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఇటువంటి విన్నపాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని ఉన్నతాధికారులు చెప్పినట్లు సమాచారం.

కోలాహలంగా చంద్రబాబు నివాసం

- కరకట్టపై రెండోరోజూ రద్దీనే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు నివాసంలో సందడి నెలకొంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చంద్రబాబును, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసేందుకు గురువారం కూడా క్యూకట్టారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, వినుకొండ, విశాఖపట్నం తూర్పు, తుని, ప్రత్తిపాడు, మైలవరం, రాజమండ్రి రూరల్, కొత్తపేట, ఉరవకొండ, మండపేట, సాలూరు, పాయకరావుపేట, మైదుకూరు, పర్చూరు, గురజాల, నెల్లూరు రూరల్, విజయవాడ సెంట్రల్, పలమనేరు, పెనమలూరు, చంద్రగిరి, రాజాం నియోజకవర్గాల నుంచి గెలిచిన జివి ఆంజనేయులు, వెలగపూడి రామకృష్ణ, యనమల దివ్య, బి రామాంజనేయులు, వసంత వెంకట కృష్ణప్రసాద్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బండారు సత్యనారాయణ, పయ్యావుల కేశవ్, వి జోగేశ్వరరావు, వంగలపూడి అనిత, పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు సాంబశివరావు, యరపతినేని శ్రీనివాస్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, బోడె ప్రసాద్, పులివర్తి నాని, కొండ్రు మురళీమోహన్, చంద్రబాబు, లోకేష్‌లను కలిశారు. ఎన్నికల్లో ఘనం విజయం సాధించిన ఎంపి, ఎమ్మెల్యేలను వారు అభినందించారు. వీరితో పార్టీ నేతలు మంతెన సత్యనారాయణరాజు, బుద్ధా వెంకన్న, జలీల్‌ఖాన్, నెట్టె రఘురాం, నన్నపనేని రాజ్యలక్ష్మి, కెఎస్ జవహర్ తదితరులు కలిశారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు పార్టీ నేతలు చంద్రబాబు ఇంటికి వరుస కట్టడంతో ఉండవల్లి కరకట్టపై వాహనాల రద్దీ పెరిగింది.

చంద్రబాబును కలిసిన కింజరాపు ఎర్రన్నాయుడు, పయ్యావుల కేశవ్, రామకృష్ణ

ఉద్యోగుల సంక్షేమానికి అన్ని విధాలా కృషి : చంద్రబాబునాయుడు

ఉద్యోగుల సంక్షేమానికి అన్ని విధాలా కృషిచేస్తానని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉద్యోగ సంఘ నాయకులకు హామీనిచ్చారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘ నాయకులు రామకృష్ణ గురువారం ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు, లోకేష్‌ను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను వారిరువురికి వివరించారు. ఉద్యోగ సంఘం పేరుతో కొంతమంది నాయకులు సెక్రటేరియట్‌ను రాజకీయ వేదికగా మార్చుకున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు భవిష్యత్‌లో ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. వారి సంక్షేమం కోసం ఏమిచేయాలో అంతా చేస్తామని భరోసా ఇచ్చారు.

నంద్యాలలో భారీ వర్షం

- రాజోలి ఆనకట్టపై ప్రవహిస్తున్న వరద నీరు
- మిడుతూరు ఎస్‌సి కాలనీలోకి వరద నీరు

ప్రజాశక్తి - యంత్రాంగం

నంద్యాల జిల్లాలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకూ భారీ వర్షం కురిసింది. పలు వంకలు, వాగులు పొంగిపొర్లాయి. చాగలమర్రి మండలంలోని రాజోలి ఆనకట్టపై వరద నీరు పొంగి ప్రవహిస్తుంది. ఆనకట్ట గేట్లను ఎత్తి కడప జిల్లాకు వరద నీరు విడుదల చేసినట్లు కెసి కెనాల్ ఎఇ జమాల్‌వలి తెలిపారు. కుందూలో నాలుగు వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని తెలిపారు. మిడుతూరు మండలంలోని కలమందలపాడు, ఉప్పల్‌దడి, చౌట్కూరు, కడుమూరు, పైపాలెం, నాగలూటి, పీరుసాహెబ్ పేట గ్రామాల్లో కురిసిన వర్షానికి కాకిలేరు వాగు ఉప్పొంగి ప్రవహించింది. దీంతో వరద నీరంతా మిడుతూరు మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలోకి దాదాపు 100 ఇళ్లలోకి వరద నీరు చేరింది. రైతులు వేసుకున్న గడ్డివాము, ఓ ఇంటి ముందు ఆపిన కారు కొట్టుకుపోయాయి. కాకిలేరు వాగు ఉధృతికి మిడుతూరు నుంచి దేవనూరు, చింతలపల్లి, చౌటుకూరు, బన్నూరు తదితర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాకిలేరు వాగు, కుందూ నది ఉధృతికి మిడుతూరు నుంచి నంద్యాలకు వెళ్లే రహదారిపై నీరు ప్రవహించడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంజామల నందికొట్కూరు, కోవెలకుంట్ల మండలాల్లో వర్షబీభత్సం సృష్టించింది. బేతంచెర్ల మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు, రహదారులు జలమయమై చెరువులను తలపించాయి. బేతంచెర్ల మండలంలో అత్యధికంగా 94.2, సంజామల మండలంలో 93.0 మి, మీ వర్షపాతం నమోదైంది. తిరుపతి జిల్లాలోని వడమాల పేట మండలంలో అత్యధికంగా 84.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తిరుపతి అర్బన్ 62.2, వరదయ్యపాలెం 1.2 అత్యల్ప వర్షపాతం నమోదయింది. తిరుపతిలో కురిసిన వర్షానికి యుడిఎస్ పొంగిపొర్లడంతో రహదారులన్నీ మురుగునీటితో నిండిపోయాయి.

వరద ప్రవాహానికి కొట్టుకుపోతున్న కారును ఒడ్డుకుచేరుస్తున్న స్థానికులు

స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారు? బిజెపికి, బూటకపు ఎగ్జిట్ పోల్స్ నిర్వాహకులకు, అలాగే ఎగ్జిట్ పోల్స్‌కు ఒక రోజు ముందు పెట్టుబడులు పెట్టి, ఐదు కోట్ల మంది వేతనాలను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన ఆ బూటకపు విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య గల సంబంధం ఏమిటి? అని రాహుల్ ప్రశ్నించారు. మొత్తంగా ఈ అంశంపై జెపిసి వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి వేలాదికోట్ల రూపాయిలను ఎవరో సంపాదించారు, షేర్లు కొనాలని ప్రధాని, హోం మంత్రి వారికి సూచనలు చేశారు. అందువల్లే దీనిపై సవివరమైన దర్యాప్తు జరగాలని కోరారు. ప్రధాని మోడీపై, అమిత్‌షాపై, ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై విచారణ చేపట్టాలన్నారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

స్టీల్‌ప్లాంట్ రక్షణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల ప్రాధాన్యత పెరిగిందని, ఈ క్రమంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా నిలిచిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1211వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అవసరమైన సాగు, తాగునీరు అందించడం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర విభజన హామీలు అమలు జరిగేలా చూడాలన్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే ప్రజలందరూ సహకరిస్తారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగేవరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీక్షల్లో నాయకులు సిహెచ్.వెంకటరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

పిచ్చి మొక్కలు తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

అమరావతి రాజధాని నిర్మాణానికి ఉద్దండ్రాయుని పాలెంలో ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ప్రదేశంలో సిఆర్‌డిఎ అధికారులు గురువారం పిచ్చి మొక్కలను తొలగించారు. 2015 అక్టోబర్ 22న ఉద్దండరాయుని పాలెం వద్ద అమరావతి నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. అప్పటి టిడిపి ప్రభుత్వం ఇక్కడ మ్యూజియం ఏర్పాటు చేసి రాజధాని నమూనాను భద్రపరిచింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన పవిత్ర జలాలు, మట్టిని సంరక్షించేందుకు పోలీసులను కాపలా పెట్టింది. వైసిపి అధికారంలోకి వచ్చాక మ్యూజియం గురించి పట్టించుకోలేదు. రక్షణ చర్యలను క్రమేపీ ఎత్తివేసింది. దీంతో ఇటీవల కొంతమంది మ్యూజియంలోని రాజధాని నమూనాలను ధ్వంసం చేశారు. నిర్వహణ లేకపోవడంతో మ్యూజియం పరిసరాలన్నీ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. రైతులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. కూటమి అధికారంలోకి రావడంతో సిఆర్‌డిఎ అధికారులు హడావిడిగా పారిశుధ్య కార్మికుల చేత పిచ్చి మొక్కలు తొలగించి, పరిసరాలను శుభ్రం చేయిస్తున్నారని రైతులు తెలిపారు.

కొత్త ప్రభుత్వంలో సమర్థ సేవలు

- ఎపి ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కొత్త ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కొంత పుంతలు తొక్కాలని, చేపట్టే కార్యక్రమాల్లో తాము చిత్తశుద్ధితో పనిచేస్తామని, గణాంకశాఖ ఏర్పాటులో తెలుగుదేశం పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.రజనీష్‌బాబు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఈ శాఖపట్ల నిర్లక్ష్యం వహించారని, ఈ ప్రభుత్వంలో అయినా పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వానికి సారధ్యం వహించబోతున్న చంద్రబాబునాయుడికి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. క్షేత్రస్థాయిలో దేశీయ ఉత్పత్తిని లెక్కించడంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో చిత్తశుద్ధితో పనిచేస్తామని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా మండలాల వ్యవస్థ ఏర్పాటు చేశారని, ప్రతి మండల కేంద్రంలోనూ ఈ శాఖకు జవసత్వాలు నింపారని వివరించారు. గత ప్రభుత్వం గణాంక శాఖను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించిందని తెలిపారు.

పనిచేయని సర్వర్‌లు సచివాలయాల్లో నిలిచిన సేవలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సర్వర్లు పనిచేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనులు నిలిచిపోయాయి. ఉద్యోగులు డ్యూటీలోకి రాగానే వేసే అటెండెన్స్ కూడా గురువారం మ్యాన్యువల్‌గా వేశారు నూతన ప్రభుత్వం ఏర్పాటు కానున్న నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో ఐటి విభాగం సర్వీసులను నిలిపివేసింది. కీలకమైన డేటా బయటకు వెళ్లి ఉంటుందనే అనుమానంతో పోలీస్ విజిలెన్స్ విభాగం బుధవారం నుంచి తనిఖీలు చేపట్టింది. తనిఖీల నేపథ్యంలో సచివాలయాల శాఖ వినియోగించే అన్ని లాగిన్లను నిలిపివేయాలని అధికారులకు సూచించింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో గురువారం ప్రజలకు అందించే సేవలు నిలిచిపోయాయి. క్లౌడ్ విధానంలో సమాచారం నిక్షిప్తం చేయడంతో డేటా మొత్తం సచివాలయాలశాఖ ఐటి విభాగంలోని కొందరు ఉద్యోగుల ద్వారా ఐ ప్యాక్‌కు అంది ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, విచారణలో సమాచారం బయటకు వెళ్లిందనే సమాచారం వెలుగులోకి వస్తే, ఇందుకు సంబంధించి ప్రభుత్వంలోని పెద్దలపై కేసులు నమోదు చేసే అవకాశం కూడా లేకపోలేదనే చర్చ ఉద్యోగ వర్గాల్లో నడుస్తోంది.

'విద్యుత్' లెక్కలు సేకరణ

- శ్వేతపత్రం కోసమే అంటున్న అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ రంగంలో గత ప్రభుత్వం మోపిన భారాలు, విద్యుత్ సంస్థలు చేసిన అప్పులపై కొత్తప్రభుత్వం దృష్టిసారిస్తోంది. గత ఐదేళ్లల్లో ఎన్నిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారు? ఎన్ని అప్పులు చేశారు? ఎంత విద్యుత్ కొనుగోలు చేశారు? అనే అంశాలపై వివరాలను సేకరిస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఎంత? మిగులు విద్యుత్ ఎంత? అన్న వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలనే అమలు చేస్తున్నట్లు జగన్ ప్రభుత్వం గతంలో చెప్పిన విషయం తెలిసిందే. విద్యుత్ ఛార్జీలను పెంచడమే కాకుండా, ట్రూఅప్, సర్దుబాటు చార్జీల పేరుతో 9 సార్లు ప్రజలపై భారాలను గత ప్రభుత్వం మోపింది. ఆర్‌డిఎస్ఎస్ పథకంలో భాగంగా వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లను అమర్చింది. తాజాగా ఇన్నిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం ఎందుకొచ్చింది? బయట ప్రైవేట్ మార్కెట్ నుంచి విద్యుత్ ఎంత కొనుగోలు చేశారు? అనే అంశాలపై లెక్కలు తీయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు అందినట్లు సమాచారం. విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు సమాచారం. దానిలో భాగంగానే ఈ వివరాలను సేకరించాలని ఆదేశించినట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించే లోపే విద్యుత్ శాఖపై సమీక్ష చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ఫలితాల అనంతరం నిర్వహించిన తొలి మీడియాలో సమావేశంలో ప్రకటించిన విషయం తెలిసిందే.

నాపరాతి కార్మికుడి హత్య

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల (నంద్యాల)

నాపరాతి కార్మికుడు దారుణ హత్యకు గురైన ఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో గురువారం చోటు చేసుకుంది. కొలిమిగుండ్ల సిఐ గోపినాథ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. చింతలాయపల్లె గ్రామానికి చెందిన మంజుల నాగేంద్ర (34) నాపరాతి కార్మికుడు. నాగేంద్ర భార్యతో అదే గ్రామానికి చెందిన మంజుల రామాంజి, మంజుల పెద్ద పుల్లయ్యతో చనువుగా ఉంటుండడంతో గతంలో వారిని మందలించాడు. నాగేంద్రను హతమార్చాలని రామాంజి, పెద్ద పుల్లయ్య పన్నాగం పన్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి మద్యం తాగడానికి అని చెప్పి నాగేంద్రకు బయటకు తీసుకెళ్లారు. మద్యం తాగిన తర్వాత గ్రామ శివారు గంగమ్మ గుడి సమీపంలో మంజుల నాగేంద్రపై రామాంజి, పెద్ద పుల్లయ్య, మనోహర్ దాడి చేసి హత్య చేశారు. మృతుడి అన్న మంజుల నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీచర్ బదిలీలు నిలిపివేయాలి

- పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలు నిలిపివేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులకు జరిగిన వ్యక్తిగత బదిలీలు నిలిపివేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఎటువంటి బదిలీలు నిర్వహించొద్దన్నారు. గత ప్రభుత్వంలో కౌన్సిలింగ్ బదిలీలు ముగిసిన తరువాత అక్రమ బదిలీలు పెద్దఎత్తున జరిగాయి. వీటిని నిలిపివేయాలని ఇప్పుడు ఆదేశాలు ఇచ్చింది.

వైసిపికి గుణపాఠం

- బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసిపికి ప్రజలు గుణపాఠం చెప్పారని జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడైన కడప ఎంపి అవినాష్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటారన్నారు. జగన్ గ్రామీణ ఉపాధిని తుంగలో తొక్కారని, విశాఖ రైల్వే జోన్‌కి స్థలం కూడా ప్రభుత్వం స్థలం కేటాయించలేదని అన్నారు. జమ్మలమడుగులో కేంద్రం మంజూరు చేసిన 23వేళ ఇళ్లను కట్టి తీరతామన్నారు.

సెలవుపై సిఎస్

- ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కూడా
- త్వరలో మరికొందరు అధికారులు
- సమూలంగా ప్రక్షాళనకు నిర్ణయం?

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో అధికారయంత్రాంగంలో సమూల ప్రక్షాళన ప్రారంభమైంది. గత ప్రభుత్వ హయాంలో తమ పరిధి దాటి అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొన్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిపైనే తొలివేటు పడింది. సాధారణ పరిపాలనశాఖ నుండి సమాచారం అందడంతో గురువారమే ఆయన సెలవుపై వెళ్లారు. తక్షణమే సెలవుపై వెళ్లాలని సాధారణ పరిపాలనశాఖ ఆయనకు సూచించింది. నిజానికి టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని బుధవారం కలిసినప్పుడే ఈ దిశలో సంకేతాలు అందినట్లు చెబుతున్నారు. అలాగే ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ కూడా సెలవుపై వెళ్లారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ ఆయన సెలవు పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక నిర్ణయాల్లో ఆయన అనేక తప్పిదాలు చేశారని, కొద్దిమంది కోసమే పనిచేశారని ఆరోపణలున్నాయి. ఆర్థికశాఖలోనే మరో అధికారి, కార్యదర్శి కెవివి సత్యనారాయణపైనా చర్యలకు ఉపక్రమించినట్లు తెలిసింది. కీలక ఫైళ్లపై సంతకం చేయడానికి ఆయనకు ఉన్న అధికారాన్ని (సైనింగ్ అథారిటీ) సస్పెండ్ చేసినట్లు సమాచారం. సొంత శాఖ అయిన

రైల్వేస్‌కు వెళ్లిపోవడానికి చేస్తున్న ప్రయత్నాలను కూడా నిలిపివేసినట్లు తెలిసింది.

చంద్రబాబు కార్యాలయ సూచనల మేరకే...

త్వరలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబునాయుడు అధికారయంత్రాంగంలో మార్పులు, చేర్పులపై దృష్టి సారించినట్లు చెబుతున్నారు. దీనిలో భాగంగా ఆయన కార్యాలయం నుండి అందుతున్న సూచనల మేరకే సాధారణ పరిపాలన శాఖ కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. రాబోయే రెండు, మూడు రోజుల్లో మరికొందరు అధికారులపై కూడా చర్యలు ఉంటాయని చెబుతున్నారు.

డిప్యుటేషన్ అధికారులు ఇక్కడే...

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయవద్దని చంద్రబాబు కార్యాలయం నుండి సాధారణ పరిపాలన శాఖకు ఆదేశాలు అందాయి. ఎన్నికల్లో వైసిపి ఓడిపోగానే వీరిలో పలువురు తమ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలని, తక్షణమే వెనక్కి పంపాలని కోరుతూ దరఖాస్తులు చేసుకున్నారు. బాబు కార్యాలయం నుండి అందిన ఆదేశాలతో ఆ తరహా దరఖాస్తులన్నింటినీ అధికారులు పక్కన పెట్టారు. 'ప్రస్తుతానికి ఎవరినీ రిలీవ్ చేసేది లేదని, ఇక్కడే పనిచేయాలని' వారికి జిఎడి తెలియజేసింది. అవకతవకల్లో వారి ప్రమేయం లేదని నిర్ధారణ అయిన తరువాతే రిలీవ్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

కొత్త సిఎస్ ఎవరో

జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లిపోవడంతో ఇప్పుడు కొత్త సిఎస్‌గా ఎవరిని నియమిస్తారన్న అంశం చర్చకు దారితీస్తోంది. సిఎస్ రేసులో ప్రధానంగా అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ముందు వరుసలో ఉన్నట్లు కనిపిస్తోంది. అందరికన్నా ఆయనే సీనియర్ కావడం విశేషం. అయితే ఆయన ఈ నెలాఖరుకే పదవీ విరమణ చేయనున్నారు. గతంలో అజయ్‌కల్లాంకు నెల రోజులే ఉన్నప్పటికీ సిఎస్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇక సిసోడియా, విజయానంద్, బుడితి రాజశేఖర్ కూడా సిఎస్ పదవిని ఆశిస్తున్నారు.

గవర్నర్‌కు నూతన ఎమ్మెల్యేల జాబితా అందజేస్తున్న ఎపి సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా

గవర్నర్‌కు 175 మంది ఎమ్మెల్యేల జాబితా అందజేత

- గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన 175మంది ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా గురువారం అందజేశారు. అనంతరం గవర్నర్ కార్యాలయం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్‌కుమార్, అదనపు సిఇఓలు పి.కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీందర్‌ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, జాయింట్ సిఇఓ ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీందర్‌కుమార్ ఉన్నారు.

ఎన్నికల కోడ్ ఎత్తివేత

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికలకోడ్) అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తనా నియమావళి ఈ నెల 4న ఓట్ల లెక్కింపు ముగిసిన 48గంటల వరకు అమల్లో ఉందని తెలిపారు. రాష్ట్రంలో 25 పార్లమెంట్, 175 శాసనసభ నియోజకవర్గాలకు నూతనంగా ఎన్నికైన వారి జాబితాను ఖరారు చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ముగిసిందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును గురువారం సాయంత్రం 6 గంటల నుంచి నిలిపివేశామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై విచారణ జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ జిల్లా ఆనందపురం, భీమిలి, విజయనగరం జిల్లా భోగాపురం సహ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్యాక్రాంతమైన వేలాది ఎకరాల అసైన్డ్ భూములపై హైకోర్టు సీనియర్ సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. విశాఖలోని ఎన్‌పిఆర్ భవనంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ భూముల అన్యాక్రాంతంపై గత టిడిపి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయగా 3200 ఫిర్యాదులు అందాయన్నారు. తరువాత అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం మరోమారు సిట్‌ను ఏర్పాటు చేయగా 4300 ఫిర్యాదులు అందాయని అన్నారు. ప్రభుత్వాలు మారి సిట్‌లు ఏర్పాటు చేసినా సమగ్ర రిపోర్టులు ప్రకటించలేదని తెలిపారు. దళితులకు దక్కాల్సిన వేలాది ఎకరాల భూములు సంపన్నులకు దక్కాయన్నారు. వీటిలో గత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, రాజకీయ అగ్రనేతల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయన్నారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన జిఒ 596 అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకున్న అక్రమార్కులను రక్షించేదిగానే ఉందని తెలిపారు. నేడు రాష్ట్రంలో అధికారం చేపడుతున్న టిడిపి ప్రభుత్వం ఆ భూములపై సీనియర్ సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, జిఒ 596ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంతోపాటు విశాఖ ప్రజానీకం టిడిపికి అధికారం ఇచ్చారని, గాజువాక ఎమ్మెల్యే, విశాఖ ఎంపి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు అందించారని, ప్రజల అభీష్టానికి అణుగుణంగా స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపించాలని కోరారు. ప్లాంట్‌కు సొంత గనులు, వర్కింగ్ క్యాపిటల్, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఐదు వేల పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వం భూములు కేటాయించనందువల్లే రైల్వేజోన్ నిర్మాణం సాధ్యపడలేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాటకం ఆడిందని, నేడు టిడిపి ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్నందున బిజెపి నాటకానికి తెరదించి రైల్వేజోన్ నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు అమలు వంటివాటిని సాధించాలని డిమాండ్ చేశారు.

'ఆ' ఐపిఎస్‌లకు నో అప్పాయింట్‌మెంట్

- కలవడానికి ఇష్టపడని చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించి, తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు సీనియర్ ఐపిఎస్ అధికారులకు చంద్రబాబు అప్పాయింట్‌మెంట్ దొరకలేదు. ఎంత సేపు ఎదురుచూసినా కలవడానికి చంద్రబాబు ఇష్టపడకపోవడంతో ఆయన నివాసం నుండి వారు వెనుతిరిగారు. ఉండవల్లిలోని కరకట్టపై ఉన్న చంద్రబాబు నివాసం వద్ద గురువారం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇంటలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు, సిట్ ప్రత్యేక అధికారి కొల్లి రఘురామిరెడ్డి, సిఐడి చీఫ్ ఎన్ సంజయ్‌లకు ఈ పరిస్థితి ఎదురైంది. ఎన్ సంజయ్ వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించిన వారినే లక్ష్యంగా చేసుకొని కేసులు పెట్టి వేధించే సంస్థగా సిఐడిని వినియోగించారన్న విమర్శలు ఉన్నాయి. పిఎస్ఆర్ ఆంజనేయులు ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఎన్నికల సంఘం పక్కనపెట్టినా అనధికారికంగా వైసిపి కోసం పనిచేశారని ఆరోపణలు ఉన్నాయి. నంద్యాలలో చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసే సమయంలో కొల్లి రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. బాబు విశ్రాంతి తీసుకుంటున్న బస్సు తలుపులను ఆయన బలవంతంగా తెరిచారని చెబుతున్నారు. వీరిని కలవడానికి బాబు ఆసక్తి చూపకపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు ఆ విషయం వారికి చెప్పి వెనక్కి పంపారు. గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది.

సంక్షేమంపై దృష్టి పెట్టి కార్యకర్తలను విస్మరించాం

- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రజా సంక్షేమం అమలుపై దృష్టి పెట్టి, పార్టీ కార్యకర్తలను విస్మరించామని, వారికి తగిన గౌరవం దక్కలేదని వైసిపి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2009లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత పది సంవత్సరాలపాటు కార్యకర్తలే పార్టీకి అండగా ఉన్నారని, 2019 ఎన్నికల్లో పార్టీ అద్భుత విజయం సాధించడానికి వారే కారణమని అన్నారు. ఈసారి కార్యకర్తల మనోభావాలను గుర్తించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమికి ప్రజలు మంచి అవకాశం ఇచ్చారని, ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులతోపాటు రాష్ట్ర అభివృద్ధికి కావలసిన నిధులను కూడా రాబట్టుకొని రాష్ట్ర క్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఓటమికిగల కారణాలపై సుదీర్ఘ చర్చ జరుపుతామన్నారు. తాము మూడు రాజధానులు ప్రకటించినా అమరావతికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అమరావతితో పాటు విశాఖ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. కూటమికి ఓటేస్తే స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరుగుతుందని తెలిసినా గాజువాక ప్రజలు కూటమికే ఓటు వేశారని తెలిపారు. కూటమి భాగస్వామ్య పార్టీలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కూటమి గెలిచిన తరువాత రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలపై దాడులు పెరిగాయని అన్నారు. దాడుల సంస్కృతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు.

టిడిపి దాడులను అడ్డుకోండి

- గవర్నర్‌కు వైసిపి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలను, సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకొని తెలుగుదేశం పార్టీ దాడులకు పాల్పడుతోందని, తక్షణం ఈ దాడులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైసిపి కోరింది. పలువురు వైసిపి నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రి పేర్ని నాని, రాజ్యసభ ఎంపి వైవి సుబ్బారెడ్డి, నూతనంగా ఎంపికైన పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, తనూజా, ఎమ్మెల్యేలు శివప్రసాద్, మత్స్యలింగం, విశ్వేశ్వరరాజు తదితరులు వున్నారు. అనంతరం మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ బీహార్ తరహా దాడులకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తెగబడుతోందని అన్నారు.

వైసిపి నేతల ఇళ్లపై దాడులు చేయడంతోపాటు సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. నూజివీడులో పట్టపగలే కత్తులతో దాడులు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. తన ఇంటిపై కూడా దాడి చేశారని తెలిపారు. దాడులను చూసి గవర్నర్ కూడా ఆశ్చర్యపోయారని తెలిపారు. అంతకుముందు వైసిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ట్వీట్‌లో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో భయానక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టిడిపి ముఠాలు స్వైరవిహారం చేస్తూ గ్రామ సచివాలయాలు, ఆర్‌బికె వంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయని, రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని ట్వీట్‌లో విజ్ఞప్తి చేశారు.

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న వైసిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి

పార్టీ శ్రేణులకు అండగా నిలవండి వైసిపి అధినేత వైఎస్ జగన్

రాష్ట్రంలో వైసిపి శ్రేణులపై తెలుగుదేశం దాడులకు తెగబడుతోందని, పార్టీ కార్యకర్తలకు అన్ని స్థాయిల్లోనూ అండగా నిలవాలని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. గురువారం తాడేపల్లిలోని జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలో పలువురు నేతలు కలిసి రాష్ట్రంలోని క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు. మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని, జోగి రమేష్, ఉషశ్రీ చరణ్, విడుదల రజని, కొట్టు సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, కొత్తగా ఎన్నికైన ఎంపి గురుమూర్తి తదితరులు కలిశారు. ప్రజలకు మంచి చేశామని, రానున్న రోజుల్లో మళ్లీ పార్టీ పునర్వైభవం సాధించి తీరుతుందని జగన్‌మోహన్ రెడ్డికి వైసిపి నేతలు భరోసా కల్పించారు. ఇంత ఓటమిలో కూడా వైసిపికి 40శాతం ఓట్‌షేర్ వచ్చిందంటే ప్రజలు పార్టీపై నమ్మకం వుంచినట్లేనని తెలిపారు. ఇవిఎం మేనేజ్‌మెంట్ అనుమానాలు, ఎన్నికల కమిషన్ తీరు, కొంతమంది పోలీసు అధికారుల కుట్రల నేపథ్యంలో సీట్లు గణనీయంగా తగ్గిపోయాయని చెప్పారు. రానున్న రోజుల్లో ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్తామని వివరించారు. కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలుపై కచ్చితంగా ప్రజల దష్టి ఉంటుందని, వైసిపి ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుంటారని తెలిపారు.

వైసిపి కేంద్ర కార్యాలయం మార్పు

గుంటూరు జిల్లా తాడేపల్లిలో ప్రస్తుతం ఉన్న వైసిపి కేంద్ర కార్యాలయాన్ని ఈ నెల 10 నుంచి మూసివేయాలని నిర్ణయించారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసం పక్కనున్న సిఎం క్యాంపు కార్యాలయ భవనం ఇకపై వైసిపి కేంద్ర కార్యాలయంగా మారనుంది. ఈ నెల 10 నుంచి కొత్త భవనంలోనే పార్టీ కార్యకలాపాలు నిర్వహించాలని జగన్ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ఏర్పాటైన వైసిపి కేంద్ర కార్యాలయానికి పార్టీ అధ్యక్షులైన జగన్ ఒక్క రోజు కూడా రాకపోవడం విశేషం.

బిజెపికి తలసరి ఆదాయం దెబ్బ

- అల్పాదాయ రాష్ట్రాల్లో తగ్గిన ఓట్లు

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని.. అభివృద్ధిలో వెనక్కి తిరిగి చూసేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే చేసిన ప్రకటనలు అల్పాదాయం కలిగిన ప్రాంతాల్లో ఆ పార్టీకి సెగ పెట్టాయి. తలసరి ఆదాయాలు తగ్గిన రాష్ట్రాల్లో బిజెపికి భారీగా ఓట్లు తగ్గాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో బిజెపి ఓట్ల శాతానికి గండి పడింది. 2019 లోక్‌సభ ఎన్నికల నుండి తలసరి ఆదాయంలో తక్కువ వృద్ధి రేటును కలిగి ఉన్న ప్రాంతాల్లో బిజెపికి నష్టం జరిగిందని ఆంగ్ల మీడియాలో రిపోర్టులు వచ్చాయి. భారత ఎన్నికల సంఘం డేటా, రాష్ట్రాల నుండి తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ఎన్ఎస్‌డిపి) డేటాతో పోల్చినప్పుడు పలు ఆశ్చర్యకర అంశాలు వెల్లడయ్యాయి.

ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి పోటీ చేసిన చోట ఆ పార్టీకి తొమ్మిది శాతం ఓట్లు తగ్గాయి. ముఖ్యంగా బిహార్, మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, చండీఘడ్, కేరళ, సిక్కిం, అండమాన్ అండ్ నికోబర్

ఐలాండ్‌లో ఇది స్పష్టంగా కనబడింది. ప్రతీ ఏడాది తలసరి ఆదాయం పెరుగుదల ఆధారంగా మూడు భాగాలుగా విభజించగా.. ఇందులో 2 శాతం లోపు, మధ్యస్థంగా 2.1-4 శాతం, 4 శాతం ఎగువన నమోదయిన రాష్ట్రాలను పరిశీలనకు తీసుకున్నారు. కాగా కొన్ని రాష్ట్రాలు 2023-24కు సంబంధించిన ఎన్ఎస్‌డిపిని లెక్కించలేదు. కాగా 2018-19 నుంచి 2022-23 నాటి తలసరి ఆదాయాలను విశ్లేషించగా.. తక్కువ ఆదాయాలు కలిగిన చోట బిజెపికి భారీ నష్టమే జరిగింది.

తలసరి ఆదాయం 2 శాతం దిగువన ఉన్న హర్యానాలో బిజెపికి ఓటింగ్ 12.1 శాతం తగ్గింది. జార్ఖండ్‌లో 7 శాతం, ఉత్తరాఖండ్‌లో 4.9 శాతం, బిహార్‌లో 3.6 శాతం, ఢిల్లీలో 2.5 శాతం, మహారాష్ట్రలో 1.6 శాతం చొప్పున బిజెపి ఓట్లకు ఎసరు పడింది. కాగా 2.1-4 శాతం మధ్య తలసరి ఆదాయం పెరిగిన తెలంగాణలో 15.4 శాతం, పంజాబ్‌లో 8.9 శాతం, మిజోరంలో 1 శాతం చొప్పున ఓట్లు పెరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో 1.9 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 8.6 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 13.3 శాతం చొప్పున ఓట్లు తగ్గాయి. తలసరి ఆదాయం 4 శాతం ఎగువన పెరిగిన ఆంధ్రప్రదేశ్‌లో 10.3 శాతం, తమిళనాడులో 7.6 శాతం, ఒడిస్సాలో 6.4 శాతం చొప్పున ఓట్లు పెరగ్గా.. గుజరాత్‌లో 1.2 శాతం, కర్నాటకలో 5.6 శాతం, రాజస్థాన్‌లో 9.9 శాతం, అరుణచల్ ప్రదేశ్‌లో 10 శాతం చొప్పున తగ్గాయి. తలసరి ఎన్ఎస్‌డిపి వృద్ధి రేటు 4 శాతానికి పైగా ఉన్న తొమ్మిది రాష్ట్రాల్లో ఓట్ల వాటా పెరిగింది. గుజరాత్, రాజస్థాన్, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్, వాటి తలసరి ఆదాయంలో అధిక వద్ధి రేటు ఉన్నప్పటికీ బిజెపి ఓట్ల వాటాలో తగ్గుదల కనిపించింది. స్థూలంగా ఆర్థికంగా వెనుకబడిన లేదా గడిచిన ఐదేళ్లలో తలసరి ఆదాయాలు అంతంత మాత్రమే పెరిగిన చోట బిజెపికి గట్టి దెబ్బనే తగిలిందని స్పష్టమవుతోంది.

సామ్‌సంగ్ నుంచి స్మార్ట్ మానిటర్స్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఐ పవర్డ్ మానిటర్లను ఆవిష్కరించినట్లు తెలిపింది. కొత్త ఒడిస్సెయ్ ఎల్ఇడి జి6 గేమింగ్ మానిటర్లను కొత్త రక్షణ టెక్నాలజీతో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. పని ప్రదేశాల్లో ఇవి మరింత సామర్థ్యంగా పని చేస్తాయని సామ్‌సంగ్ పేర్కొంది. ఒడిస్సెయ్ జి6 మోడల్ ధరను రూ.92,399గా, స్మార్ట్ మానిటర్ ధరను రూ.15,399గా, ఫినిటీ మానిటర్ల ధరను రూ.21,449గా నిర్ణయించింది.

టాటా ఇవి కొత్తగా ఈజీ టు ఇవి ప్రచారం

TATA .ev
move with meaning

న్యూఢిల్లీ : టాటా మోటార్స్‌కు చెందిన అనుబంధ సంస్థ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టిపిఇఎం) విద్యుత్ వాహనాల (ఇవి) వినియోగాన్ని పెంచడానికి కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పేర్కొంది. ఈజీ టు ఇవి పేరుతో ఇవిలపై వినియోగదారులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొంది. ఇందులో విద్యుత్ వాహనాలతో కలిగే ప్రయోజనాలు సహా అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొంది. 2023-24లో ఈ రంగంలో 90 శాతం వృద్ధి నమోదయిందని తెలిపింది.

భూములను ఆన్‌లైన్ చేసి నష్టపరిహారమివ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్



జెసికి వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు, నాయకులు

చెన్నై టూ సూరత్ రహదారి కోసం భూములు కోల్పోయిన రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నష్టపరిహారం అంది వ్వాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులతో కలిసి ఎపిరైతు సంఘం నాయకులు జెసి నారపురెడ్డి మౌర్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడారు. కర్నూలు మండలం ఉల్చాల, బసాపురం గ్రామాల్లోని రైతుల భూములను ఆరు లైన్ల రహదారి నిర్మాణం కోసం తీసుకున్నారని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు చాలామందికి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల గత రెండేళ్ల నుంచి ఆలస్యం జరుగుతోందని జెసి దృష్టికి తీసుకువచ్చారు. జెసి స్పందిస్తూ... వెంటనే రైతుల భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలని కర్నూలు ఆర్‌డిఒ శేషిరెడ్డికి మెయిల్ నుంచి ఆదేశించారు. ఇ తాండ్రపాడు సర్పంచ్ బాలపీర, బాధిత రైతులు సీతారాముడు, హనుమంతు, ఈశ్వరయ్య, ఎల్లయ్య, మాదన్న, ఆంజనేయులు, లింగమ్మ ఉన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో అనంతపురం ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి-ఉరవకొండ

సమస్యాత్మక ప్రాంతాలైన అనంతపురం జిల్లా ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఎస్‌పి గౌతమిసాలి గురువారం పర్యటించారు. తాజా పరిస్థితులపై పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉరవకొండ పట్టణంలోని క్లాక్ టవర్, పాతపేట, గాంధీబజార్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. సమస్యాత్మక కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం మొబైల్ పార్టీలచే పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అవసరం అనుకుంటే గ్రామాల్లో కూడా పికెటు, ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. ఎస్‌పి వెంట గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్ రెడ్డి, ఉరవకొండ అర్బన్ ఎస్ఐ పెక్టర్ సురేష్ బాబు, ఎస్ఐ రాఘవేంద్రప్ప, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అర్ధవీడులో బాలిక హత్య

ప్రజాశక్తి-అర్ధవీడు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా అర్ధవీడులో బాలికను గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. అర్ధవీడుకు చెందిన పుచ్చకాయ రమణారెడ్డి, వెంకటరంగారెడ్డి అన్నదమ్ములు. రమణారెడ్డికి పిల్లలు లేకపోవడంతో తమ్ముడు వెంకట రంగారెడ్డి కుమార్తె సాన్వికరెడ్డి (9)ని పెంచుకుంటున్నారు. రమణారెడ్డి స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం రమణారెడ్డి బయటకు వెళ్లి.. మధ్యాహ్నం ఇంటికి వచ్చేలోపు రక్తపు మడుగులో కుమార్తె పడి ఉండడాన్ని గమనించారు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండో రోజూ మార్కెట్లకు లాభాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరసగా రెండో రోజూ లాభపడ్డాయి. కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ మళ్లీ 75వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. ఉదయం 75,079 వద్ద ప్రారంభమైన సూచీ ఇంట్రాడేలో 75,298 గరిష్టాన్ని తాకింది. తుదకు 692 పాయింట్ల లాభంతో 75,075కు చేరింది. నిఫ్టీ 201 పాయింట్లు రాణించి 22,821 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు అధిక నష్టాలు చవి చూశాయి.

యోకోగావా చేతికి అడెప్ట్ ఫ్లూయిడిన్

పూణె : ఎలక్ట్రో మాగ్నిటెక్స్ తయారీ కంపెనీ అడెప్ట్ ఫ్లూయిడిన్‌ను కొనుగోలు చేసినట్లు జపాన్‌కు చెందిన యోకోగావా ఎలక్ట్రిక్ కార్పొరేషన్ వెల్లడించింది. పూణె కేంద్రంగా పని చేస్తోన్న అడెప్ట్ కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యిందని యోకోగావా ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. ఈ విషయాన్ని యోకోగావా వైస్ ప్రెసిడెంట్ సజీవ్ నాథ్, అడెప్ట్ ఫ్లూయిడిన్ ఎండి వినాయక్ గాడ్రే తెలిపారు. యోకోగావా నీటి సరఫరా, మురుగునీటి నెట్‌వర్క్‌ల కోసం రిమోట్ పర్యవేక్షణ, నీటి శుద్ధి సౌకర్యాల కోసం నియంత్రణ వ్యవస్థల పరికరాలను అందిస్తోందన్నారు.

సంపాదకీయం

ఎఎన్‌సికి ఎదురుదెబ్బ

మూడు దశాబ్దాల పాటు దక్షిణాఫ్రికాలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి)కి మొదటిసారి ఎదురు దెబ్బ తగిలింది. గతవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 112 ఏళ్ల చరిత్ర కలిగిన ఎఎన్‌సి ఓటింగ్ బలం 57 శాతం నుండి ఒక్కసారిగా 40 శాతానికి పడిపోయింది. శ్వేతజాతి దురహంకార పాలన నుంచి దక్షిణాఫ్రికాను 1994లో విముక్తి చేయడంలో వీరోచిత పాత్ర పోషించిన నెల్సన్ మండేలా నేతృత్వంలోని పార్టీ కమ్యూనిస్టులు, కార్మిక సంఘాలతో కలసి దేశాన్ని ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పరివర్తన సాగిస్తామని ప్రతిన బూనింది. నెల్సన్ మండేలా, ఎంబెకి నాయకత్వంలో ఎఎన్‌సి కొన్ని విజయాలు సాధించింది. ఆ తరువాత వచ్చిన జాకబ్ జుమా అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడం, ఆ తరువాత వచ్చిన రమాఫోసా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో వైఫల్యం ఆపార్టీ ప్రస్తుత స్థితికి ఒక కారణమైతే, ఎఎన్‌సిని ఎలాగైనా అధికారం నుంచి తొలగించాలని సామ్రాజ్యవాద శక్తులు మరీ ముఖ్యంగా అమెరికా సాగిస్తున్న కుట్రలు, కుతంత్రాలు మరో కారణం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, హింసాత్మక నేరాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని గ్రహించి సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో ఎఎన్‌సి నాయకత్వం సమర్థవంతంగా వ్యవహరించ లేకపోయింది. ఎఎన్‌సిలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఆఫ్ సౌతాఫ్రికా ట్రేడ్ యూనియన్స్ (కొసాటు) చేసిన హెచ్చరికలను ఎఎన్‌సి నాయకత్వం పరిగణనలోకి తీసుకున్నా ఈ పరిస్థితి వచ్చేది కాదు. 400 స్థానాలున్న పార్లమెంటులో కనీస మెజార్టీకి 201 స్థానాలు అవసరం కాగా, ఎఎన్‌సికి పోలైన ఓట్ల దామాషా ప్రకారం 159 స్థానాలే వచ్చాయి. దీంతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమైంది. ఇప్పుడు సంకీర్ణ భాగస్వాముల కోసం చర్చలు సంప్రదింపులు జరుపుతోంది. రమాఫోసాను అధ్యక్ష పదవి రేసు నుంచి తప్పిస్తే సంకీర్ణంలో చేరతామని ఎంకె వంటి పార్టీలు షరతు పెడుతున్నాయి. ఇటువంటి షరతులను అంగీకరించేది లేదని ఎఎన్‌సి నాయకత్వం స్పష్టం చేయడంతో చర్చల ప్రక్రియ ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతోంది. 21.81 శాతం ఓట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డెమొక్రాటిక్ అలయెన్స్ (డిఎ)తో పొత్తును కమ్యూనిస్టులు, కొసాటు వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, శ్వేత జాతి నిధులతో నడిచే జాన్ స్టీన్ హుస్సేన్ నాయకత్వంలోని మితవాద డెమొక్రటిక్ అలయన్స్ (డిఎ)ని చేర్చుకోవడం కన్నా భావసారూప్యత కలిగిన జాకబ్ జుమా, జులియన్ మలేమాల నేతృత్వంలోని పార్టీలను కలుపుకోవడం మంచిదని కొందరు సూచిస్తున్నారు. అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తొలగించబడిన జుమా నేతృత్వంలోని ఎంకెపి 14.58 శాతం ఓట్లతో మూడో పెద్ద పార్టీగా నిలవగా, ఎఎన్‌సి యూత్ లీగ్‌కు ఒకప్పుడు నాయకత్వం వహించిన జులియస్ మలేమా నేతృత్వంలోని ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ (ఇఎఫ్ఎఫ్) పార్టీ 9.52 శాతం ఓట్లతో నాలుగవ స్థానంలో నిలిచింది.

ఆర్థిక స్థిరత్వం, ఉపాధి, మౌలిక సదుపాయాల ఆధునీకరణ తదితర హామీలతో అధికారంలోకి వచ్చిన రమాఫోసా ఆరేళ్లలో అనేక ఎత్తుపల్లాలు చూశారు. డి-డాలరైజేషన్‌ను వ్యతిరేకించడం, గాజాలో ఇజ్రాయిల్ యుద్ధ నేరాలను వ్యతిరేకిస్తూ అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో పోరాడటం, రష్యా, చైనాలతో మైత్రిని పెంపొందించుకుంటూ శ్వేతజాతి దురహంకారానికి వ్యతిరేకంగా ఎఎన్‌సి తీసుకున్న దృఢమైన వైఖరి అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్టను పెంచింది. అయితే, దేశీయంగా శ్వేతజాతీయుల ఆర్థిక పెత్తనం ద్రవ్యోల్బణం 9.3 శాతానికి, పేదరికం 62 శాతానికి పెరగడం, తాగునీరు, విద్యుత్ కొరత వంటివి ఇబ్బందికరంగా మారాయి.

ప్రస్తుతానికి అందరి దృష్టి దేశంలో ఏం జరుగుతుందనే దానిపైనే ఉంది. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ దక్షిణాఫ్రికా ప్రయోజనాలను పరిరక్షించగలిగే సత్తా కలిగిన శక్తిగా ఎఎన్‌సి ఇప్పటికీ ఉన్నది. దక్షిణాఫ్రిక్రా ఆర్థిక వ్యవస్థను తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టడం, మిత్రులను కలుపుకునిపోవడంపై ఎఎన్‌సి ప్రధానంగా దృష్టి సారించాలి. దక్షిణాఫ్రికాను పీడిస్తున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు సాగాలి.

మంచి మాట

ఆహారం రుచిగా లేదని
ఫిర్యాదు చేసే ముందు
తినడానికి ఏమీ లేని
పేదవారి గురించి ఆలోచించు.

- మదర్ థెరిస్సా

మోడీ హ్యాట్రిక్కులు - 'ఇండియా' సవాలు

విశ్లేషణ

తెలకపల్లి రవి

భారత దేశానికి మరోసారి ప్రజాస్వామ్యంలోకి పాస్‌పోర్టు లభించిందని ఒక ఇంగ్లీషు పత్రికా సంపాదకులు రాసిన మాట 2024 ఎన్నికల తీర్పునకు పూర్తిగా వర్తిస్తుంది. ఒక విధంగా దేశంలో ప్రజాస్వామికంగా ఆలోచించే వారందరి మనో భావనను ప్రతిబింబిస్తుంది. కార్పొరేట్ కాషాయ కూటమి కుటిల ప్రచారాలను, ప్రచారార్భాటాలను తోసిపుచ్చి లౌకిక, ప్రజాస్వామిక భారతం నిలదొక్కుకుంది. ఈ విజయం సంపూర్ణమైంది కాకపోవచ్చు గాని సుస్పష్టమైంది. క్రికెట్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌లా ఈ ఆటలో 'ఇండియా' వేదిక కీలక స్ఫూర్తి. అజేయుడుగా, అప్రతిహత నేతగా చిత్రించబడిన నరేంద్ర మోడీ ప్రధానిగా మనుగడ కోసం ఇతరులపై ఆధారపడవలసిన స్థితి తెచ్చింది భారత ప్రజల లౌకిక ప్రజాస్వామిక చైతన్యం మాత్రమే. మోడీనే మోసి మోసి అలసిపోయిన బడా మీడియా కలలోనైనా ఊహించలేని ఘట్టం ఇది. దేశవ్యాపితంగా ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడ చెప్పని స్థాయి లోకి ఆయనను, ఆయన పార్టీని పడగొట్టిన శక్తులు ప్రజలే. భారత రాజ్యాంగ రక్షణ అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసే బదులు మతతత్వం అధీకృత దురభిమానం, ఏకీకృత కేంద్రం, ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే పన్ను ఒకే రేషను వంటి ఒకే నినాదంతో అనేక వైవిధ్యాలను చాప చుట్టే కుటిల దాడిని నిరోధించిన ఈ తీర్పులో నిజంగా భారత దేశ బహుళత్వమే సుసంపన్న వైవిధ్యమే గోచరిస్తుంది. దేశ చిత్రపటాన్ని మోడీ ముఖచిత్రంగా మార్చేసిన వైపరీత్యానికి తెర దిగింది. బలహీనపడిన మోడీ మళ్లీ అధికారంలోకి అనే శీర్షికలు గెలిచి ఓడిన విశ్వగురుడి పరిస్థితిని ప్రతిబింబించాయి.

సీట్ల అంకెలు ఎలా వున్నా ఈ తీర్పు మోడీ నైతిక సైద్ధాంతిక పరాజయం. ఇప్పటికీ కొన్ని సంపాదకీయాలు, కొందరు మేధావులు దీన్ని మోడీకి ఆమోదంగా అదే సమయంలో బలమైన ప్రతిపక్షానికి మద్దతుగా రెండు రకాలుగా చూపించడం హాస్యాస్పదం. ఇవి రెండూ వేర్వేరు కోణాలు. పశ్చిమ దేశాల్లో కొన్ని సంప్రదాయాల ప్రకారమైతే ఓడిపోయిన నేత ముందు వైదొలగాలి. తొలి అవకాశం ప్రతిపక్షానికి ఇచ్చి వారు కాదంటేనే మళ్లీ ఓడిపోయిన వారికివ్వాలి. అయినా 'ఇండియా' వేదిక నేతలు మోడీ దిగిపోవాలనీ తమను ముందుగా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరలేదంటే వాస్తవికతే కారణం. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామనీ వారు ప్రకటించారు. ఫాసిస్టు తరహా పాలనకు వ్యతిరేకంగా ప్రజల తీర్పుగా దీన్ని పరిగణించాలని దేశంలో భిన్నత్వాన్ని గుర్తించాలనీ ప్రజాస్వామిక విలువలను గౌరవించాలని తేల్చిచెప్పారు. పూర్తి సమైక్యతతో సంయుక్త ప్రకటన, వ్యాఖ్యలు చేసి ఐక్యత చాటి చెప్పారు. 234 స్థానాలతో 'ఇండియా' వుంటే, 293 స్థానాలు తెచ్చుకున్న ఎన్‌డిఎకు ఆధికత్యత వుంది గనక ఇలా చేయడం అర్థం చేసుకోదగిందే. 'ఇండియా' వేదికలో 99 స్థానాలతో కాంగ్రెస్ దాదాపు 40 శాతం వుంటే మిగిలిన పార్టీలు అరవై శాతం స్థానాలు కలిగి వుండటం దాని బహుళత్వానికి ఉదాహరణ. భౌగోళికంగానూ విభిన్న ప్రాంతాలు ఇందులో వున్నాయి. ఈ విధమైన పరిస్థితి ముందుగా వారు ఊహించలేదంటే ఏకపక్ష దృష్టి కోణమే కారణం. వ్యూహకర్తగా కొనియాడబడే ప్రశాంత కిశోర్ కూడా చివరి వరకూ బిజెపి గతంలో వున్న స్థానాలే తెచ్చుకుంటుందనీ, దీనిపై ఇక చర్చలు విశ్లేషణలు దండగమారి వ్యవహారమనీ కొట్టిపారేశారు. మరోవైపున యోగేంద్ర యాదవ్ వదలిపెట్టిన సెఫాలజీని తిరిగి చేపట్టి బిజెపి మెజార్టీ కోల్పోతున్నదని ముందే అంచనా వేశారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కులు, లౌకిక తత్వం, రైతాంగ ఉద్యమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు కాకుండా కేవలం వ్యక్తిగతమైన, ఉద్వేగ భరితమైన అంశాలే ఓటర్లను నడిపిస్తాయనే అంచనా దీనికి కారణం. కాని ఓటర్ల తీర్పు చూస్తే ఇవన్నీ ప్రభావం చూపించాయని అర్థమవుతుంది.

ప్రాంతాల వారీ ఫలితాలు

ఉత్తరాన, పశ్చిమాన బిజెపి ప్రాబల్యం తగ్గలేదనీ దక్షిణాన, తూర్పున మాత్రమే ఇతరుల ప్రభావం అధికమనీ పి.కె కీలక వాదన. 2024లో ఉత్తరాన యాభై వరకూ తగ్గితే మిగిలిన చోట్ల అవి భర్తీ అవుతాయని ఆయన చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఆయన చెప్పిన రెండు వైపులా బిజెపి దారుణంగా దెబ్బతినిపోయింది. ఉత్తర భారతంలో మోడీ స్వయంగా పోటీ చేయడమే గాక ఆయనతో దీటైన ప్రధాని అభ్యర్థిగా చలామణి అయ్యే యోగి ఆదిత్యనాథ్ పాలించే యు.పి లో బిజెపి ఘోరంగా దెబ్బతిన్నది. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ ప్రచారం, ప్రతిపక్షాలు వ్యతిరేకమనే ముద్ర ఆదుకోలేక పోయింది. యు.పి లో ప్రతిపక్షాల ముందంజ బిజెపి కుంభస్థలాన్ని బద్దలు కొట్టడం లాంటిదే. ఇక్కడ గతంలో దానికి స్వంతంగా 62 స్థానాలు వస్తే ఈ సారి 33కు పడిపోయాయి. గతంలో అయిదు స్థానాలే వచ్చిన ఎస్.పి ఇప్పుడు 37తో మొదటి స్థానంలోకి వచ్చింది. ములాయం మరణానంతరం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో ఇదే పెద్ద విజయం. బిఎస్‌పి వేరుగా పోటీ పెట్టి పూర్తిగా ఓడిపోయినా దాని వల్లనే 16 స్థానాలు బిజెపికి పోయాయి. లేకపోతే ఈ సంఖ్య మరింత అధికంగా వుండేది. బీహార్‌లోనూ కొంత ఫలితం వచ్చింది. ఇక బిజెపి కుట్రలతో ప్రలోభాలతో ప్రాంతీయ పార్టీలన్నిటినీ చీల్చిన మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ కూటమి పైచేయి సాధించి సీట్లు తెచ్చుకున్నది. బిజెపి 9 సీట్లకు పరిమితమైంది. ఇక్కడ ప్రకాశ్ అంబేద్కర్ విబిఎ పార్టీ వల్ల నాలుగు స్థానాల్లో ఎన్‌డిఎ గెలవగలిగింది. ఇక ఆ పార్టీ దక్షిణాన భర్తీ చేసుకోవచ్చన్న అంచనా విఫలమైంది. కాంగ్రెస్ పాలిత తెలంగాణలోనూ, కర్ణాటకలోనూ 17 స్థానాలతో బలం కొంత కాపాడుకున్నా కాంగ్రెస్ గతంలో వలె ఒక స్థానానికి పరిమితం కాకుండా తొమ్మిదికి పెరిగింది. బిఆర్ఎస్, పరోక్షంగా టిడిపి, జెడిఎస్ ప్రత్యక్షంగా తోడు కాకపోతే బిజెపి స్థానాలు మరింత తగ్గి వుండేవి.

> ఏక వ్యక్తి కేంద్రంగా పని చేసే మోడీ మిశ్రమ ప్రభుత్వాన్ని నడపగలరా అనే సందేహాలు కూడా మీడియా బాహాటంగానే వ్యక్తం చేసింది. ఒక విధంగా ఇది కార్పొరేట్ వర్గాల భావనల ప్రతిబింబం కావచ్చు. సరిగ్గా ఈ కారణం వల్లనే మోడీ వుండాలనే నిర్ణయానికి వచ్చారని చెబుతున్నారు. గతంలో అనేకసార్లు రాజకీయ విన్యాసాలు చేసిన చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ వంటి వారిపై ఆధారపడవలసి రావడంతో మోడీ ప్రభుత్వ సుస్థిరత కూడా ప్రశ్నార్థకంగా మారింది. వారిలో నితీశ్ 'ఇండియా'తో కూడా చర్చలు జరుపుతున్నారనే కథనాలు, తేజస్వితో కలసి విమానంలో రావడం సంశయాలు పెంచింది. అయితే తాము ఎన్‌డిఎ లోనే వుంటామని చెప్పడమే గాక త్వరగా మోడీని గద్దెక్కించాలని నితీశ్ హడావుడి పెట్టారంటున్నారు. మోడీ హ్యాట్రిక్ సందడి ఈ విధంగా పరిణమించడం ప్రజల తీర్పు దెబ్బ ఏమిటో చెబుతుంది. కానీ ఒకసారి అధికార పీఠం స్థిరపడ్డాక ఆయన లేదా ఆ పార్టీ ధోరణి ఎలా వుంటాయనేది కూడా అనుమానమే.

కేరళలో సినిమా నటుడు ఒక్క స్థానం తెచ్చుకున్నా యుడిఎఫ్ 18, ఎల్‌డిఎఫ్ 1 గెలిచాయి. అయినా ఇక్కడ బిజెపి విజయం తీవ్ర పరిణామంగానే పరిశీలకులు భావిస్తున్నారు. తమిళనాడులోనూ డిఎంకె నాయకత్వంలో 'ఇండియా' తుడిచి పెట్టేసింది. మొత్తంపైన గతంలో దక్షిణాన 30 సీట్లు వుంటే ఇప్పుడు 41కి చేరాయి. మరో వంక 'ఇండియా' కు గతంలో 58 వుంటే ఇప్పుడు 74కు చేరాయి. ఇక తూర్పున ఒడిషాలో అధికారం, ఆధిక్యత రెండూ దక్కినా బెంగాల్‌లో బిజెపి గతంలోని స్థానాలు 12కు తగ్గాయి. టిఎంసివి 29కి పెరగ్గా కాంగ్రెస్ ఒకటి తెచ్చుకుంది. మమతా బెనర్జీ మళ్లీ 'ఇండియా' వేదికలోకి ప్రవేశించారు. ఇలా మొత్తం మీద చూస్తే అన్ని ప్రాంతాల్లోనూ బిజెపి దూకుడుకు కళ్లాలు పడ్డాయి. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ లలో బిజెపితో ముఖాముఖి పోటీలో కాంగ్రెస్ స్థానాలు గతంలో కంటే బాగానే పెరిగాయి. కాని ఇంకా పెరిగి వుంటే పరిస్థితి మరో విధంగా వుండేది. ఇప్పటికీ 11 రాష్ట్రాలలో దానికి ప్రాతినిధ్యం లేదు. కాకపోతే గత ఎన్నికల్లో యు.పి, బీహార్, ఎం.పి లలోని 149లో కాంగ్రెస్‌కు 3 మాత్రమే రాగా ఇప్పుడు బాగా పెంచుకోగలిగింది. కానీ 2009 తర్వాత మళ్లీ ఇప్పుడే 99 సీట్లతో వందకు చేరువైంది. రాహుల్ గాంధీ యాత్రలు, కార్యక్రమాలు పార్టీలో కదలిక తేవడమే గాక ఆప్ కూడా కూటమితో కలసి రావడం తోడైంది. బీహార్‌లో ఆర్జేడి కూడా ముఖ్య పాత్ర వహించింది. ఈ విధంగా మొత్తంపైన ఎవరూ ఊహించని విధంగా 'ఇండియా' వేదిక బిజెపి, ఎన్‌డిఎకు దీటుగా నిలిచిందంటే ప్రజల మద్దతే కారణం.

వామపక్షాలకు కూడా గతం కంటే ప్రాతినిధ్యం పెరిగింది. సిపిఎం నాలుగు స్థానాలు, సిపిఐ రెండు స్థానాలు తెచ్చుకోగా చాలా ఏళ్ల తర్వాత సిపిఐ ఎం.ఎల్ (లిబరేషన్) సభలోకి మళ్లీ ప్రవేశించింది. కేరళలో సిపిఎం ఒకే స్థానం గెలవడం నిరుత్సాహం కలిగించింది. 2019లో అలప్పుజ వస్తే ఈసారి అల్తూర్‌లో విజయం లభించింది. రాజస్థాన్ నుంచి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడైన అమ్రారామ్ ఎన్నిక కావడంతో హిందీ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం దక్కినట్టయింది. సిపిఐఎంఎల్ కూడా బీహార్ నుంచి రెండు స్థానాలు తెచ్చుకోగలిగింది.

కలవని పార్టీలు కనుమరుగు

దేశంలో ఇంత తీవ్ర రాజకీయ సమరం జరుగుతుంటే తమ స్థానిక అవసరాలే కీలకంగా భావించి రెండు కూటముల వైపు రాకుండా వుండిపోయిన పార్టీలు దాదాపు సీట్ల పట్టిక నుంచి అదృశ్యమైనాయి. వాటిలో బిఎస్‌పి ముఖ్యమైంది. బిఆర్ఎస్‌గా మారి దేశ రాజకీయాలనే ప్రభావితం చేస్తామన్న కెసిఆర్ స్వంత నియోజకవర్గం లాంటి మెదక్ కూడా గెలవలేకపోయారు. అన్నాడిఎంకె కూడా మొత్తంగా మాయమైపోయింది. ఒడిషాలో బిజెడి కూడా బిజెపి విషయంలో ఊగిసలాడి చివరకు అధికారం పోగొట్టుకోవడమే గాక లోక్‌సభ ప్రాతినిధ్యం కూడా పోగొట్టుకుంది.

ఉద్యమాల ప్రభావం

ఉద్యమాలకూ ఎన్నికలకూ సంబంధం వుండదనే సిద్ధాంతాలు కూడా ఈ ఫలితాలతో తారుమారైనాయి. రైతాంగ ఉద్యమం నడిచిన చోట్ల బిజెపికి తీవ్రమైన దెబ్బ తగిలింది. మొత్తంగా వాతావరణంలో మార్పు తేవడంలోనూ ఆ ప్రభావం పడింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, యు.పి, పశ్చిమ ప్రాంతంలో బిజెపి ఓటమికి ఈ ఉద్యమమే కారణంగా భావిస్తున్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం వంటి అంశాలను చర్చలోకి తేవడానికి ఆ వర్గాలను ఆకర్షించడానికి కారణమైనాయి. మైనార్టీలలో వచ్చిన మార్పు యు.పి ఫలితంలో కీలక పాత్ర వహించింది. ఫెడరల్ వ్యవస్థను కాపాడుకోవాలనే కోణం ప్రస్ఫుటమైంది. మత సామరస్యం, జాతీయ సమైక్యతకు ఇవన్నీ దోహదపడే అంశాలుగా నిలిచాయి.

బిజెపి ఫీట్లు

బిజెపి అంతర్గతంగా ఈ తీర్పు తర్వాత కుదుపులకు గురైంది. మోడీ కాకుండా అమిత్ షా ను, నితిన్ గడ్కరీని ప్రధానిని చేస్తారనే కథలు ప్రచారంలోకి వచ్చాయి. ఏక వ్యక్తి కేంద్రంగా పని చేసే మోడీ మిశ్రమ ప్రభుత్వాన్ని నడపగలరా అనే సందేహాలు కూడా మీడియా బాహాటంగానే వ్యక్తం చేసింది. ఒక విధంగా ఇది కార్పొరేట్ వర్గాల భావనల ప్రతిబింబం కావచ్చు. సరిగ్గా ఈ కారణం వల్లనే మోడీ వుండాలనే నిర్ణయానికి వచ్చారని చెబుతున్నారు. గతంలో అనేకసార్లు రాజకీయ విన్యాసాలు చేసిన చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ వంటి వారిపై ఆధారపడవలసి రావడంతో మోడీ ప్రభుత్వ సుస్థిరత కూడా ప్రశ్నార్థకంగా మారింది. వారిలో నితీశ్ 'ఇండియా'తో కూడా చర్చలు జరుపుతున్నారనే కథనాలు, తేజస్వితో కలసి విమానంలో రావడం సంశయాలు పెంచింది. అయితే తాము ఎన్‌డిఎ లోనే వుంటామని చెప్పడమే గాక త్వరగా మోడీని గద్దెక్కించాలని నితీశ్ హడావుడి పెట్టారంటున్నారు. మోడీ హ్యాట్రిక్ సందడి ఈ విధంగా పరిణమించడం ప్రజల తీర్పు దెబ్బ ఏమిటో చెబుతుంది. కానీ ఒకసారి అధికార పీఠం స్థిరపడ్డాక ఆయన లేదా ఆ పార్టీ ధోరణి ఎలా వుంటాయనేది కూడా అనుమానమే. ఎందుకంటే ఇక్కడిదాకా తెచ్చిన కార్పొరేట్ శక్తులు తమ ప్రయోజనాల కోసం ఎంతైనా ఒత్తిడి తెస్తుంటాయి. మరోవైపున నిరుత్సాహానికి గురైన సంఘపరివార్ కూడా అంత సులభంగా మారే ప్రసక్తి వుండదు. ఇందులో మరిన్ని మలుపులు వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

సర్ ఎడ్విన్ అర్నాల్డ్ 'ద లైట్ ఆఫ్ ఆసియా'

సందర్భం





డా॥ దేవరాజు మహారాజు

బ్రిటీష్ కవి, జర్నలిస్ట్ ఎడ్విన్ అర్నాల్డ్ 1879లో 'ద లైట్ ఆఫ్ ఆసియా' అనే గ్రంథం ప్రకటించాడు. చరిత్రలో ఇది ఒక మహోన్నత ఘట్టం. ఒక విదేశీయుడు ప్రపంచ పరిజ్ఞానంతో తిరిగి వచ్చి, బుద్ధుడి గురించి అధ్యయనం చేసి-అతణ్ణి 'ఆసియా ఖండపు వెలుగు'గా ప్రకటిస్తూ ఇంగ్లీషులో ఒక ఉద్గ్రంథం ప్రకటించడమంటే అల్లాటప్పా విషయం కాదు కదా? పైగా ఎప్పుడు రాశాడూ? అంటే-బ్రాహ్మణార్యుల కుట్రల వల్ల బుద్ధుడు నేల మీది కన్నా భూమి పొరల్లో ఎక్కువగా పాతుకు పోయిన సమయంలో రాశాడు. ఎక్కడ ఏ చిన్నపాటి తవ్వకం జరిగినా. బయట పడే శిథిలాలు ఇది బుద్ధ దేశమని గొంతెత్తి చెబుతున్న కాలంలో రాశాడు. ఎడ్విన్ అర్నాల్డ్ (10 జూన్ 1832-24 మార్చి 1904) తన ఇరవై అయిదవ యేట ఇండియా వచ్చి, యువకుడిగా ఆ వయసులోనే పూనా కాలేజికి ప్రిన్సిపాల్ అయ్యాడు. తర్వాత కాలంలో అది దక్కన్ కాలేజి గా మారింది. తనకు ఉన్న పరిధిలోనే బాలికల విద్యను ప్రోత్సహించాడు. ఛాందస సంప్రదాయ విద్యా విధానాన్ని మార్చడానికి ప్రయత్నించాడు.

బుద్ధుడి కాలం, అశోకుడి కాలం గడిచిపోయాక ప్రపంచంలో అనేక పరిణామాలు జరుగుతూ వచ్చాయి. ఆసియా దేశాలలో బౌద్ధం బలంగా ఉన్నా, యూరోప్ దేశాలకు అది అందాల్సినంత అంద లేదు. కారణం బౌద్ధాన్ని వాళ్ళు అర్థం చేసుకునే భాషలో ఎవరూ చెప్పలేదు. సర్ ఎడ్విన్ అర్నాల్డ్ ఆ లోటు తీర్చాడు.'ద లైట్ ఆఫ్ ఆసియా' శీర్షికతో బుద్ధుడి జీవిత చరిత్రకు కావ్య రూపమిచ్చాడు. బుద్ధుడి గొప్పతనాన్ని ఆధునిక ప్రపంచానికి చాటి చెప్పాడు. 'బుద్ధిస్ట్ హిస్టోగ్రఫీ'గా అది ప్రపంచ పాఠకుల మన్ననలు పొందింది. సామాజిక సమానత్వానికి వివిధ దేశాల్లో జరిగిన ఉద్యమాలకు ఆ పుస్తకం స్ఫూర్తినిచ్చింది. కవులకు, కళాకారులకు, చిత్రకారులకు, చలన చిత్ర దర్శకులకు ఎంతో మందికి ఎన్నో రకాలుగా అది ఉత్తేజాన్నిచ్చింది. 1927లో 'లైట్ ఆఫ్ ఆసియా' ఇంగ్లీషు మూల గ్రంథం ఇంగ్లాండులో అరవై, అమెరికాలో వంద పునర్ముద్రణలు జరిగి, ప్రపంచ వ్యాప్తంగా తన రికార్డును తానే అధిగమిస్తూ పాఠకులకు అందింది. మరొక విశేషమేమంటే దాదాపు అన్ని ప్రపపంచ భాషల్లోకి ఈ గ్రంథం అనువాదమైంది.

ప్రపంచ భాషలతో పాటు అర్నాల్డ్ పంచిన వెలుగు మన భారతీయ భాషల్లో కూడా ప్రసరించింది. ఎడ్విన్ అర్నాల్డ్, లైట్ ఆఫ్ ఆసియాలోని తొలి అధ్యాయాలలో బుద్ధుడి జీవిత చరిత్రను వివరించాడు. కపిలవస్తు యువరాజు సిద్ధార్థుడిగా నేపాల్ లోని లుంబిని వనంలో జన్మించడం: ఎదుగుతున్న దశలో సమాజ స్థితిగతుల్ని పరిశీలించడం, ప్రపంచంలో ఇంత దు:ఖం, వేదన ఎందుకు ఉన్నాయని తనలో తానే ప్రశ్నించుకోవడం; సమాధానాలు అన్వేషించుకోవడం మొదలైన విషయాలు రాశాడు. తర్వాత అధ్యాయాల్లో - కొన్నేళ్ళు ధ్యానం మీద ధ్యాస పెట్టి సమాధిలో కూర్చుని తీవ్రమైన ఆలోచనల్లో పడిపోవడం... ఆ క్రమంలో అర్యస్టాంగ మార్గం/ అష్టసమ్యక్ మార్గాన్ని కనుక్కోవడం-సంసార బంధనాల్లోంచి విముక్తమై నిర్వాణను సాధించడం ఎలాగని బుద్ధుడు తపన పడడం గురించి వివరంగా రాశాడు. ఆ తర్వాత అధ్యాయాల్లో సమ్యక్ సంబుద్ధ ఎలా సాధించాడో వివరించాడు. అలాగే బుద్ధుడి బోధనల గురించి కొంత చర్చించాడు. సరిగా అర్థంచేసుకోవడం, సరిగా ఆలోచించడం, సరిగా సంభాషించడం సరైన చర్యలు చేపట్టడం, సరైన జీవన విధానాన్ని రూపొందించుకోవడం, సరైన కృషి చేయడం, వివేకాన్ని కలిగి ఉండడం. ధ్యాస సరైన వాటిపై కేంద్రీకరించడం-ఇవన్నీ పాటించిన వారి జీవితం ప్రశాంతంగా గడవకుండా ఎలా ఉంటుంది?

విశ్వజనీయమైన ప్రేమ, జాలి, కరుణల అవసరాన్ని బుద్ధుడు గ్రహించినట్టే ఎడ్విన్ అర్నాల్డ్ కూడా గ్రహించాడు. అందుకే ఆ విషయాలన్నింటినీ తన రచనలో పొందుపరిచాడు. ఎడ్విన్ స్వయంగా కవి గనుక ఈ గ్రంథంలోని సరళతకు, పద లాలిత్యానికీ ప్రపంచ పాఠకులు ముగ్ధులయ్యారు. 19వ శతాబ్దంలో సాహిత్య ప్రపంచానికి అర్నాల్డ్ అందించిన గొప్ప కావ్యంగా అది క్లాసిక్స్ లిస్ట్‌లో చేరింది. అందుకే ప్రపంచ పాఠకలోకం ఆయనకు జేజేలు పలికింది.

/ వ్యాసకర్త సాహిత్యవేత్త, జీవశాస్త్రవేత్త- మెల్బోర్న్ నుంచి /

దెబ్బకు దెబ్బ అంటున్న పుతిన్ !

వ్యాఖ్య

తమ భూభాగాలపై దాడులు చేసేందుకు పశ్చిమ దేశాలు ఆయుధాలను ఇస్తే వాటిపై దాడులకు తాము కూడా ఇతరులకు అస్త్రాలను అందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. తామిచ్చిన ఆయుధాలను ఆత్మరక్షణతో పాటు రష్యా మీద ఎదురుదాడులు చేసేందుకు సైతం వినియోగించుకోవచ్చని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు పవర్ పట్టా ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ సంక్షోభంలో పశ్చిమ దేశాల కారణంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కరీబియన్ ప్రాంతంలో మిలిటరీ విన్యాసాలు జరిపేందుకు రష్యా వైమానిక, నౌకా దళం వెళుతున్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. పశ్చిమ దేశాల చేతిలో కీలుబొమ్మగా మారిన ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ తమ పౌరులను అష్టకష్టాలకు గురిచేస్తున్నాడు. పశ్చిమ దేశాల కుట్రను తమ భూభాగం మీద సాగనివ్వను అనే ఒక్క హామీని ఇచ్చి ఉంటే రష్యా మిలిటరీ చర్య అసలు జరిగి ఉండేదే కాదు. శాంతి సభ పేరుతో ఉక్రెయిన్‌కు మద్దతుగా పశ్చిమ దేశాలు తలపెట్టిన సమావేశాన్ని దెబ్బ తీసేందుకు రష్యాకు సాయం చేస్తున్నట్లు జెలెన్‌స్కీ చైనా మీద ఆరోపణలకు దిగటం అర్థరహితం. తమ సార్వభౌమత్వానికే ముప్పు తలెత్తితే అణ్వాయుధాలను ఉపయోగించేందుకు కూడా వెనుకాడబోమని, నాటో కూటమి దేశాలపై దాడులకు వీలుగా తమ దగ్గర ఉన్న దీర్ఘ శ్రేణి ఆయుధాలను ఇతర దేశాలకు అందచేస్తామని సెంట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల సందర్భంగా ప్రతినిధులతో పుతిన్ చెప్పాడు. పశ్చిమ దేశాల ఇటీవలి చర్యలు ఉక్రెయిన్ పోరులో ప్రత్యక్షంగా పాల్గొనటమేనని, అదే పద్ధతిలో వ్యహరించే హక్కును తాము అట్టిపెట్టుకుంటామని అన్నాడు. అమెరికా జనాలు ఎవరిని ఎన్నుకున్నా వారితో కలసి పని చేస్తామని, ఎన్నికల తరువాత ఏదో మార్పు వస్తుందని తాము అనుకోవటం లేదన్నాడు. ఉక్రెయిన్ దగ్గర 1,300 మంది తమ సైనికులు బందీలుగా ఉంటే తమ దగ్గర 6,400 వారి మిలిటరీ సిబ్బంది ఉన్నట్లు పుతిన్ చెప్పాడు.

కరీబియన్ ప్రాంతానికి వెళుతున్న రష్యా నౌకాదళం క్యూబా, వెనిజులా రేవుల్లో లంగరు వేయవచ్చని భావిస్తున్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. ఈ ప్రాంతంలో విన్యాసాలు జరపటం రష్యాకు కొత్త కాదని అయితే, ఉక్రెయిన్‌కు అమెరికా ఇస్తున్న మద్దతుకు ప్రతిగా, తమ నౌకాదళం సత్తా ఏ మాత్రం తగ్గలేదని లోకానికి వెల్లడించేందుకు విన్యాసాలను తలపెట్టినట్లు అమెరికా భావిస్తున్నది. మూడో వంతు నల్లసముద్ర రష్యా నౌకలను నాశనం చేసినట్లు గతంలో ఉక్రెయిన్ చెప్పుకున్నది. అంతర్జాతీయ దళాల్లో అనేక దేశాలు మిలిటరీ విన్యాసాలు జరుపుతున్నాయి. వాటికి ఆ ప్రాంత దేశాల అనుమతులు లేదా భాగస్వామ్యంతో నిమిత్తం లేదు. బాల్‌టాప్స్ పేరుతో రష్యా ముంగిట బాల్టిక్ సముద్రంలో 1971 నుంచి అమెరికాతో సహా నాటో దేశాలు ప్రతి ఏటా తమ బలాన్ని వెల్లడించేందుకు విన్యాసాలు జరుపుతున్నాయి. ఈ నెల 7 నుంచి 20 వరకు అమెరికా సప్తమ నౌకా దళంతో అనేక దేశాలు భాగస్వాములు కానున్నాయి.

> పశ్చిమ దేశాలు పంపే ఆయుధాలతో పాటు వాటి వినియోగంపై శిక్షణకు ఎవరినైనా పంపితే ఎవరికీ మినహాయింపు వుండదని, వారు ఫ్రెంచి వారు, మరొకరు ఎవరైనా కావచ్చు. వారి మీద దాడులు జరుపుతామని రష్యా హెచ్చరించింది. త్వరలో ఫ్రాన్సు నుంచి శిక్షకులు తమ దేశానికి రానున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించిన పూర్వ రంగం, బ్రిటన్ వెయ్యి డ్రోన్లను పంపుతున్న సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. బహిరంగంగా వెల్లడించనప్పటికీ ఇప్పటికే కొన్ని దేశాల నుంచి వచ్చిన వారు రహస్యంగా శిక్షణ ఇస్తున్నట్లు గతంలోనే వార్తలు వెలువడ్డాయి. అవసరమైతే తమ మిలిటరీని పంపుతామని ఫ్రెంచి అధ్యక్షుడు మాక్రాన్ గతంలో ప్రకటించాడు.



పశ్చిమ దేశాలు పంపే ఆయుధాలతో పాటు వాటి వినియోగంపై శిక్షణకు ఎవరినైనా పంపితే ఎవరికీ మినహాయింపు వుండదని, వారు ఫ్రెంచి వారు, మరొకరు ఎవరైనా కావచ్చు. వారి మీద దాడులు జరుపుతామని రష్యా హెచ్చరించింది. త్వరలో ఫ్రాన్సు నుంచి శిక్షకులు తమ దేశానికి రానున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించిన పూర్వ రంగం, బ్రిటన్ వెయ్యి డ్రోన్లను పంపుతున్న సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. బహిరంగంగా వెల్లడించనప్పటికీ ఇప్పటికే కొన్ని దేశాల నుంచి వచ్చిన వారు రహస్యంగా శిక్షణ ఇస్తున్నట్లు గతంలోనే వార్తలు వెలువడ్డాయి. అవసరమైతే తమ మిలిటరీని పంపుతామని ఫ్రెంచి అధ్యక్షుడు మాక్రాన్ గతంలో ప్రకటించాడు. ఇప్పటికే అమెరికా నుంచి వచ్చిన ఆయుధాలను తమ సరిహద్దుకు అరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా నగరం బెల్‌గో రోడ్ మీద ఉక్రెయిన్ ప్రయోగించినట్లు వార్తలు వచ్చాయి. ఉక్రెయిన్ ఏ రోజు ఏ లక్ష్యాల మీద దాడులు చేసేదీ ప్రతిరోజూ తమకెలా తెలుస్తుందని అసలు తామిచ్చిన వాటిని ఉపయోగించిందీ లేనిదీ కూడా తమకు తెలియదని అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ అమాయకత్వం నటించాడు. పాలస్తీనా ప్రాంతమైన గాజాలో సాధారణ పౌరులపై మారణకాండ జరుపుతున్న దుష్ట ఇజ్రాయిల్‌ను నిస్సిగ్గుగా సమర్థిస్తున్న అమెరికా ఇంతకంటే వేరే విధంగా ప్రవర్తిస్తుందని ఎలా అనుకోగలం?

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

పేషీల్లో అన్ని వివరాలూ ఇవ్వండి

- అన్ని శాఖలకు జిఎడి ఆదేశం
- మంత్రుల నివాసాల్లో ఫర్నీచర్ లెక్కలు తేల్చాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రుల పేషీల్లోని పిఎస్‌లు, ఒఎస్‌డిలు ఈనెల 11లోపు వారి మాతృశాఖల్లో రిపోర్టు చేయాలని సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. అలాగే మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులు, డాక్యుమెంట్లకు సంబంధించి శాఖల ఉన్నతాధికారులకు వివరాలు అందజేయాలని తెలిపారు. ఫర్నీచర్, కంప్యూటర్, స్టేషనరీ జాబితాను సమర్పించాలని ఆదేశించారు. పేషీలకు సంబంధించి నోడ్యూస్ సర్టిఫికెట్లు కూడా తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మంత్రుల నివాసాల్లో ఉన్న ఫర్నీచర్ వివరాలు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బుధవారం అన్ని డిపార్టుమెంట్లకు మౌఖిక ఆదేశాలు జారీచేసిన అధికారులు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పుడు మంత్రుల నివాసాల్లో ఉన్న ఫర్నీచర్ వ్యవహారం తేల్చడం సిబ్బందికి తలనొప్పిగా మారింది. అప్పట్లో ఇష్టారాజ్యంగా కొని, బిల్లులు తీసుకోలేదని, కనీస సమాచారాన్ని పొందుపరచలేదని సిబ్బంది చెబుతున్నారు. ఇప్పుడు ఫర్నీచర్ వ్యవహారం వారి మెడకు చుట్టుకోనుంది. ఇదే అంశంపై గతంలో స్పీకర్‌గా చేసిన కోడెల శివప్రసాద్ తీవ్రంగా వేధించిన సంగతి తెలిసిందే.

40 మంది సలహాదారుల తొలగింపు

ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారులుగా ఉన్న 40 మందిని తొలగిస్తూ సాధారణ పరిపాలనశాఖ ఆదేశాలు జారీచేసింది. జూన్ నాలుగోతేదీ నుండి తొలగింపు అమల్లోకి వస్తుందని పేర్కొంది.

8న నేషనల్ లోక్ అదాలత్: టిఎస్ఎల్ఎస్ఎ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నేషనల్ లోక్ అదాలత్‌ను ఈ నెల 8న నిర్వహిస్తున్నట్టు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టిఎస్ఎల్ఎస్ఎ) సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదాలత్ హైకోర్టు నుంచి తాలుకాస్థాయి న్యాయస్థానాల వరకు అన్ని స్థాయి కోర్టుల్లో ఉంటుందని చెప్పారు. అదాలత్‌లో సివిల్ కేసులతో పాటు కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల్లో రాజీ కుదుర్చనున్నట్టు వెల్లడించారు. ఎలాంటి రుసుం లేకుండా ఈ సేవలను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. తమ కేసులను సెటిల్ చేసుకునేందుకు వ్యక్తిగతంగా కానీ లేదా వర్చువల్ పద్ధతిలో కానీ హాజరయ్యే వెసులుబాటు ఉందని స్పష్టం చేశారు.

మన్యంలో మలేరియా?

- ప్రతి ఏటా కేసులు నమోదు
- మూడేళ్లుగా పంపిణీ కాని దోమ తెరలు

(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

వర్షకాలం వచ్చిందంటే చాలు ప్రతి ఏటా మన్యం జిల్లాలో మలేరియా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. అక్కడక్కడ మరణాలు జరుగుతున్నాయి. జ్వరాలపై దృష్టిసారించాం. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి కేసులు నమోదు కాకుండా చూసుకుంటాం. ముందస్తు చర్యలు చేపట్టాం అంటూ అధికారులు ప్రకటనలు చేస్తున్నా పూర్తిస్థాయిలో నివారణా చర్యలు లేకపోవడంతో జ్వరాలు నమోదవుతూనే ఉన్నాయి. మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సీతంపేట, సాలూరు, పాచిపెంట, మక్కువ ఏజెన్సీ మండలాల్లో మలేరియా పాజిటివ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా వైద్య శాఖ అధికారులు ప్రతి ఏటా మే నెల నుంచి గ్రామాల్లో దోమల పిచికారి మందు చేపడుతున్నారు. అయితే వర్షాకాలంలో గ్రామాల్లో బోర్లు, వీధి కాలువలు, ఇంటి పరిసరాల ఆవరణంలో అపారిశుధ్య వాతావరణం ఎక్కువగా తాండవించడంతో దోమలు వ్యాప్తి అధికమై గిరిజనులు మలేరియా దోమ కాటుకు గురవుతున్నారు. మరోవైపు ప్రతి ఏటా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు కూడా మలేరియా జ్వరంతో ఆసుపత్రిలో చేరడం పరిపాటిగా మారింది. ఆస్పత్రుల్లో రోగుల తాకిడి వల్ల మెరుగైన వైద్యమందక చాలామంది ప్రజలు ప్రైవేట్ క్లినిక్‌లో వైద్యం పొందుతున్న సందర్భాలు కూడా ఏజెన్సీలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలకు దోమ తెరలు పంపిణీ చేస్తే దోమ కాటు నుంచి కొంతమేర రక్షణ పొందడానికి వీలుంటుంది. 2017, 2021లో ప్రజలకు దోమతెరలు పంపిణీ చేసిన అధికారులు మళ్లీ నేటి వరకు అందించలేదు.

2018 నుంచి మలేరియా కేసుల నమోదు

ఉమ్మడి జిల్లా లో 2018 నుంచి మలేరియా పాజిటివ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. 2018లో 415 మలేరియా కేసులు నమోదయ్యాయి. 2019లో 150, 2020లో 124, 2021లో 19 కేసులు నమోదైనట్లు అధికారుల గణంకాల్లో చూపించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటైన తర్వాత 2022లో రికార్డు స్థాయిలో 502 మలేరియా కేసులు నమోదు కావడం విశేషం. 2023 జనవరిలో 38, ఫిబ్రవరి లో 34, మార్చిలో 28 కేసులు నమోదయ్యాయి. 2024లో గుమ్మలక్ష్మీపురం మలేరియా సబ్ యూనిట్ పరిధిలో 150 మలేరియా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు.

మలేరియా నియంత్రణకు చర్యలు చేపట్టాలి

ప్రతి ఏటా వర్షాకాలంలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రబలే మలేరియాపై గిరిజనులకు అవగాహన కల్పించాలి. సీజనల్ వ్యాధుల నివారణకు వర్షాకాలం ప్రారంభానికి ముందే దోమల ఫాగింగ్, స్ప్రేయింగ్, దోమ తెరలు పంపిణీ చేపట్టాలి. ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలి.
కోలక అవినాష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి.

43 గ్రామాల్లో స్ప్రేయింగ్ చేపడుతున్నాం

తాడికొండ, మొండిఖల్, నీలకంఠాపురం పిహెచ్‌సిల పరిధిలో గల 43 గిరిజన గ్రామాల్లో మలేరియా స్ప్రేయింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. మే నుంచి జూన్ 20 వరకు స్ప్రేయింగ్ చేపట్టి ప్రజలకు మలేరియా పట్ల అవగాహన కల్పిస్తున్నాం. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నాం.
జె. మోహన్ రావు, మలేరియా అధికారి, గుమ్మలక్ష్మీపురం.

అవినీతి అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సిందే

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపితో అంటకాగిన అవినీతి అధికారులు తగినమూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. 1800 టీచర్స్ అక్రమ బదిలీలను అడ్డుకోవడం ద్వారా వైసిపి అవినీతి అరాచకానికి మొదటి అడ్డుకట్టపడిందన్నారు. మంగళగిరి టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రాష్ట్రం నుంచి పారిపోవాలని చూస్తున్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక ఫైల్స్‌ను మాయం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఫైళ్లు ధ్వంసం కాకుండా భద్రతకు గవర్నర్ ఆదేశించారని అశోక్‌బాబు పేర్కొన్నారు.

Form No. 3
(See Regulation-15 (1)(a)]/16(3)

DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & amp; 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

CASE NO.: OA. NO. 627 OF 2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
Bank of Baroda, Guntur Branch
And
M/s. Siva Sai Cotton Traders & others

To,
D1 **M/s. Siva Sai Cotton Traders represented by its Proprietor Sri. Manchala Venkateswara Reddy,** D. No. 19-10-87, Gandhi Nagar, 8/2 Line, Guntur Bazar, Guntur District - 522 003.
D2 **Sri. Manchala Venkateswara Reddy, S/o. Sri. Lakshmi Reddy,** D. No. 65/2, Etukuru Road, Guntur District - 522 003.
D5 **Smt. Tumu Nagendram W/o. late Sri Nageswara Reddy,** D. No. 4-1, Dharmavaripalem, Thallur, Bellamkondavaripalem, Prakasam District - 523 252.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **0A/627/2023** was listed before Hon'ble Presiding Officer/Registrar on **10.09.2024.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue sumtnons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 35,21,992.83/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **10.09.2024 at 10.30 A.M** failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of the Tribunal, on this date : 04/06/2024.
Signature of the Office Authorized to issue summons

పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఇవిఎంల ధ్వంసం సహా నాలుగు కేసుల్లో మధ్యంతర ముందస్తు బెయిల్ పొడిగించింది. మరో వారం రోజుల పాటు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ కేసులపై రానున్న గురువారం విచారణ చేస్తామని తెలిపింది. కాగా పిన్నెల్లిని శుక్రవారం అరెస్టు చేస్తారని ఊహాగానాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి పిన్నెల్లి నివాసం వద్ద పోలీసులు మోహరించారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున మాచర్ల నియోజకవర్గమైన రెంటచింతల మండలం పాల్వాయి గేటు వద్ద పోలింగ్ కేంద్రంలో ఇవిఎంను ధ్వంసం చేయడంతో పాటు మూడు హత్యాప్రయత్నం కేసుల్లో నిందితుడుగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుపై ఉత్కంఠ కొనసాగింది. హైకోర్టు ఆదేశం ప్రకారం గురువారం సాయంత్రం కూడా ఆయన పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సంతకం చేశారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో ఉన్న రామకృష్ణారెడ్డి బయటకు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశారు.

గ్రీన్ మెట్రో లగ్జరీ ఎసి మంత్లీ బస్ పాసులు

ఆర్‌టిసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఇడి వెంకటేశ్వర్లు వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ నెలవారి బస్ పాస్‌ను రూ.1900తో ప్రవేశపెట్టామని టిజిఎస్ ఆర్‌టిసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాస్ ధర రూ.2530 ఉండగా 630 రూపాయలు తగ్గించి డిస్కౌంట్‌తో రూ.1900కే జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బస్సు పాస్‌తో గ్రీన్ మెట్రో లగ్జరీ ఎసి బస్సులు సికింద్రాబాద్-పటాన్‌చెరువు (219 రూట్), బాచుపల్లి-వేవ్ రాక్ వయా జెఎన్‌టియు (195 రూట్) వరకు నడిచే రూట్‌లలో చెల్లుబాటు అవుతుందని తెలిపారు. గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లోనే కాకుండా ఈ-మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో సిటీ సబర్బన్ లిమిట్స్ వరకు ప్రయాణించొచ్చని పేర్కొన్నారు. ఈ బస్సు అత్యాధునిక హంగులతో పర్యావరణ పరిరక్షణ ప్రాతిపదికతో.. ఆహ్లాదకరమైన ప్రయాణ సౌకర్యం కల్గించే ఉద్దేశంతో ప్రవేశపెట్టామని చెప్పారు. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు పాస్ కలిగిన వారు రూ.20 కాంబినేషన్ టికెట్‌తో ఈ గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో ఒక ట్రిప్పులో ప్రయాణించొచ్చని, ఈ బస్సు పాసును గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని బస్సు పాస్ కేంద్రాల్లో జారీ చేస్తామని తెలిపారు. ప్రయాణికులు ఈ గ్రీన్ మెట్రో లగ్జరీ ఎసి మంత్లీ బస్ పాస్ పొంది.. సురక్షిత ఆహ్లాదకర ప్రయాణాన్ని పొందాలని, ఈ పాసు పుష్పక్ ఎసి బస్సుల్లో చెల్లుబాటు కాదని పేర్కొన్నారు.

పని చేయని మోడీ ప్రచారం

- దేశవ్యాప్తంగా 151 నియోజకవర్గాల్లో ప్రసంగాలు
- ఎన్‌డిఎ గెలిచినవి మాత్రం 85 సీట్లే
- కేరళ, తమిళనాడులలో ప్రధాని ప్రభావం శూన్యం
- వెల్లడిస్తున్న గణాంకాలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా మోడీ మీదనే ఆధారపడిన బిజెపికి షాకింగ్ ఫలితాలు వచ్చాయి. గతంతో పోల్చుకుంటే ఎంపీ స్థానాలు 303 నుంచి 240 వరకు పడిపోయాయి. దీంతో కేంద్రంలో స్వంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక చతికలపడిపోయింది. ఫలితంగా బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ మిత్రపక్షాల అవసరం మోడీకి అనివార్యమైంది. దీనిని బట్టి చూస్తే మోడీ ప్రచారం బిజెపికి కలిసి రాలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పలు నియోజకవర్గాల్లో మోడీ పర్యటించి, సభలు, సమావేశాలు నిర్వహించినా.. ఫలితాలు ఆశించినంతగా రాలేదని ఎన్నికల ఫలితాలను రాజీకీయ విశ్లేషకులు చూపెడుతున్నారు. మార్చి 31 నుంచి మే 30 మధ్య.. మోడీ దేశవ్యాప్తంగా 151 నియోజకవర్గాలలో బహిరంగ సభలు నిర్వహించారు. వీటిలో ఎన్డీఏ 85 స్థానాల్లో విజయం సాధించింది. 66 నియోజకవర్గాల్లోఓటమిని చవిచూసింది. అంటే.. కాషాయకూటమి తరపున మోడీ స్ట్రైక్ రేట్ 56శాతం(గెలిచిన సీట్లు)గా ఉన్నది.

ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో (యూటీ) పర్యటించారు. ఆయన 66 నియోజకవర్గాల్లో.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా వేదిక తరపున ప్రచారాం చేశారు. అయితే, ఇండియా కూటమి 32 స్థానాల్లో విజయం సాధించింది. అంటే.. 48 శాతం సీట్లను ఇండియా కూటమి నెగ్గగలిగింది. అయితే, కాంగ్రెస్ మాత్రం.. తన లోక్‌సభ స్థానాలను మోడీ కంటే ఎక్కువ మెజార్టీతో గెలుచుకోవటం విశేషం. 2019 ఎన్నికలతో పోలిస్తే మోడీకి స్ట్రైక్ రేట్ ఈసారి తగ్గింది. గత లోక్‌సభ ఎన్నికల్లో.. ప్రధానిమోడీ 103 నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించగా.. ఎన్డీఏ 17 స్థానాల్లో మాత్రమే ఓడిపోయింది. స్ట్రైక్ రేట్ 85 శాతంగా ఉన్నది.

పెద్ద ఎదురుదెబ్బలు

మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, కేరళ, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో మోడీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా, 2014 నుంచి పదేండ్ల పాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉన్న యూపీలో.. ఈ సారి మోడీ అత్యధిక బహిరంగ సభలను నిర్వహించారు. 23 నియోజకవర్గాల్లో ఆయన తిరిగితే.. దక్కింది కేవలం 10. అంటే, 13 స్థానాల్లో కాషాయకూటమి ఓటమిని మూటగట్టుకున్నది. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ప్రచారం చేసిన స్థానాల్లో ఆరింటిని మాత్రమే కాషాయకూటమి పోగొట్టుకున్నది. ఈ సారి ఎన్నికల్లో మోడీ ప్రచారం చేసిన స్థానాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లను కోల్పోవటం కాషాయపార్టీకి మింగుడుపడటంలేదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ఇక యూపీ తర్వాత.. పశ్చిమ బెంగాల్‌కు మోడీ ప్రాధాన్యతనిచ్చారు. రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాలలో 19 బహిరంగ సభలు నిర్వహించాడు. అయితే వాటిలో 12 స్థానాలలో బిజెపి ఓడిపోయింది. మహారాష్ట్రలో ప్రధాని బహిరంగ సభలు నిర్వహించిన 18 నియోజకవర్గాల్లో 14 స్థానాల్లో ఎన్‌డిఎ ఓడిపోయింది. రాజస్థాన్‌లో మోడీ బహిరంగ సభలు నిర్వహించిన ఎనిమిది నియోజకవర్గాల్లో మూడు స్థానాల్లో మాత్రమే బిజెపి కూటమి విజయం సాధించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్‌డిఎ క్లీన్ స్వీప్ చేసిన సమయంలో.. మోడీ రాష్ట్రంలో ఐదు బహిరంగ సభలు నిర్వహించారు.

పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి బిజెపి కూటమికి మరొక ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల సీజన్‌లో మోడీ ఈ రెండు రాష్ట్రాలలో మూడు చొప్పున బహిరంగ సభలు నిర్వహించారు. అయితే అందులో ఐదు నియోజకవర్గాల్లో కూటమి ఓడిపోయింది. కేరళ, తమిళనాడులో.. ఐదు సమావేశాలు జరిగినప్పటికీ మోడీ స్ట్రైక్ రేట్ సున్నాగా ఉన్నది. తెలంగాణలో మోడీ ర్యాలీ నిర్వహించిన ఐదు నియోజకవర్గాల్లో మూడింటిలో ఎన్‌డిఎ ఓడిపోయింది.

ఇతర రాష్ట్రాల్లో ఇలా..

బీహార్ (13), కర్నాటక (8)లలో మోడీ పర్యటించగా.. నాలుగింటిలో ఎన్డీఏ ఓటమి చెందింది.స్వంత రాష్ట్రం గుజరాత్‌లో బీజేపీ క్లీన్‌స్వీప్ సాధించలేకపోయింది. ఇక్కడ ఆరు బహిరంగ సభలు జరిగినప్పటికీ బిజెపి బనస్కాంతలో ఓడిపోయింది.

జకోవిచ్ సర్జరీ సక్సెస్

నేడు పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ నుంచి గాయం కారణంగా వైదొలిగిన టాప్‌సీడ్ నొవాక్ జకోవిచ్ మోకాలికి సర్జరీ చేయించుకున్నాడు. తన కుడి మోకాలికి విజయవంతంగా ఆపరేషన్ అయిందని గురువారం జకోవిచ్ వెల్లడించాడు. త్వరగా కోలుకొని కోర్టులో అడుగుపెడుతానని ట్విటర్(ఎక్స్)లో పోస్ట్ చేశాడు. 'మోకాలి గాయం కారణంగా క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ ఆడకుండానే వైదొలగాల్సి వచ్చింది. నాకు సర్జరీ సక్సెస్ అయింది. ఈ కష్ట సమయంలో నాకు అన్నివిధాలా తోడుగా ఉన్న వైద్య బృందానికి, నాకు మద్దతుగా నిలుస్తున్న అభిమానులకు అభినందనలు. త్వరలోనే కోర్టులో అడుగుపెడుతాను' అని జకోవిచ్ తెలిపాడు. జూలై 1 నుంచి జరిగే వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌తోపాటు జూలై 27 నుంచి జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో జకోవిచ్ ఆడే చాన్స్ విషయం ఆ తర్వాత తెలియపరుస్తానన్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో జకోవిచ్ అర్థాంతరంగా తప్పుకున్నాడు. కాపర్ రూడ్‌తో బుధవారం జరగాల్సిన క్వార్టర్ ఫైనల్లో మోకాలి గాయం కారణంగా మ్యాచ్ ముందే కోర్టును వీడాడు. 2023లో మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లుకొల్లగొట్టిన జకో.. పురుషుల టెన్నిస్ చరిత్రలో 24గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో నయా చరిత్ర సృష్టించాడు. అలాగే 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును సైతం కైవసం చేసుకున్నాడు.

నేడు పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్..
అల్కరాజ్(3) × సిన్నర్(2)
రూడ్(7) × జ్వెరేవ్(4)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.: 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007, టెలి: 0866-2431225

AX76/Vijayawada/SARFAESI/2024-25 01/06/2024

(రూలు 8(1) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు, **బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, చీఫ్ మేనేజర్, విజయవాడ జోన్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 26.09.2023 నాటి** డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలు & హామీదారులు **1. మెసర్స్ వీరమ్మ తల్లి ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత),** 3వ అంతస్తు, ఫ్లాట్ నం.301, బ్లాక్-ఎ, అభ్యాస్ లేక్ వీవ్ రెసిడెన్సీ, నిజాంపేట్ గ్రామం, హైదరాబాద్-500090, తెలంగాణ. **2. శ్రీ గుజాల గణేష్ విష్ణు కుమార్ (డైరెక్టర్) (రుణగ్రహీత& హామీదారు),** 301, ఫ్లాట్ నం.353, వీధి నం.08, కాకతీయ హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500081 మరియు డోర్ నం. 40-3/1-54, సత్యనారాయణ వీధి, ఫోర్చ్యూన్ మురళి పార్క్ హోటల్ ఎదురుగా, విజయవాడ-520010. **3. శ్రీ కొక్కిరాల సత్యప్రసాద్ (డైరెక్టర్)(రుణగ్రహీత& హామీదారు),** 301, ఫ్లాట్ నం.353, వీధి నం.08, కాకతీయ హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500081 మరియు ఫ్లాట్ నం.301, ఎ-బ్లాక్, అన్యాయాస్ లేక్ వీవ్ రెసిడెన్సీ, నిజాంపేట్-500090. **4.శ్రీ సుబ్బారావు గాజుల (హామీదారు),** డోర్ నం. 40-3/1-54, సత్యనారాయణ వీధి, ఫోర్చ్యూన్ మురళి పార్క్ హోటల్ ఎదురుగా, విజయవాడ-520010, అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు పేర్కొనబడిన **రూ.6,54,54,722.51/- (రూపాయలు ఆరు కోట్ల యాభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల ఇరువై రెండు మరియు యాభై ఒక పైసలు మాత్రమే)** ప్లస్ 26.09.2023 వరకు వర్తించినట్లుగా అమలుచేయని వడ్డీ రూ.14,74,668/- (రూపాయలు పద్నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల అరవై ఎనిమిది మాత్రమే) మరియు దానిపై 27.09.2023 నుండి వర్తించుతూ 11.80%తో (2% పెనల్ వడ్డీ మినహాయించి) తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు& ఇతర వ్యయాలు మొ॥వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. నోటీసును అక్నాలెడ్జిమెంట్ డ్యూ గల రిజిస్టర్డు పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా పంపబడినది. రుణగ్రహీత/తాకట్టుదారులు/హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **01.06.2024**న ఇందు దిగువ వివరించిన ఆస్తులను లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనంచేసుకొన్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ తాకట్టుదారు/ హామీదారు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో లావాదేవీలు జరుపుట అనునది, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు పై పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
సెక్యూరిటీ వివరాలు: చార్జ్ స్వభావం: ఎ) **ప్రైమరీ:** స్టాక్& డెట్ పుస్తకాల హైపోతికేషన్ **బి) కొల్లెటెరల్: ఆస్తి యొక్క ఈక్విటేబుల్ తాకట్టు**
తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: ఎన్‌టిఆర్ జిల్లా, ఎస్ఆర్ఒ పటమట, విజయవాడ పరిధిలో 591.50చ.గ.లు, వార్డు నం.29, రెవెన్యూ వార్డు నం.11, బ్లాక్ నం.4, కృష్ణా నగర్, సత్యనారాయణ వీధి, అసెస్మెంట్ నం. 1073109544, డోర్ నం.40-3/1-54, ఎన్‌టిఎస్ నం.100 వద్దగలది.
ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రీ, విజయవాడ, లబ్బిపేట్, కృష్ణా నగర్ వద్దగల తగిన అసెస్మెంట్ నం. 26122ఎం, ప్రస్తుత అసెస్మెంట్ నం. 1073109544, పాత అసెస్మెంట్ నం. 13191, 9172, 6840, మున్సిపల్ వార్డు నం.29, ఎన్‌టిఎస్ నం.100, బ్లాక్ నం.4, రెవెన్యూ వార్డు నం.11 లో గ్రౌండ్, మొదటి& రెండవ అంతస్తులుతో ఆర్‌సిసి నివాస భవనముతో 591 1/2 చ.గ.లు లేదా 494-674చ.మీ.ల విస్తీర్ణపు సైటు. సరిహద్దులు: ఉత్తరం వైపు: శ్రీ డి ఎల్ కృష్ణమూర్తి ఆస్తి, తూర్పు వైపు: శ్రీ ఎ. సీతారామయ్య & ఇతరుల ఆస్తి., పడమర వైపు: మున్సిపల్ రోడ్, దక్షిణం వైపు: మున్సిపల్ రోడ్.
"ఈ స్వాధీనతా ప్రకటన జారీచేయుట ద్వారా మా ఇటీవలి స్వాధీనతా ప్రకటనలలో ఇచ్చిన అంశాలకు అనుబంధంగా జారీచేస్తున్నాము"

తేది: 07.06.2024 **(సం/-) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ **విజయవాడ జోన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.**

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance
రిజిష్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్) ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచ్ ఆఫీసు: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డోర్ నెం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని రూల్3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత బకాయి వాన్నమొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి వాంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నంబరు	ఆస్తి యొక్క వివరణ/ స్వాధీనం చేసుకొన్న తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తాలు (రూ)	బ్రాంచి పేరు
1.	**కాటమరెడ్డి వెంకటలక్ష్మి (రుణగ్రహీత), శ్రీనివాసరావు బలిజి (సహ-రుణగ్రహీత),** LHGTR00001376886.	గరుడాద్రి మైఫేర్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డి పాలెం గ్రామం, 388/బి, ఎఫ్.నెం.102, డోర్ నెం.25-27-37డి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 (రిఫరెన్స్ లాన్ నెం. LHGTR00001376886). సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు ఒపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై/ స్వాధీనతా తేదీ: 03-06-2024	19-02-2024 Rs. 30,25,210/-	గుంటూరు -బి

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: జూన్ 07, 2024 **అధీకృత అధికారి**
ప్రదేశం: గుంటూరు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

స్వాధీనతా ప్రకటన

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలీనా, ముంబయి-400098.

అనుబంధం-4 (రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ పేర్కొనబడిన ఖాతాల యొక్క సెక్యూర్డ్ క్రెడిటర్స్ సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద వివిధ ట్రస్ట్‌ల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో ఇఎఆర్‌సి వ్యవహరిస్తు మరియు **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఇందు తదుపరి ఇఎఆర్‌సిగా పేర్కొనబడును)** కు దిగువచూపిన సెక్యూరిటీతోపాటు ఫైనాన్షియల్ అసెట్స్‌ను అసైన్‌చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా అన్ని హక్కులను వినియోగించుకొని ఇఎఆర్‌సి మరియు రుణగ్రహీతలచేత పొందిన ఆర్థిక సహాయంకు సంబంధించి ఇఎఆర్‌సి లో దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటరెస్ట్, హామీలు, తాకట్టుతోపాటు ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించిన దానితో సెక్యూర్డ్ క్రెడిటర్ అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ అడుగులువేస్తుంది. ఏదైతే **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్), 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్నట్లుగా డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా, నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత& సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న తేదీన, **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **స్వాధీనంచేసుకున్నారు.**

క్ర. సం.	రుణగ్రహీత& సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ట్రస్ట్ వివరాలు	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనం
1.	1) శ్రీ కాశి రావు క్రోసురు ("రుణగ్రహీత"), 2) శ్రీమతి శ్రీదేవి క్రోసురు ("సహ-రుణగ్రహీత") Loan Account No. XMHDVWJ00081638	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 421 & రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.	12.09.2022 and Rs.18,56,277.96	03.06.2024	భౌతిక స్వాధీనం
సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, అమరావతి పంచాయతీ, అమరావతి ఎస్ఆర్ఒ పరిధిలో గుంటూరు జిల్లా, అమరావతి గ్రామం యొక్క సర్వే నం.256/ఎ-1ఎ2, డోర్ నం. 11-11/41/9, వద్ద 56చ.అ.ల ఆర్‌సిసి భవన ప్లింత్ ఏరియా మరియు ఆర్‌సిసి బాత్‌రూమ్, లాట్రిన్‌తో 60చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: షేక్ నాగుల్ మీరాస్ ఇంటి సైటు, దక్షిణం: సర్కార్ రోడ్, పడమర: కొజ్జ వెంకటేశ్వర్లు ఇంటి సైటు, దక్షిణం: కుంభ సురేష్ ఇంటి సైటు.					
2.	1) మెసర్స్ సాయి గణేష్ సెలెక్షన్ ("రుణగ్రహీత"), 2) శ్రీ షేక్ ఇస్మాయిల్ ("సహ-రుణగ్రహీత"), 3) శ్రీమతి షేక్ షరీఫున్ ("సహ-రుణగ్రహీత") Loan Account No. 6285124	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 482 & హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.	21.12.2023 and Rs. 28,51,736.94	05.06.2024	లాంఛనప్రాయ స్వాధీనం
సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, పెరెచర్ల గ్రామ పంచాయతీ ఏరియా, పెరెచెర్ల గ్రామం, డోర్ నం.440/1 గల, విస్తీర్ణం ఎక. 2-57సెంట్లకుగాను 725చ.గ.ల విస్తీర్ణపు సైటు దక్షిణం వైపు విస్తీర్ణం 154చ.గ.లుతోపాటు ఆర్‌సిసి దాబా ఇల్లు, సరిహద్దులు: తూర్పు: పంచాయత్ బాజారు, దక్షిణం: షేక్ అల్లాబకష్ మొ॥వారి సైటు, పడమర: షేక్ ఖాజావలి& ఇతరులచే విక్రయించిన సైటు, ఉత్తరం: షేక్ మస్తాన్ మొ॥వారి సైటు, ఈ సరిహద్దుల్లో గుంటూరు, ఆం.ప్ర. వద్దగల అన్ని ఇతర వసతులతో మరియు ఆర్‌సిసి దాబా ఇంటితోపాటు 154చ.గ.లు లేదా 128-74చ.మీ.ల విస్తీర్ణం.					

సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కు పై పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

ప్రదేశం: ముంబయి **సం/- అధీకృత అధికారి,**
తేది:07.06.2024 **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్.**

Edelweiss Asset Reconstruction

డిమాండ్ నోటీసు

ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలీనా, ముంబయి-400098.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్")లోని సెక్షన్ 13(2) క్రింద.

దిగువ పేర్కొన్న అసైనర్ ఆర్థిక ఆస్తులను **ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కి కేటాయించారు, ఇక్కడ పేర్కొన్న వివిధ ట్రస్ట్‌ల ట్రస్టీగా దానిస్వంత/దాని సామర్థ్యంతో కూడావ్యవహరిస్తారు (ఇకమీదట "EARC"గా సూచిస్తారు). SARFAESI చట్టం, 2002లోని సెక్షన్-5 ప్రకారం అసైన్‌మెంట్ ఒప్పందాల ప్రకారం, EARC అసైనర్ యొక్క షూస్‌లోకి అడుగుపెట్టింది మరియు అంతర్లీన భద్రతా సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌లు, హామీలతో పాటు ఆర్థిక ఆస్తులకు సంబంధించి అసైనర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇన్‌ఇంట్రస్ట్, రుణగ్రహీత పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి తాకట్టుక్కలు EARCలో ఉన్నాయి మరియు EARC సెక్యూర్డు క్రెడిటర్‌గా దాని అన్ని హక్కులను ఉపయోగిస్తుంది.
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారిఅయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, అధీకృత అధికారి దిగువ ఇచ్చిన వారికి సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీత(లు) కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేయబడింది. పై దానిని అనుసరించి, మరొకసారి నోటీసు ఇవ్వడమేమనగా, ఇఎఆర్‌సి చెల్లించుటకు రుణగ్రహీతలకు, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులల్లోపు ఇక్కడ మొత్తాలు దిగువ పేర్కొనబడ్డాయి, సదరు డిమాండ్ నోటీసులో వివరణాత్మక తదుపరి వడ్డీతో కలిపి, చెల్లింపులు/ లేదా తెలిసిన మేరకు తేదీ(ల) నుండి దిగువ పేర్కొన్న తేదివరకు, సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏదేనిఇతర పత్రాలు/వ్రైటింగ్స్‌తో చదవబడు రుణ ఒప్పందాలు క్రింద రుణాలు చెల్లించబడతాయి. రుణంతిరిగిచెల్లింపు కొరకు సెక్యూరిటీగా, దిగువ పేర్కొన్న అసెట్ సంబంధిత సదరు రుణగ్రహీత(ల)ద్వారా ఇఎఆర్‌సికు తాకట్టు పెట్టబడినవి.

క్ర సం.	రుణగ్రహీత/(లు) /సహ-రుణగ్రహీత/(ల)పేరు/ రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
1.	1) తుళ్లూరి వెంకట రమణ (రుణగ్రహీత) 2) తుళ్లూరి వెంకట కృష్ణ (సహ-రుణగ్రహీత) 3) తుళ్లూరు పద్మావతి (సహ రుణగ్రహీత) LAN:- HL/0219/H/15/000067	24.01.2024 & ₹ 7,08,547/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 480 & పూనావలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్

ఆస్తి యొక్క వివరణ: టిఎస్‌నెం.779/4, పాత వార్డ్ నెం.9, బ్లాక్ నెం.11, ప్లాట్ నెం.36, ఆనందపేట, 9వ లైన్ ఎక్స్‌టెన్షన్, పొన్నూరు రోడ్, ఓల్డ్ పవర్ ఆఫీస్ వెనుక, మసీదు దగ్గర, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, జిల్లా-గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522001లోని 111చ.గ.లు లేదా 92.80 చ.మీ.ల ఖాళీ స్థలం. **సరిహద్దులు: తూర్పు:** 15అ.లు; ల వెడల్పు రోడ్డు, 29అ.లు, **దక్షిణం:** జె.గిర్జా మాలతికి చెందిన ప్లాట్ నెం.37-35అ.లు, **పడమర:** 20 అ.లు; వెడల్పు రోడ్, 28 అ.లు, **ఉత్తరం:** ఇతరుల సైట్-35 అ.లు.

ఒకవేళ సదరు రుణగ్రహీతలలు పైన చెప్పిన ఇఎఆర్‌సికి చెల్లింపులు చేయుటలో విఫలం చెందినయెడల, చట్టం యొక్క సెక్షన్ 13(4) &వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డు ఆస్తులకు ఎదురుగా ఖర్చులు & పరిణామాలకు లోబడి పేర్కొన్న సదరు రుణగ్రహీత పూర్తి రిస్క్‌పై ఇఎఆర్‌సి చర్య తీసుకుంటుంది. ఎఇఆర్‌సి వారి ముందుస్తు వ్రాతపూర్వకమైన అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో సదరు ఆస్తుల బదిలీచేయుట నుండి చట్టం క్రింద రుణగ్రహతలు నిషేధించబడినారు. ఎవరైనా వ్యక్తి ఉల్లంఘించిన లేదా ప్రేరేపించిన చట్టం లేదా అందులో పొందుపరిచిన నియమాల యొక్క నిబంధనలు ఉల్లంఘించిన, చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడును.

తేదీ: 07-06-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ముంబయి **ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున**

Edelweiss Asset Reconstruction

IKF Finance Limited
Regd. Off.: 40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA - 520 010
Phone: 866+2474644, 2474633 **Fax**: 0866+2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com

NOTICE OF EXTRAORDINARY GENERAL MEETING OF THE COMPANY

Notice is hereby given that 01/2024-25 Extra Ordinary General Meeting of Members of IKF Finance Limited will be held on Saturday, the 29th day of June, 2024 at the Registered Office of the Company situated at #40-1-144, 3rd Floor, Corporate Centre, M.G.Road, Vijaywada-520010, Andhra Pradesh, at 4.00 P.M.

Notice of the meeting setting out the special business(es) to be transacted thereat has been sent to the members to their registered address by post and electronically to those members who have registered their e-mail addresses. Members are hereby informed that the notice of the meeting and the aforesaid documents are available on the Company's website (www.ikffinance.com) and also on website of CDSL. Copies of the said documents are also available for Inspection at the Registered Office of the Company on all working days during business hours up to the date of the Extraordinary General Meeting.

Pursuant to the provisions of Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 and SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 your Company is pleased to provide remote e-voting facility to its Members to exercise their right to vote on the Resolutions proposed to be transacted at the Extraordinary General Meeting. Shri S. Srikanth, Company Secretary in Practice of M/s. B S S & Associates, Hyderabad, has been appointed as Scrutinizer for conducting the e-voting process in a fair and transparent manner.

The e-voting period commences on **9:00 AM on Wednesday, the 26th June, 2024 and ends on Friday, the 28th June, 2024 by 5:00 PM**. The e-voting module shall be disabled by CDSL, for voting thereafter. Once the vote on a resolution is cast by the Member, the Member shall not be allowed to change it subsequently.

The Company has fixed 21st June, 2024 as the cut-off date for identifying the Members who shall be eligible to vote through remote e-voting facility or for participation and e-voting in the EGM. A person whose name is recorded in the Register of Members or in the Register of Beneficial Owners maintained by the depositories as on the cut-off date shall be entitled to vote on the resolutions through the facility of Remote e-Voting or participate and vote in the EGM. The Members who have casted their vote by remote e-voting prior to the EGM may also attend the EGM but shall not be entitled to cast their vote again.

The facility for voting, through polling paper shall also be made available at the EGM and the Members attending the meeting who have not already cast their vote by remote e-voting shall be able to exercise their right to vote either by polling paper or by e-voting at the EGM. Poll is conducted under the supervision of the Scrutinizer appointed for e-voting and poll. Scrutinizer decision on validity of vote will be final.

In case of queries/grievances with regard to e-voting, you may refer the Frequently Ask Questions ("FAQ) and e-voting manual available at www.evoting@cdslindia.com or write an email to CDSL on helpdesk evoting@cdslindia.com or contact at helpdesk: 1800-200-55-33.

Members are requested to carefully read all the notes set out in Notice of the EGM and in particular, instructions for casting the vote through remove e-voting.

By order of Board of Directors
IKF Finance Limited
Sd/-
(Ch Sreenivasa Rao)
Company Secretary
M. No: 14723

Place: Vijayawada
Date : 06/06/2024

అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సునీతా విలియమ్స్

వాషింగ్టన్ : నాసా యొక్క అత్యంత అధునాతన అంతరిక్ష నౌక బోయింగ్ స్టార్‌లైనర్ యొక్క సిబ్బంది విమానాల పరీక్ష ప్రయోగం విజయవంతమైంది. దీనిలో ప్రయాణించిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, వ్యోమగామి బుష్ విల్మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. సాంకేతిక సమస్యల కారణంగా ప్రయోగం అనేకసార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం భారత కాలమానం ప్రకారం రాత్రి 8.22 గంటలకు ఫ్లోరిడాలోని కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి స్టార్‌లైనర్ ప్రోబ్‌తో అట్లాస్ రాకెట్ ఎగసిపడింది. ప్రయోగించిన పదిహేనవ నిమిషంలో, ప్రోబ్ రాకెట్ నుండి విడిపోయి అంతరిక్ష కేంద్రం యొక్క కక్ష్యలో ప్రవేశించింది. ఈ స్టార్ లైనర్ అనేది అంతరిక్ష ప్రయాణానికి, అంతరిక్ష కేంద్రానికి వ్యక్తులు వస్తువులను సురక్షితంగా డెలివరీ చేయడానికి అభివృద్ధి చేయబడిన ప్రోబ్. భారతీయ-అమెరికన్ వైద్యుడు దీపక్ పాండ్యా, స్లోవేనియాకు చెందిన ఉర్సులిన్ బోనీ దంపతులు కుమార్తె సునీతా. నాసా శాస్త్రవేత్త సునీత గతంలో రెండు మిషన్లలో 322 రోజులు అంతరిక్షంలో గడిపారు.

మోడీకి నెతన్యాహు అభినందనలు

- భారత్-ఇజ్రాయిల్ మధ్య బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అభినందనలు తెలిపారు. భారత్-ఇజ్రాయిల్ మధ్య బంధం మరింత బలపడుతుందని ఈ సందర్భంగా నెతన్యాహు వ్యాఖ్యనించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో నెతన్యాహు ఒక పోస్టు చేశారు. మూడోసారి ఎన్నికైన మోడీకి అభినందనలు అని తెలిపారు. గాజావాసులను చంపిన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు నరేంద్ర మోడీని అభినందించారు.

పాలస్తీనా ప్రజలకు అండగా నిలిచే భారత విదేశాంగ విధానాలను తిరగరాసి, ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని అవలంబించిన తొలి ప్రధాని మోడీయే. 1992లో ఇరు దేశాలు దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్న తర్వాత ఇజ్రాయెల్‌ను సందర్శించిన ఏకైక ప్రధానమంత్రి కూడా మోడీనే.

కంటైనర్ పోర్టు పనితీరు సూచీలో విశాఖ పోర్టుకు 18వ స్థానం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రపంచ బ్యాంకు రూపొందించిన కంటైనర్ పోర్టు పనితీరు సూచీలో విశాఖపట్నం పోర్టు 18వ స్థానాన్ని సాధించింది. విశాఖ కంటైనర్ టెర్మినల్ ఈ నూతన మైలురాయిని చేరుకోవడంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచిందని గురువారం పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ వెల్లడించారు. సూచీలో మెరుగైన స్థానం దక్కడానికిగల కారణాలను వివరించారు. 'స్థానిక కంటైనర్ టెర్మినల్ నేపాల్ ఆధారిత కంటైనర్లకు గేట్ వే పోర్టుగా ఉంది. 65కు పైగా కంటైనర్ లైన్లు కలిగి ఉంది. ఎనిమిది నిరంతర సర్వీసులు ఉన్నాయి' అని ఆయన తెలిపారు. పోర్టు సాధించిన ఈ అసాధారణ విజయాన్ని స్టేక్ హోల్డర్లు, రైల్వేలు, కస్టమ్స్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం అభినందించాయి. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చాయి. ఈ ఘనతను సాధించిన టెర్మినల్ నిర్వాహకులు, పోర్టు కుటుంబ సభ్యులను పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ట్విట్టర్ ద్వారా అభినందించారు.

పోర్టు పని తీరు ప్రతిభావంతం

2023-24 ఆర్థిక సంవత్సరంలో విశాఖ పోర్టు సరుకు రవాణాలో అత్యంత ప్రభావవంతమైన పనితీరు కనబరిచి మేజర్ పోర్టులలో నాలుగో స్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లోనే సరుకు రవాణాలో 13.5 శాతం వృద్ధిని కనబరిచింది. విశాఖపట్నం పోర్టు సాధించిన ఘనత పట్ల కేంద్ర పోర్టులు, నౌక, జలరవాణా మంత్రిత్వ శాఖ సంతృప్తిని వ్యక్తం చేసింది.

నేటి నుంచి ప్రపంచ వరి సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వరి సదస్సు శుక్రవారం నుంచి రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరగనుంది. 30 దేశాల నుంచి ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యాపారులు, రైతులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. అంతర్జాతీయ సరకుల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ సదస్సులో అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థల కన్సార్షియం, భారతదేశ వరి పరిశోధన సంస్థ, ఉత్తర్ ప్రదేశ్‌లోని చంద్రశేఖర్ ఆజాద్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఒడిశా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారతదేశ వరి ఎగుమతిదారుల సమాఖ్య, ఫిక్కి తదితర సంస్థల ప్రతినిధులు కూడా పాలుపంచుకోనున్నారు. గ్లోబల్ రైస్ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి.

46 శాతం మందిపై క్రిమినల్ కేసులు

లోక్‌సభకు ఎన్నికైనవారిపై ఎడిఆర్ నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నికైన 543 మంది ఎంపిల్లో సుమారు 46 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్) స్పష్టం చేసింది. అంటే దాదాపు 250 మంది ఎంపిలపై క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. దీంట్లో 27 మంది దోషులుగా ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్) సంస్థ తెలిపింది. దిగువ సభకు ఎన్నికైన అభ్యర్థుల్లో ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు ఉన్నవారు నమోదు కావడం ఇదే మొదటిసారి. 233 మంది ఎంపిలు తమపై కేసులు ఉన్నట్లు ప్రకటించారు. అయితే 2014లో 185 మంది, 2009లో 162 మంది, 2004లో 125 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. 2009 నుంచి క్రిమినల్ కేసులు ఉన్న ఎంపిల సంఖ్య 55 శాతం పెరిగినట్లు ఎడిఆర్ డేటా పేర్కొంది.

ఈ ఏడాది గెలిచిన 251 మందిలో 170 మంది ఎంపిలపై తీవ్రమైన నేరం కేసులు ఉన్నాయి. అత్యాచారం, హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు ఉన్నట్లు ఎడిఆర్ తెలిపింది. 2019లో 159 ఎంపిలపై ఆ కేసులు ఉండేవి. 2009 నుంచి సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్న ఎంపిల సంఖ్య 124 శాతం పెరిగినట్లు ఎడిఆర్ తన నివేదికలో తెలిపింది. 27 మంది ఎంపిలు తమపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి నిర్దోషులుగా తేలినట్లు ప్రకటించారు. ఐపిసిలోని సెక్షన్ 302 కింద మర్డర్ కేసు బుక్ అయినట్లు నలుగురు ఎంపిలు పేర్కొన్నారు. ఐపిసిలోని 307 సెక్షన్ కింద 27 హత్యాయత్నం కేసులు ఉన్నట్లు తెలిపారు.

మహిళలపై నేరాలకు పాల్పడిన వారు 15 మంది ఉన్నారు. ఇద్దరిపై ఐపిసి 376 సెక్షన్ కింద అత్యాచార ఆరోపణలు ఉన్నాయి. నలుగురిపై కిడ్నాప్ కేసులు, విద్వేష ప్రసంగాలకు చెందిన 43 కేసులు ఉన్నట్లు ఎడిఆర్ తెలిపింది. 2024 ఎన్నికల్లో క్రిమినల్ కేసులు ఉన్న వారిలో నెగ్గిన శాతం 15.3 శాతంగా ఉన్నట్లు తెలుస్తోంది.

తాజా ఎన్నికల్లో బిజెపి 240 సీట్లను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిన ఆ పార్టీలో 94 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 99 సీట్లు గెలిచిన కాంగ్రెస్‌లో 49 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ తెలిపింది. 37 సీట్లు గెలిచిన ఎస్పీలో 21 మందిపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి. తృణమూల్, డిఎంకె పార్టీల్లో 13 శాతం నేరస్థులు, టిడిపిలో 8 శాతం నేరస్థులు, శివసేనలో అయిదు శాతం క్రిమినల్ కేసులు ఉన్న నేతలు ఉన్నట్లు ఎడిఆర్ పేర్కొంది. బిజెపికి చెందిన 63 మంది, కాంగ్రెస్‌కు చెందిన 32 మంది, ఎస్పీకి చెందిన 17 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయి.

తొలిసారి ఎన్నికైనవారు 280 మంది

18వ లోక్‌సభ ఎన్నికల్లో 280 మంది ఎంపిలు కొత్తగా కనిపించనున్నారు. 2024 ఎన్నికల్లో తొలిసారి 280 మంది ఎంపిలుగా ఎన్నికయ్యారు. 2019లో ఆ సంఖ్య 267గా ఉంది. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగింది. తాజా ఎన్నికల్లో ఎన్నికైన వారిలో 263 మంది గతంలోనూ ఎంపిలుగా చేశారు. పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసర్చ్ సంస్థ ఈ డేటాను ఇచ్చింది. మళ్లీ ఎన్నికైన ఎంపిల్లో 8 మంది తమ నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ఒకరు మాత్రం రెండు నియోజకవర్గాల నుంచి ఎన్నికయ్యారు. 17వ లోక్‌సభలో ఓ పార్టీ తరపున ఎన్నికైన 9 మంది ఎంపిలు, ఈసారి మరో పార్టీ గుర్తుపై మళ్లీ ఎంపిలుగా ఎన్నికయ్యారు. 53 మంత్రులు పోటీ చేయగా, దాంట్లో 35 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 18వ లోక్‌సభలో బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఆ పార్టీ 240 సీట్లు గెలుచుకున్నది. రెండో స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. ఆ పార్టీకి 99 సీట్లు వచ్చాయి. సమాజ్‌వాదీ పార్టీ 37 సీట్లతో మూడో స్థానంలో ఉంది.

పంట పొలాలపై ఏనుగుల దాడి

- టమోటా పంటను నాశనం చేసిన ఏనుగులు
- మామిడి చెట్లు, డ్రిప్ పైపులు ధ్వంసం

ప్రజాశక్తి -సదుం: చిత్తూరు జిల్లా సదుం మండల పరిధిలోని చెరుకువారిపల్లిలో టమోటా పంటను గజరాజులు ధ్వంసం చేశాయి. బుధవారం అర్ధరాత్రి చెరుకువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోతుంవారిపల్లి గ్రామానికి చెందిన వేముల ప్రకాష్ తనకున్న ఎకరా భూమిలో టమోటాను సాగు చేశారు. అయితే బుధవారం అర్ధరాత్రి రెండు ఏనుగులు పంటపొలంలోకి చొరబడి టమోటా పంటను ధ్వంసం చేశాయని వాపోయారు. అలాగే అంతర్ పంటగా ఉన్న మామిడి చెట్లను విరిచి, డ్రిప్ పైపులను నాశనం చేశాయి. గురువారం ఉదయం పొలం వద్దకు వెళ్లగా ఏనుగుల దాడిని గుర్తించి అటవీశాఖ అధికారులకు తెలిపారు. గొల్లపల్లి బీట్ ఫారెస్టు ఆఫీసర్ మహేష్ పంట పొలాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ఐరాల మండలం బీరప్ప చెరువు పరిసర ప్రాంతాల్లో మకాం వేసిన రెండు ఏనుగులు పంటలపై దాడులు చేస్తున్నాయని, సదరు రైతులు రాత్రి సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని, ఒంటిరికి ఎవ్వరూ పొలం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అనంతరం పంట నష్టాన్ని అంచనా వేసి పై అధికారులకు పంపుతామన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మానవ మను గడ, అభివృద్ధి పర్యావరణంతో ముడిపడి ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పవర్‌పేటలోని ఐద్వా భవనంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలవికాస్ భారతి స్వచ్ఛంద సంస్థ, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహనా సదస్సు నిర్వహించారు. తొలుత పవర్‌పేట రైల్వే స్టేషన్ రోడ్డు, వాసు దేవాలయం ప్రాంతంలోని ప్రధాన రహదారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ చెట్లు నాటాలని, ఇంట్లో-షాపుల్లో చెత్తను రోడ్లపై వేయరాదని, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో ముఖ్య అతిథి కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవజాతి సుఖంగా బతకాలంటే ప్రకృతి సమతుల్యత ఉండాలని, ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు విజిఎంఆర్.కృష్ణారావు మాట్లాడుతూ కరోనా వంటి విపత్తుల కాలంలో ఆక్సిజన్ కొరత వచ్చిందని, చెట్లు నరకడం వంటి మానవ తప్పిదాల వల్ల ఆక్సిజన్ కొరత ఏర్పడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ సామాజిక వనాలను పెంచాలని కోరారు. సభాధ్యక్షులు కట్టా సత్యనారాయణ మాట్లాడుతూ ధరిత్రి అంటే మనుషులే కాదు జంతువులు, పశువులు, పక్షులు, మొక్కలు, చెట్లు, జీవ, నిర్జీవ పదార్థాల సమాహార మని అన్నారు. వాటన్నింటినీ సంరక్షించుకోవాల్సిన అవసరం మానవునిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు, బాలలకు, మహిళలకు పౌష్టికాహారం, జ్యూట్‌బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కస్తూరిరావు, పోలవరపు దేవ రత్నాకర్, ఎం.అజయ్‌బాబు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.హైమావతి, కార్యదర్శి ఎ.శ్యామలారాణి పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళను మభ్యపెట్టి నగదు స్వాహా

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-ఆలమూరు (కోనసీమ)

బ్యాంకుకు డ్వాక్రా నగదు జమ చేయడానికి వచ్చిన మహిళను మాటలతో మభ్యపెట్టి ఒక వ్యక్తి ఆ నగదును స్వాహా చేశాడు. ఈ సంఘటన కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రం ఆలమూరులో జరగగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే జొన్నాడకు చెందిన కర్రి కనకమహాలక్ష్మి అనే డ్వాక్రా మహిళ తమ సంఘానికి సంబంధించిన రూ.34,100 నగదును జమ చేయడానికి గత నెల 15న మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుకు వెళ్లారు. ఆమె డిపాజిట్ వోచర్ వేరే వారితో పూర్తి చేయించి, నగదు లెక్కిస్తున్న సమయంలో పక్కనే ఉన్న అపరిచిత వ్యక్తిని డిపాజిట్ వోచర్‌లో ఏమైనా తప్పులు ఉన్నాయేమోనని సరి చూడమని అడిగింది. అతడు ఆ వోచర్ తీసుకొని అంతా సరిగ్గానే ఉందని, నగదు తన చేతికి ఇస్తే జమచేసి సాయం చేస్తానని చెప్పాడు. దీంతో ఆమె వద్ద నుంచి నగదు తీసుకొన్నాడు. అలాగే బ్యాంకులో అటు ఇటూ నాలుగు సార్లు తిరిగి, సిబ్బందితో మాటలు కలిపి డిపాజిట్ ఎక్కడ చేయాలని అడిగాడు. ఆ కౌంటర్‌కు వెళ్లాలని సూచిస్తే, అక్కడకు వెళ్లాడు. తిరిగి మరల మహిళ వద్దకు వచ్చి నగదు జమైందని చెప్పి ఓచర్ను ఆమె చేతికి ఇచ్చాడు. ఆ వోచర్ పై రౌండ్ సీల్‌తో పాటు సంతకంలా రెండు మూడు గీతలు ఉండడంతో ఆమె నగదు జమైందనుకొని ఆ ఓచర్‌ని తీసుకుని ఇంటికి వెళ్లారు. అయితే ఈ నెల 3న డ్వాక్రా సంఘానికి సంబంధించిన నగదు జమ కాలేదని గ్రూప్ సభ్యులందరికీ బ్యాంకు నుంచి సందేశం వచ్చింది. దీంతో ఎక్కడో పొరపాటు జరిగిందని కనకమహాలక్ష్మి తన వద్ద ఉన్న ఓచర్ తీసుకుని వెళ్లి బ్యాంక్ సిబ్బందికి చూపించారు. అయితే ఆ ఓచర్ పై ఉన్న ముద్ర కానీ, సంతకం కానీ తమది కాదని సిబ్బంది తెలపడంతో ఆమె ఆ రోజు జరిగిన విషయాన్ని సిబ్బందికి తెలియజేశారు. కనక మహాలక్ష్మి చెప్పిన అంశాలను ధ్రువీకరించుకోవడానికి సిసి ఫుటేజీని పరిశీలించగా ఒక ఆగంతకుడు ఆమెతో మాటలు కలిపినట్లుగాను, అలాగే బ్యాంకులో పలు కౌంటర్ల వద్దకు నాలుగైదు సార్లు వెళ్లి చివరికి కనకమహాలక్ష్మికి ఓచరు అందించినట్లుగా గుర్తించారు. జరిగిన సంఘటనపై పున:పరిశీలన చేస్తుంటే ఆగంతకుడు జేబులో ఉన్న రౌండ్ సీల్స్, ఓచర్ పై వేసి, సంతకంగా నాలుగు గీతలు గీసి నగదు జమైందని చెప్పి ఆమెను మోసం చేసినట్లుగా అర్థమైంది.

జెఎన్‌టియుకెకు రూసా నిధుల విడుదల

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (రూసా) 2.0 కింద జెన్‌టియుకె విశ్వవిద్యాలయానికి 9 పరిశోధనా ప్రాజెక్టుకు నిధులు విడుదలైనట్లు విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు గురువారం తెలిపారు. జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయంలో పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా రీసెర్చ్ ప్రాజెక్టుకు రూసా నిధులు మంజూరయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూసా ప్రాజెక్ట్ డైరెక్టరేట్‌కు జెఎన్‌టియుకె ద్వారా రూ.93లక్షల విలువైన 9 పరిశోధనా ప్రాజెక్టుకు వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) నివేదించగా పరిశోధన, ఆవిష్కరణ, నాణ్యతా మెరుగుదలకు మొదటి విడతలో భాగంగా రూ.40,92,000 నిధులు విడుదలైనట్లు తెలిపారు. మంజూరైన మొత్తంలో 44 శాతం నిధులుగా పేర్కొన్నారు. రీసెర్చ్, ఇన్నోవేషన్ ప్రాజెక్టుకు సంబంధించి జెఎన్‌టియుకె యూనివర్శిటీకి మంజూరైన ప్రాజెక్టుకు ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు, ప్రొఫెసర్ వి.శ్రీనివాసులు, ప్రొఫెసర్ బిటి.కృష్ణ, ప్రొఫెసర్ కె.పద్మప్రియ, ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాసరావు, ప్రొఫెసర్ జి.స్వామినాయుడు, డాక్టర్ విఎస్.వకుళ, డాక్టర్ సిహెచ్.నీలిమా దేవి, డాక్టర్ వి.జయప్రసాద్ 9 పరిశోధనా ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకులుగా వ్యవహరిస్తారని జెఎన్టియుకె రూసా కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.స్వరూపారాణి తెలిపారు. రూసా 2.0 గ్రాంట్ క్రింద రీసెర్చ్, ఇన్నోవేషన్ పరిశోధన ప్రాజెక్టు జూన్ 1,2024 నుంచి మే 30, 2026 వరకు రెండేళ్ల పాటు మంజూరయ్యాయని తెలిపారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీకి రూసా 2.0 గ్రాంట్ కింద నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన రూసా కో-ఆర్డినేటర్, ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.స్వరూపారాణిని విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు, అధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

మా దగ్గరే కొనాలి..!

- పుస్తకాల విక్రయాలపై ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల హుకుం
- యూనిఫాం, బెల్ట్, బ్యాడ్జీలపైనా ఆదేశాలు
- అడ్డంగా దోచుకుంటున్నా నోరుమెదపని విద్యాశాఖ

ప్రజాశక్తి-హిందూపురం

'విద్యార్థులకు అవసరమైన పుస్తకాల నుంచి సాక్సుల వరకు ఏది కావాలన్నా మా దగ్గరే కొనాలి...!' అంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు హుకుం జారీ చేస్తు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డంగా దోచుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఓ ప్రయివేటు పాఠశాలలో స్టేషనరీ ధరలు ఇలా ఉన్నాయి. యూనిఫాం (ఒక జత) రూ.1500 నుంచి రూ. 3000, బెల్ట్ రూ.150 నుంచి 200, టై రూ.100, బ్యాగు రూ.700 నుంచి రూ. 1000, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ రూ.3000 నుంచి రూ.5000 వరకు విక్రయిస్తున్నారు. ఇవి చాలదన్నట్లు వర్క్ బుక్ ల పేరుతో రూ.మూడువేల నుంచి ఐదు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా ప్రతిది ఇక్కడే కొనాలన్న నిబంధనలు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికి కనీస చర్యలు తీసుకోకుండా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్యను బట్టి ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. ఇక నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నగదు వసూలు చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు ధరలను వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరుమెదపకపోవడంలో అంతర్యమేంటని విద్యార్థి సంఘాల నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నిబంధలకు విరుద్ధంగా యూనిపాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూలను తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తుండటం గమనార్హం. తమ పిల్లల భవిష్యత్ బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక కార్పొరేట్ పాఠశాలలకు కల్పతరువుగా మారుతోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలాది రూపాయల ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూఅంటూ అందినకాడికి అందినంత దోచుకుంటున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 1616 హైస్కూల్స్ ఉన్నాయి. వాటిలో 452 వరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. మిగిలినవన్నీ ప్రైవేటు యాజమాన్యాల అధీనంలో ఉన్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పూర్తిస్థాయి వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపెట్టవచ్చు. పలు పాఠశాలల్లో మౌలిక వసతుల లేవు, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాల కొరత, తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరీ వసూలు చేస్తున్నాయి. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి రూ. 700ల వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా.. గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్ని కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలు పుస్తకాల ఖర్చు సరిపోతుంది. అయితే ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కేజీ, యుకేజీ తరగతులకే రూ.3 వేలు వసూలు చేస్తుండగా, పెద్ద తరగతులకు రూ.8 వేలు నుంచి రూ. 10 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. దీంతో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వాహకులు దోపిడిని మరింత పెంచారు.



అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు: కృష్ణా జిల్లా కోర్టులో స్టెనోగ్రాఫర్ (పర్సనల్ అసిస్టెంట్)లను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు కృష్ణా జిల్లా జడ్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 3 పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నామని, నెలకు రూ.18,500 వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్‌లో హయ్యర్ గ్రేడ్ కలిగి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్‌లో హయ్యర్ గ్రేడ్ అర్హత కలిగిన వారు లేని ఎడల, ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్‌లో లోయర్ గ్రేడ్ అర్హత కలిగిన వారిని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. జులై, 1 2024 నాటికి వయస్సు 18 నుంచి 42 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు వారికి 5 సంవత్సరాలు, విభిన్నప్రతిభావంతులు, మాజీ సైనికోద్యోగులకు 10 సంవత్సరాలు వయస్సు సడలింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను, సంబంధిత ధ్రువీకరణ పత్రాల నకళ్లలను జతచేసి వచ్చేనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, కృష్ణా జిల్లా మచిలీపట్టణం వారికి పంపాలన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థుల్లో అర్హత కలిగిన వారికి ముందుగా స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, స్కిల్ టెస్టులో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు, తదితర వివరాలు జిల్లా కోర్ట్, మచిలీపట్నం వెబ్ సైట్, కృష్ణా జిల్లా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఎంప్లాయిమెంట్ కార్యాలయాలు, జిల్లా పౌర సంబంధాధికారి కార్యాలయాలు, జిల్లా కోర్ట్, మచిలీపట్టణం నోటీసు బోర్డులలో ప్రదర్శనలో ఉంచడం జరిగిందని కృష్ణా జిల్లా జడ్జ్ తెలిపారు.

ఇగ్నోలో అడ్మిషన్లు ప్రారంభం

సిఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ రామరాజు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూలై 2024 విద్యాసంవత్సరానికి గాను వివిధ దూర విద్యా కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సులలో ప్రవేశాలకు ప్రకటన జారీ చేయడమైంది. విశ్వవిద్యాలయం అందిస్తున్న అన్ని సర్టిఫికెట్స్, డిప్లమో, డిగ్రీ, అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ఇగ్నో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కెఎస్‌సిహెచ్.శ్రీనివాసరావు, సిఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా పొందవలసి ఉంటుందని, ఇగ్నో వెబ్‌సైట్‌లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని, అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువు ఈనెల 30వ తేదీ అని తెలిపారు. వివిధ దూర విద్యా కోర్సులతో పాటు ఐదు రకాల ఎంబిఎ డిగ్రీలను ఇగ్నో అందిస్తుందని, సాధారణ బిఎతో పాటు ఎంబిఎ(హెచ్‌ఆర్), ఎంబిఎ(మార్కెటింగ్), ఎంబిఎ(ఫైనాన్స్), ఎంబిఎ(ఆపరేషన్స్) అనే ఈ ఐదు రకాల ఎంబిఎలకు ఏఐసిటిఇ గుర్తింపు ఉందని, ఈ ఐదు ఎంబిఎలు దూర విద్యావిధానంలో అందుబాటులో ఉన్నాయని, వీటిలో ప్రవేశానికి ఎటువంటి ప్రవేశ పరీక్ష అవసరం లేదని తెలిపారు. ఇంగ్లీషు సాహిత్యం, భాష, వేద విజ్ఞానం, వేద గణితం, సంస్కృతం, జ్యోతిష్యం, గ్రామీణాభివృద్ధి, జర్నలిజం, చేపల పెంపకం, డైరీ టెక్నాలజీ, అర్థ, వాణిజ్య శాస్త్రాలు, చరిత్ర, పర్యాటకం, పర్యావరణం, వైద్యం, విద్యారంగం ఇలా ఎన్నో రంగాలకు సంబంధించి ఇగ్నో కొత్తగా కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో విశాఖపట్నం, ఏలూరు(సర్ సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాల), విజయనగరం, రాజమండ్రి, కాకినాడ తదితర ప్రాంతాలలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాల్లో పై కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఈ ప్రకటనలో తెలిపారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

అనుబంధం IV-A (రూల్ 8 (6) కి సంబంధించిన నిబంధనలను చూడండి)

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం రూలు 8(6) కి సంబంధించిన నిబంధనతో చదివిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియ జేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జిలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా **అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** ది. 06-06-2024 నాటికి **రూ. 33,21,249/- (అక్షరాలా ముప్ఫై మూడు లక్షల ఇరవై ఒక్క వేయి రెండు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా రాబట్టుకొనేందుకు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. **24-07-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **ఋణగ్రహీతలు : 1) శ్రీ అరవింద్ కుమార్ కోడిబోయిన (అప్లికెంట్), మరియు 2) శ్రీ కెడిఎన్ మణీంద్ర కోడిబోయిన (కో అప్లికెంట్)**, 61-2-60, కాలవకట్ట, రామలింగేశ్వర నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012, **రిజర్వు ధర : రూ. 23,10,000/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 2,31,000/- (అక్షరాలా రెండు లక్షల ముప్ఫై ఒక్క వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 58/1 వద్ద మొత్తం 197.91 చ॥గ॥లు (164.47 చ॥మీ॥లు) ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 28.27 చ॥గ॥ల ఆస్తితో పాటు శ్రీ వినాయక రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 666 చ॥అ॥లు, కామన్ ఏరియా 86 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2 కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** డొక్కు గాంధీ గారి ఆస్తి, **పడమర :** కత్తిరెడ్డి శేషారెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం :** బోలెం సుధా బిందు గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **ఇతర తనఖాలు : లేవు.**

గూగుల్ కో-ఆర్డినేట్స్ : 16.480597, 80.668010

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (www.canfinhomes.com) ను దర్శించండి. ఈ-వేలంలో పాల్గొనడానికి **లింక్ : https://www.canfinhomes.com/searchauction.aspx.**

తేది : 06-06-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి : లోటస్ ల్యాండ్ మార్క్, రాఘవేంద్ర థియేటర్ దగ్గర, రామలింగేశ్వరరావుపేట, విజయవాడ - 520003.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీమతి పంతగిరి సుగుణ మరియు శ్రీ పంతగిరి పవన్ కళ్యాణ్** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 28,03,204/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 02-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 05-06-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి వారికి ది. 29-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 28,03,204/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా (ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా), విజయవాడ ఎస్ఆర్ఓ, కేదారేశ్వరపేట, 2వ లైన్, (రెవిన్యూ వార్డు 82, మున్సిపల్ వార్డు 20బి), డోర్ నెం. 18-4-44, కొత్త అసిస్ట్ నెం. 122183, పాత అసిస్ట్ నెం. 17168, రెవిన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 20బి, ఎన్‌టిఎస్ నెం. 19, వద్ద మొత్తం 386.02 చ॥గ॥లు లేదా 322.76 చ॥మీ॥ల విస్తీర్ణంలోని నిర్మించిన "శ్రీ పాండురంగ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ నందు అవిభక్త జాయింట్ వాటా 31.456 చ॥గ॥లు లేదా 26.30 చ॥మీ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 710 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥లు, బాల్కనీ 50 చ॥అ॥లు, పార్కింగ్ 30 చ॥అ॥లతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 2కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** వేమూరి సుబ్రహ్మణ్యం, చివుకుల సత్యనారాయణ ఆస్తి, **పడమర :** సూరంపూడి, **ఉత్తరం :** కందుకూరి సుబ్బయ్య గారి ఆస్తి.

ఐటమ్ నెం. 2 : ఐటమ్ నెం. 1 ఆస్తి నందు నిర్మించిన 'శ్రీ పాండురంగ ఎన్‌క్లేవ్' నందు ప్లింత్ ఏరియా 710 చ॥అ॥లు, కామన్‌ఏరియా 100 చ॥అ॥లు, బాల్కనీ ఏరియా 50 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 30 చ॥అ॥లతో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్. 2 మరియు దానికి చెందిన అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు ఫిక్చర్స్‌తో సహా. **హద్దులు : తూర్పు :** ఎఫ్.ఎఫ్-1, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** ఎఫ్.ఎఫ్. 3, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 05-06-2024
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దూకుడు సాగేనా? ముకుతాడు పడేనా?

• ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు • ఎన్నికల ఫలితాలపై కార్మిక సంఘాల విశ్లేషణ

న్యూఢిల్లీ : ఎన్నికల ఫలితాలు వచ్చాయి, బిజెపి స్వంతంగా 240 సీట్లు తెచ్చుకోగలిగింది. టిడిపి, జెడియు మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. అయితే ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముందుగా అనుకున్నట్లుగా ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణను ఇదివరకు నిర్దేశించుకున్న ప్రణాళికతో దూకుడు పెంచుతారా? లేదా బిజెపి వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రయివేటీకరణకు ఇకనైనా ముకుతాడు పడనుందా? ఇప్పుడు ఈ అంశంపై అటు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లోనూ ఇటు సామాన్యుల మాటల్లోనూ అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఇండియన్ పిఎస్‌యు డాట్ కామ్ ఈ అంశంపై అనేకమంది కార్మిక సంఘాల నేతలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంది.

ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి థామస్ ఫ్రాంకో మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించరాదని ప్రజలు బలంగా కోరుకుంటున్నారనడానికి ఈ ఎన్నికల ఫలితాలు బిజెపికి స్పష్టమైన గుణపాఠాన్ని నేర్పాయని వ్యాఖ్యానించారు. రెండు బ్యాంకులను ప్రయివేటీకరిస్తామని రెండేళ్ళ క్రితం ప్రకటించినా భయంతోనే వారు ఆ చర్యను అమలు చేయలేదు. ఎల్‌ఐసిలోని 3.5శాతం వాటాలు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం వల్ల అది ఎల్‌ఐసికి ఏ రకంగానూ ఉపయోగపడలేదు. బిజెపి సాధించామని గొప్పగా చెప్పుకుంటున్న ముద్ర రుణాలు, పిఎం ఎస్‌హెచ్‌జి రుణాలు, అతల్ పెన్షన్ యోజన వంటి పథకాలన్నీ కూడా ప్రభుత్వ రంగ బ్యాంకులే చేశాయన్నారు. పైగా కార్మిక సంఘాలు కూడా కఠినమైన వైఖరి అవలంబించాయి. దాంతో మన దేశంలో ప్రయివేటీకరణ జరగలేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించిన ప్రజలు ఈ తీర్పునిచ్చారు. అందువల్ల ప్రయివేటీకరణపై బిజెపి తన వైఖరి మార్చుకోవాల్సి వుందని అన్నారు.

ఎఐటియుసి జాతీయ కార్యదర్శి సి.శ్రీకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విభాగాలను కార్పొరేటీకరించాలన్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఈ దేశ ప్రజలు తిరస్కరించారని తాజా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ప్రస్తుతం ప్రధాన రాజకీయ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ దక్కని పరిస్థితి నెలకొందని, వారు ఇతర పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. నిర్దాక్షిణ్యంగా ప్రయివేటీకరణ విధానాలను ప్రోత్సహించడం ద్వారా జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీ పడడాన్ని ప్రజలు తిరస్కరించారని, రాజకీయ పార్టీలకు ఈ ఫలితాలు ఒక గుణపాఠాన్ని నేర్పించాయన్నారు. అందువల్ల కొత్త ప్రభుత్వం ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను సమీక్షించాలని, దేశ, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేని విధానాలన్నింటినీ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

ప్రముఖ బ్యాంక్ ట్రేడ్ యూనియన్ నేత సంజయ్ దాస్ మాట్లాడుతూ, అధికారంలో ఎవరు వున్నా సమర్ధవంతమైన ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం అవసరమని అన్నారు. అఖండ అధికారం భ్రష్టు పట్టిస్తుందని సామెత వుంది. ప్రభుత్వంలోని లోపాలు, తపొప్పులను సరిదిద్దేందుకు సమర్ధవంతమైన ప్రతిపక్షం అవసరం. ప్రస్తుతం భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ బ్యాంకుల ప్రయివేటీకరణే పరిష్కారమార్గమనే ధోరణిని మనం చూస్తున్నాం. కానీ అది పూర్తిగా తప్పని అన్నారు. ప్రయివేటీకరణ అనేది మన దేశానికి మంచిది కాదు, దీనివల్ల గుత్తాధిపత్యం వస్తుంది.

ప్రైవేట్ గుత్తాధిపత్యం ప్రయివేటీకరణ అనేవి మన దేశ ప్రయోజనాలకు అస్సలు మంచిది కాదు, కానీ భారతదేశ విధానరూపకర్తలు ప్రపంచ పెట్టుబడిదారీవాదాన్ని సమర్థిస్తున్నారనేలా సందేశాన్ని ఇవ్వడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తున్నారని అన్నారు. పెట్టుబడులపై మరింత మెరుగైన నియంత్రణ వుండాలంటే ప్రభుత్వం తన అదుపును కోల్పోరాదని, మార్కెట్‌కు పూర్తిగా ఆర్థిక వ్యవస్థను అప్పగించేయరాదని అన్నారు. కొత్త పెన్షన్ పథకాన్ని కొనసాగిస్తారా లేక పాత పెన్షన్ పథకానికి మళ్ళుతారా అనేది కూడా కొత్త ప్రభుత్వం ముందున్న మరో కీలక అంశంగా వుంది. ప్రభుత్వ ఉద్యోగులు, కార్మిక సంఘాలు చాలాకాలంగా పాత పెన్షన్ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

అంబేద్కర్ విగ్రహం తరలింపు పనులు

పార్లమెంటు ఆవరణలో గాంధీ, అంబేద్కర్ విగ్రహాల తొలగింపు

న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆవరణలో ప్రాధాన్యత ప్రాంతంలో ప్రస్తుతమున్న మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీతో పాటు మరికొందరి విగ్రహాలను పాత భవనం సమీపంలో ఉన్న లాన్‌లోకి తరలించారు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి పనులకు అడ్డంకి అనే పేరుతో మహనీయులు మహారాణ ప్రతాప్, గిరిజన నాయకుడు బిర్సా ముండా వంటి విగ్రహాలన్నింటినీ ఇప్పుడు పాత పార్లమెంట్ భవనం, పార్లమెంట్ లైబ్రరీ మధ్య ఉన్న లాన్‌లో ఉంచారు. దీనిపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పందిస్తూ 'ఛత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను పార్లమెంట్ హౌస్ ముందు ఉన్న ప్రాధాన్యతా స్థలాల నుంచి తొలగించారు. ఇది దారుణం' అని చెప్పారు. మహారాష్ట్రలోని ఓటర్లు బిజెపికి ఓటు వేయలేదనే కారణంతోనే శివాజీ, అంబేద్కర్ విగ్రహాలను పార్లమెంట్ ఆవరణ నుంచి తొలగించారాని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా విమర్శించారు. 'ఒక్కసారి ఆలోచించండి. వారికి 400 సీట్లు ఇచ్చివుంటే.. రాజ్యాంగాన్ని విడిచిపెడతారా..?' అని ఖేరా ప్రశ్నించారు.

షరతులు వర్తిస్తాయి

• బిజెపికి నితీష్ మెలిక • 'అగ్నివీర్', కులగణన, బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ల గురించి ప్రస్తావన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్మీలో రిక్రూట్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకాన్ని సమీక్షించాలని, దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని, బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, యుసిసిపై పునరాలోచన చేయాలని నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు) ఎన్డీయేకు షరతులు పెట్టింది. వీటిని ఆమోదిస్తారా లేదా అన్నదానిపైనే ఎన్డీయేకు తన మద్దతు ఆధారపడి ఉంటుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి కెసి త్యాగి నర్మగర్భంగా చెప్పారు. మరో రెండు రోజుల్లో మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడానికి నరేంద్ర మోడీ ఉబలాటపడుతున్న తరుణంలో జెడి(యు) ఈ బాంబు పేల్చడంతో బిజెపిలో కలరరం మొదలైంది. సైనిక నియామకాల కోసం మోడీ సర్కార్ తీసుకొచ్చిన అగ్నివీర్ పథకం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఆయన చెప్పారు. ఈ పథకంలోని లోటుపాట్లను సరిదిద్దాలని తమ పార్టీ ఎప్పటి నుంచో కోరుతోందన్నారు.

బీహార్‌లో ప్రత్యేక హెూదా అనేది మా ప్రగాఢ కోరిక, ఈ విషయం ప్రధాని మోడీకి కూడా తెలుసు అని జెడి(యు) ప్రతినిధి అన్నారు. కుల గణనకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని, దీనిపై వెనక్కి తగ్గేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. "దేశంలో ఏ పార్టీ కూడా కుల ప్రాతిపదికన జనాభా గణనకు నో చెప్పలేదు. బీహార్ దీనికి మార్గం చూపింది. ప్రధాని కూడా అఖిలపక్ష ప్రతినిధి బృందంలో దానిని వ్యతిరేకించలేదు. కుల ఆధారిత జనాభా గణన అనేది కీలకం. దీని కోసం మేము పట్టుబడతామని" అన్నారు.

ఏక పౌరస్మృతిని పునఃపరిశీలించాలని తాము కోరడం ఇదే తొలిసారి కాదని, ఇంతకుముందు కూడా డిమాండ్ చేశామని ఆయన అన్నారు. పార్టీ అధ్యక్షుడి హెూదాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లా కమిషన్‌కు గతంలో లేఖ రాసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. తాము యుసిసికి వ్యతిరేకం కాదని, కానీ యుసిసిపై ప్రభావితమయ్యే అన్ని వర్గాల ప్రజలతో చర్చించి ఓ పరిష్కారం చూపాలన్నదే తమ అభిమతమని త్యాగి పేర్కొన్నారు. మంత్రి పదవులకు సంబంధించి కూడా జెడి(యు) కొన్ని డిమాండ్లు చేసినట్లు విశ్వసనీయ వర్గాల భోగట్టా. నలుగురు ఎంపీలకు ఒక మంత్రి పదవి ఉండాలని, దీని ప్రకారం కేంద్ర కేబినెట్‌లో మూడు పదవులు దక్కాలని జెడి(యు) కోరినట్లు తెలిసింది.

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ కోల్పోవడంతో కేంద్రంలో మిత్రులపై ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. జెడియు ముందుకు తెచ్చిన ఈ డిమాండ్లపై బిజెపి నేరుగా స్పందించకుండా లీకులు ఇస్తోంది. జెడి(యు) అర్థరహితమైన డిమాండ్లను అంగీకరించేది లేదని అంటూనే, మంత్రి పదవుల పంకకం వంటి అంశాల్లో మిత్రుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పింది.

నితీష్ బీహార్‌కు ప్రత్యేక హోదా తీసుకురావాలి: తేజస్వీ

దీనిపై బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ స్పందిస్తూ . నితీష్ నిజంగానే కింగ్ మేకర్ అయితే బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హెూదా తీసుకురావాలన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా కులగణన చేయించాలని కోరారు. ఇదే ఆయనకు మంచి అవకాశం అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు ఎన్‌డిఎకు ఉన్నాయి. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం బీహార్‌కు మద్దతుగా ఉండేలా, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చేలా చూడాలన్నారు. ప్రధాని మోడీ మాయాజాలం ఇక ముగిసింది. ఆయన ఇప్పుడు ఎన్‌డిఎ మిత్రపక్షాలపై ఆధారపడాల్సి ఉంటుందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని, దేశవ్యాపితంగా కుల గణన చేపడతామని ఇండియా బ్లాక్ తన ఎన్నికల వాగ్దానాల్లో స్పష్టంగా పేర్కొంది. మరణించిన సైనికుల కుటుంబాలకు అందించే ప్రయోజనాలలో "వివక్ష" అని పిలిచే అగ్నిపథ్ పథకంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ అధ్యక్షుడు ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు.

రైతులతో చర్చలకు సమయం ఇవ్వాలి : రాకేష్ టికాయత్

ముజఫర్‌నగర్ : కేంద్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా... వారు రైతులతో చర్చలకు సమయం ఇవ్వాలని భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) నాయకులు రాకేష్ టికాయత్ తెలిపారు. 'దేశంలో సమస్యలు ఉన్నప్పుడు ఆందోళనలు (నిరసనలు) రేగుతాయి. ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేసినా వారు చర్చల కోసం సమయం ఇవ్వాలి' అని ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ టికాయత్ తెలిపారు. నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రైతు సంఘాల ఐక్య వేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)లో బికెయు కూడా ఒక భాగం.

కంగనా రనౌత్‌కు చెంపదెబ్బ



న్యూఢిల్లీ : సినీనటి, బిజెపి నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపి కంగనా రనౌత్‌కు తీవ్ర అవమానం ఎదురయింది. చండీగఢ్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్‌కు చెందిన ఒక మహిళా కానిస్టేబుల్ తన చెంపపై చెప్పుతో కొట్టారంటూ స్వయనా కంగనా రనౌత్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి ఆమె ఒక వీడియో కూడా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 'భద్రతా తనిఖీ సమయంలో ఈ సంఘటన జరిగింది. తనిఖీలకు వెళ్ళినప్పుడు ప్రక్కనే ఉన్న క్యాబిన్ నుంచి వచ్చిన మహిళా సిఐఎస్ఎఫ్ అధికారి నన్ను దుర్భాషలాడారు. చెప్పుతో చెంపపై కొట్టారు. ఎందుకు అలా చేశావని అడగ్గా, దానికి ఆమ రైతుల నిరసనలకు మద్దతుగా కొట్టినట్లు సమాధానం ఇచ్చింది' అని కంగనా తెలిపారు. తాను క్షేమంగానే ఉన్నానని, అయితే పంజాబ్‌లో పెరుగుతున్న ఉగ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలన్నదే తన ఆందోళనని చెప్పారు. కాగా, ఈ విషయాన్ని మొహాలీ జిల్లా పోలీసులు కూడా ధ్రువీకరించారు. అయితే తమకు ఫిర్యాదు అందలేదని, సిఐఎస్ఎఫ్ తన స్థాయిలో దర్యాప్తు చేస్తోందని చెప్పారు. కాగా, మహిళా కానిస్టేబుల్‌ను సిఐఎస్ఎఫ్ సస్పెండ్ చేసింది.

'ఇండియా'కే మద్దతు

• మేఘాలయ విపిపి పార్టీ

షిల్లాంగ్ : జాతీయ స్థాయిలో ఇండియా బ్లాక్‌కే తమ మద్దతు అని మేఘాలయ వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ (విపిపి) గురువారం ప్రకటించింది. జాతీయ స్థాయిలో ఏర్పడబోయే ఎన్‌డిఎ కూటమికి మీరు మద్దతు ఇస్తారా? అని విపిపి నేత అర్డెంట్ మిల్లర్ బసయామ్మోయిట్‌ని మీడియా ప్రశ్నించింది. ఈ ప్రశ్నపై మిల్లర్ స్పందించారు. 'సైద్ధాంతిక విబేధాల కారణం వల్లే మా పార్టీ జాతీయస్థాయిలో కూడా కాషాయ పార్టీతో ఏకీభవించడం లేదు. విపిపి పార్టీ లౌకికవాదానికి, అన్ని మతాలను గౌరవించేందుకు కట్టుబడి ఉంది. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి కాదు.. మేము ఇండియా బ్లాక్‌కే మద్దతు ఇస్తాము. మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం ఇండియా బ్లాక్‌కి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది' అని మిల్లర్ జవాబిచ్చారు.

కాగా, షిల్లాంగ్ స్థానంలో విపిపి పార్టీ అభ్యర్థి రికీ ఎ.జె సింకోన్.. కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపి కాంగ్రెస్ నేత విన్సెంట్ పాలపై 3.7 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. తురా లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి సలెంగ్ ఎ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ఇండియా బ్లాక్‌కు మొగ్గుచూపుతారా? లేక స్వతంత్ర అభ్యర్థిగా ఉంటారా? అని మిల్లట్‌ని ప్రశ్నించగా.. ఈ విషయంపై ఇంకా చర్చించలేదు అని ఆయన అన్నారు.

ఎపి, బీహార్‌లకు ప్రత్యేక హోదా నెరవేరుస్తారా..?

• మోడీకి జైరాం రమేష్ ప్రశ్నలు



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్, బీహార్‌లకు ప్రత్యేక హోదా ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేరుస్తారా? అని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్.. ఆంధ్రప్రదేశ్, బీహార్‌లకు సంబంధించి నాలుగు ప్రశ్నలు సంధిస్తూ 'ఎక్స్'లో ఓ వీడియో పోస్టు చేశారు.

"ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని ఏప్రిల్ 30, 2014న తిరుపతి వేదికగా మోడీ హామీ ఇచ్చారు. తద్వారా భారీస్థాయిలో పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఈ హామీ ఇచ్చి ఇప్పటికి పదేళ్లయ్యింది.. కానీ, అది జరగలేదు. ఇప్పుడు ఆ హామీ నెరవేరుతుందా? ఏపీకి ప్రధానమంత్రి ప్రత్యేక హోదా కల్పిస్తారా?" అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. అలాగే.. వైజాగ్ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించేందుకు మోడీ ప్రయత్నాలు చేస్తున్నారని, దీన్ని అన్ని పార్టీలు వ్యతిరేకించాయన్నారు. ఇప్పుడైనా ఆ ప్రైవేటీకరణను అడ్డుకుంటారా? అని మోడీని నిలదీశారు.

ఎన్‌డిఎ కూటమిలోనే ఉన్న నీతీశ్‌కుమార్ ఎంతోకాలంగా బిహార్‌కు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని.. దీనిపై ప్రధాని మాత్రం మౌనం వీడటం లేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ డిమాండ్ నెరవేరుస్తారా..అని ప్రశ్నించారు. అలాగే బీహార్‌లో కాంగ్రెస్, ఆర్‌జెడి, జెడి(యు) ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కులగణన చేపట్టామన్నారు. దీనిని దేశవ్యాప్తంగా నిర్వహించాలని, నీతీశ్ కూడా ఇందుకు మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇలా దేశం మొత్తం కులగణన చేపడతామని ప్రధాని హామీ ఇస్తారా? అని జైరాం రమేష్ ప్రశ్నించారు.

రాష్ట్రపతికి నివేదిక అందజేస్తున్న రాజీవ్‌కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు

రాష్ట్రపతికి లోక్‌సభ విజేతల జాబితా

• నివేదిక అందజేసిన సిఇసి రాజీవ్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో విజేతల జాబితాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎలక్షన్ కమిషన్ గురువారం సమర్పించింది. రాష్ట్రపతి భవన్‌లో సాయంత్రం 4:30 గంటలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఈ జాబితాను రాష్ట్రపతికి అంద చేశారు. '18వ లోక్‌సభకు జరిగిన సాధారణ ఎన్నికల తరువాత సభకు ఎన్నికైన సభ్యుల పేర్లతో కూడిన జాబితాను ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 73 ప్రకారం రాష్ట్రపతికి సమర్పించారు' అని రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో 18వ లోక్‌సభను ఏర్పాటు చేసేందుకు అధికారిక ప్రక్రియ ఇప్పుడు ప్రారంభం కానుంది. కాగా, కేంద్ర మంత్రివర్గం సిఫార్సును ఆమోదిస్తూ 17వ లోక్‌సభను రద్దు చేస్తూ రాష్ట్రపతి బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

పోస్టల్ బ్యాలెట్ మినహా మొత్తం 65.79 శాతం పోలింగ్

లోక్‌సభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ మినహా 65.79 శాతం పోలింగ్ నమోదయింది. పోస్టల్ బ్యాలెట్ వివరాలు తరువాత తుది గణాంకాలు మారవచ్చని పేర్కొంది. మొత్తం 64.2 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఇటీవల విలేకరుల సమావేశంలో తెలిపారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 67.40 శాతం పోలింగ్ నమోదయింది. 2019లో దేశంలో 91.20 కోట్ల మంది ఓటర్లు ఉండగా వీరిలో 61.6 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఏడాది ఎన్నికలకు ఓటర్ల సంఖ్య 96.88 కోట్లకు పెరిగింది.

ఢిల్లీలో దాహందాహం..

ఢిల్లీలో నీటకి పాట్లు

హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటి విడుదలకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీ గుక్కెడు మంచినీటి కోసం తల్లడిల్లుతోంది. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి సుప్రీంకోర్టు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీకి తక్షణమే 137 క్యూసెక్‌ల నీటిని విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. హత్నికుండ్ బ్యారేజీ నుంచి ఈ నీటిని వజీరాబాద్ బ్యారేజీకి విడుదల చేయాలని తెలిపింది. జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ కెవి విశ్వనాథన్ వెకేషన్ ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌తో కూడిన యమునా రివర్ బోర్డు సమావేశ మినిట్స్‌ను పరిశీలించిన తరువాత ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5న ఢిల్లీలో రివర్ బోర్డు సమావేశం జరిగింది. అయితే ఈ నది జలాలను హర్యానా మీదుగా ఢిల్లీకి వెళ్తాయి. దీంతో సుప్రీం ఆదేశాలపై హర్యానా అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనికి జస్టిస్ మిశ్రా స్పందిస్తూ 'మిమల్ని (హర్యానా) ఢిల్లీకి నీరు ఇవ్వమని అడగడం లేదు. నీటికి మార్గం ఇవ్వవల్సిన అవసరం ఉంది' అని తెలిపారు. హర్యానా రాజకీయాలు చేస్తోందని ఢిల్లీ తరుపున న్యాయవాది ఎ.ఎం. సింఘ్వి ధర్మాసనం ముందు తన వాదనలు వినిపించారు. ఈ సంక్షోభ సమయంలో ఢిల్లీకి ప్రస్తుత నెలకు 136 క్యూసెక్‌ల నీరు అవసరమని చెప్పారు. ఈ నెల 7న 137 క్యూసెక్‌ల నీటిని విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే హర్యానాకు నీటి విడుదల గురించి ముందస్తు సమాచారం ఇవ్వాలని కూడా ఆదేశించింది. 137 క్యూసెక్‌ల నీటిని హిమాచల్‌ప్రదేశ్ విడుదల చేసిందో లేదో తెలుసుకోవడానికి యమునా రివర్ బోర్డు, హర్యానా పరిశీలించుకోవచ్చునని తెలిపింది. అలాగే లీకేజీలు, ఇతర మార్గాల్లో నీరు వృథా కాకుండా చూసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు దేశరాజధానిలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతుండటంతో ప్రజలు అనుభవిస్తున్న నీటి ఎద్దడిని గుర్తు చేస్తూ సుప్రీంకోర్టును ఢిల్లీ ప్రభుత్వం ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

బర్డ్ ఫ్లూ వైరస్‌తో మెక్సికోలో వ్యక్తి మృతి

మెక్సికో సిటీ : బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్2) వైరస్ సంక్రమించడంతో ఒక వ్యక్తి మెక్సికోలో మరణించాడని, అయితే ఆ వ్యక్తికి అప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలు వున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ప్రకటించింది. అయితే ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజానీకానికి వున్న ముప్పు చాలా తక్కువని పేర్కొంది. జ్వరం, శ్వాస సరిగా తీసుకోకపోవడం, వాంతులు, విరోచనాలు, వికారం వంటి లక్షణాలతో బాధపడుతూ ఏప్రిల్‌లో మెక్సికో సిటీలో 59 ఏళ్ళ వ్యక్తి మరణించాడని బుధవారం ఒక ప్రకటనలో డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. ఈ లక్షణాలు తీవ్రమవడానికి ముందు మూడు వారాలుగా ఆ వ్యక్తి ఇతర సమస్యలతో మంచానికే పరిమితమయ్యారని ఆ వ్యక్తి బంధువులు తెలిపారు. కిడ్నీ వైఫల్యం, షుగర్, రక్తపోటు వంటి సమస్యలతో ఆ వ్యక్తి బాధపడుతున్నారని మెక్సికో ప్రజారోగ్య విభాగం తెలిపింది. ఏప్రిల్ 24న ఆస్పత్రికి వచ్చారని, అదే రోజు మరణించాడని పేర్కొంది.. తొలిగా జరిపిన పరీక్షల్లో గుర్తు తెలియని ఫ్లూ అని వచ్చిందని, దానిపై వారాల తరబడి ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయగా బర్డ్ ఫ్లూ వైరస్‌గా నిర్ధారణ అయిందని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. ఇతరత్రా గల అనారోగ్య సమస్యల వల్ల ఈ వైరస్ లక్షణాలు మరింత ఉధృతంగా వున్నాయని అమెరికాకు చెందిన ఆరోగ్య నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. అయతే ఈ వ్యక్తికి అసలు ఈ వైరస్ ఎలా సంక్రమించిందన్నది పెద్ద సమస్యగా వుందన్నారు. ఆ వ్యక్తితో సంబంధాలు కలిగిన వారిని పరీక్షించామని, వారికి ఈ వైరస్ సోకినట్లు వెల్లడి కాలేదని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది.

సూడాన్ గ్రామంపై పారా మిలటరీ బలగాల దాడి

• వంద మంది వరకు గ్రామస్తులు మృతి

ఖార్టూమ్ : సెంట్రల్ సూడాన్‌లోని ఒక గ్రామంపై పారా మిలటరీ ఆర్‌ఎస్ఎఫ్ బలగాలు దాడి చేసి వందమంది వరకు ప్రజలను మట్టుబెట్టాయని స్థానిక ప్రజాస్వామ్య అనుకూల కార్యకర్తలు తెలిపారు. సూడాన్ ఆర్మీతో ఏడాదికి పైగా యుద్ధాన్ని సాగిస్తున్న ఆర్‌ఎస్ఎఫ్ భారీగా శతఘ్నులను మోహరించి వద్ అల్ నూరా గ్రామంలో ఈ కిరాతకానికి దిగిందని వద్ మదాని ప్రతిఘటనా కమిటీలు సోషల్ మీడియాలో పోస్టు పెట్టాయి. మూకుమ్మడిగా ఖననం చేసేందుకు తరలిస్తున్న డజన్ల సంఖ్యలోని మృతదేహాల ఫోటోలను ఈ కమిటీలు సోషల్ మీడియాలో షేర్ చేశాయి. సాయం కావాలని కోరినా సూడాన్ ఆర్మీ పట్టించుకోవడం లేదని తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా మహిళలు, పిల్లలు, వృద్ధులే బాధితుల్లో వున్నారని డార్ఫర్ ప్రావిన్స్ గవర్నర్ మిని అరకో తెలిపారు. ఆర్‌ఎస్ఎఫ్ తరచుగా గ్రామాలకు గ్రామాలనే లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగుతూ వుంటుంది. కాగా తాము తీవ్రవాద స్థావరాలపైనే దాడులు చేశామని ఆర్‌ఎస్ఎఫ్ బుధవారం ఒక ప్రకటన చేసింది. అందులో పౌరులెవరూ మరణించలేదని తెలిపింది. కానీ ఒక పద్ధతి ప్రకారమే ఆర్‌ఎస్ఎఫ్ ఈ దాడులకు పాల్పడుతుందని, ఇవన్నీ నేరపూరితమైన చర్యలేనని వద్ మదానీ ప్రతిఘటనా కమిటీలు తెలిపాయి.

కోటాలో మరో విద్యార్థి బలవన్మరణం..

రాజస్థాన్ : ప్రవేశ పరీక్షలు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థిని తనువు చాలించింది. మధ్యప్రదేశ్‌లోని రేవాకు చెందిన బగీషా తివారీ (18) అనే యువతి తన తల్లి, సోదరుడితో కలిసి కోటాలోని జవహర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (యూజీ) కు సిద్ధమవుతున్న ఆమె కోటాలో కోచింగ్ తీసుకుంటోంది. అయితే, ఆమె మంగళవారం నీట్-యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు వెలువడిన తర్వాత బుధవారం సాయంత్రం బలవన్మరణానికి పాల్పడింది. తాను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కర్ణాటకలో వాల్మీకి కార్పొరేషన్ నిధుల గోల్‌మాల్

• ఎస్‌టి సంక్షేమ శాఖ మంత్రి నాగేంద్ర రాజీనామా

బెంగుళూరు : మహర్షి వాల్మీకి ఎస్‌టి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో నిధులు గోల్‌మాల్ అంశం కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. దాదాపు రూ.88 కోట్లకు పైగా చేతులు మారాయన్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ఎస్‌టి సంక్షేమం, యువజన సాధికారిత, క్రీడా శాఖ మంత్రి బి.నాగేంద్ర గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తన రాజీనామా లేఖను అందజేశారు. ఈ వివాదం కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే తాను రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజీనామా కోసం తనపై ఎవ్వరూ ఒత్తిడి చేయలేదని చెప్పారు. బళ్లారి రూరల్ నియోజకవర్గం నుంచి నాగేంద్ర నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వంలో రాజీనామా చేసిన తొలి మంత్రిగా నిలిచారు. కాగా, వాల్మీకి కార్పొరేషన్ నుంచి అక్రమంగా నగదును బదిలీ చేసుకున్నారని నాగేంద్ర ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. కార్పొరేషన్‌లో రూ. 88 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ముంబయి ప్రధాన కార్యాలయంగా ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబిఐకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుతో సిబిఐ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసింది. ఈ కేసును సిబిఐకి అప్పగించడంపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర బుధవారం తెలిపారు. ఈ కేసును ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు చేస్తోంది.

కార్తీ చిదంబరానికి ఊరట

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరానికి చైనా వీసా కేసులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు గురువారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.త లక్షరూపాయల వ్యక్తిగత బాండ్, ఇదే మొత్తానికి ఇద్దరు పూచీకత్తుపై ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా బెయిల్ మంజూరు చేశారు.

కాగా, 263 మంది చైనా పౌరులకు వీసాలు ఇప్పించేందుకు తన సహచరుడి ద్వారా పంజాబ్‌కు చెందిన బెల్ టూల్స్ అనే సంస్థ నుంచి రూ. 50 లక్షలు లంచం అందుకున్నట్లు కార్తీ చిదంబరంపై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సిబిఐ కేసు నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) ఇటీవల కార్తీ చిదంబరం, ఎస్ భాస్కరరామన్ వంటి పలువురిని నిందితులుగా పేర్కొంటూ ఫిర్యాదును దాఖలు చేసింది. మార్చి 19న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులోని ఏడుగురు నిందితులకు సమన్లు జారీ చేసింది.

సమ్మర్‌లో చెన్నై టూరు

ఈ ఏడాది వేసవి సెలవుల్లో నేను బాగా ఎంజాయ్ చేశాను. మునుపెన్నడూ ఇంత ఆనందం నాకు దొరకలేదు. ఈ ఏడాది మా ఫ్యామిలీ మొత్తంగా తమిళనాడు టూర్‌కు వెళ్లాం. నేను ఆంధ్రప్రదేశ్ దాటి మరో రాష్ట్రం వెళ్లటం ఇదే మొదటిసారి. ఇంతదూరం రైలు ప్రయాణం చాలా బాగుంది. దారి పొడవునా అన్ని ప్రాంతాలను గమనించాను. ప్రకృతి అందాలకు పులకరించిపోయాను. నేను తీసుకెళ్లిన డైరీలో నాకు కనిపించిన ప్రతి ఊరి పేరు రాసుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌తోపాటుగా తమిళనాడులోని చాలా కొత్త ప్రాంతాల పేర్లు నాకు తెలియనవి తెలుసుకోవటం ఎంతో సంతోషం అనిపించింది.

చెన్నైలో మూడు రోజులు అద్దెకు గదులు తీసుకుని ఉన్నాం. ప్రతిరోజూ ఉదయమంతా టూర్‌కు వెళ్లటం రాత్రికి ఆ గదుల్లో విశ్రాంతి తీసుకునేవాళ్లం. మెరీనా బీచ్‌లో స్నానం ఎంతో ఉల్లాసాన్ని ఇచ్చింది. మొసళ్ల పార్కు ఒళ్లు గగుర్పాటుకు గురిచేసింది. పార్కులు, చారిత్రకమైన ప్రాంతాలను సైతం సందర్శించాము. మహాబలిపురం, కాంచి, గోల్డెన్ టెంపుల్ వంటి ప్రాంతాలు చాలా చూడముచ్చటగా ఉన్నాయి. ఇది మరచిపోలేని టూరు.

ప్రాతారు అభినయి, 5వ తరగతి,
గుడ్‌న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూలు, తాడేపల్లి, గుంటూరు జిల్లా

నాట్యమంటే నాకెంతో ఇష్టం!

నాకు కూచిపూడి, భరతనాట్యం అంటే ఎంతో ఇష్టం. అందుకే చిన్నప్పటి నుంచి ఎంతో ఇష్టంగా నేర్చుకుంటున్నా. నాట్యాచార్యులు సప్పా రవి కుమార్ శిక్షణలో మంచి మెళకువలు నేర్చుకున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే కళా, సాంస్కృతిక ఉత్సవాలకు సైతం హాజరై అక్కడ జరిగే నాట్య ప్రదర్శనల్లో పాల్గొనటం నాకు ఎంతో మధురానుభూతి. నాతోపాటుగా మా పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు వి.సాధన సూర్యా, ఆకురాతి రిత్విక అద్భుత ప్రతిభ కనబరిచి ఎన్నో బహుమతులు అందుకున్నారు. ఇలా నృత్యప్రదర్శనల్లో పాల్గొనటం ద్వారా ప్రతిభ కనబరిచి పలు రకాల పురస్కారాలను సైతం పొందాను. నాట్యంతో పాటు చదువులోనూ, ఆటల్లోనూ నేను ముందుంటాను. ఇటీవల కాకినాడలో నర్తనకేళి నంది పురస్కారం అందుకున్నారు. మా పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో మేము ముగ్గురం ఉత్సాహంగా పాల్గొంటుంటాం. మా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మలత, మిగతా ఉపాధ్యాయులు మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.

- ఎస్.శ్రావ్య,
కొండపల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల,
ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

బొమ్మరిల్లు



- కూండ్రపు మౌనిక, 1వ తరగతి,
ఎంపీపీఎస్, గొంపవానిపాలెం,
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.



కె.నిర్వి, 6వతరగతి,
సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూలు,
పురుషోత్తపట్నం



- ఆరిపాక సూర్య ప్రకాష్,
1వ తరగతి,
ఎంపీపీఎస్, గొంపవానిపాలెం,
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

ఆఫాపత్ హుస్సేన్ షేక్,
1వ తరగతి,
గుడ్‌షెఫర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూలు,
నంద్యాల.



ఈ సృజనశీలిపై ఎందుకంత కక్ష?

ప్రపంచం మెచ్చిన దర్శకురాలు పాయల్ కపాడియా. కానీ, సొంత దేశంలో ఆమె చాలా కాలంగా దేశద్రోహం కేసును ఎదుర్కొంటోంది! ఊహల్లోని కథలను అద్భుతంగా దృశ్యమానం చేసే సృజనాత్మకత; అన్యాయం అనిపించినదాన్ని ఎదిరించే నిర్భయత ఆమె సొంతం. దేశద్రోహం కేసును ఎదుర్కొంటున్న ఆమె ఇటీవల 'కేన్స్'లో పురస్కారం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచింది. గత నెలలో ఫ్రాన్స్‌లో జరిగిన 'కేన్స్' చలన చిత్రోత్సవంలో 'ఆల్ వియ్ ఇమాజిన్ యాజ్ లైట్' చిత్ర ప్రదర్శన పూర్తి కాగానే ప్రేక్షకులందరూ 8 నిమిషాలపాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో అభినందించారు. ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ ప్రిక్స్ పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. ఆ తరువాత దేశ ప్రధాని మోదీతో సహా ఎందరో ప్రముఖులు ఆమెపై ప్రశంసలు కురిపించారు. ఈ అభినందనలను ఆస్వాదిస్తున్న సమయంలోనే ఆమె పుణేలోని సెషన్స్ కోర్టు వాయిదాకు హాజరు కావాలని సమన్లు అందాయి. వివిధ ప్రజా సమస్యలపై ఆమె ప్రజల పక్షాన నిలవడమే ఆమె చేసిన తప్పు! మోడీ ప్రభుత్వం ఆమెపై కత్తి కట్టింది. 'పాకిస్తాన్‌కు వెళ్ళిపో' అంటూ కొంతమంది మతోన్మాదులు ఆమె సోషల్ మీడియాలో ఆమెపై విరుచుకుపడ్డారు.

ఒకపక్క ఆమె దేశభక్తిని శంకించే మూకల నుంచి ట్రోల్స్‌ని ఎదుర్కొంటూనే- మరోపక్క సృజనాత్మక కృషిని కొనసాగించి, తన సినిమా ద్వారా దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చారు. ఆమెపై దేశద్రోహం కేసును ఎత్తివేయాలని, ఆమెను గౌరవించాలని దేశవ్యాప్తంగా చాలామంది మేధావులు కోరుతున్నారు. ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు సామాజిక వేత్తలు, కవులు, కళాకారులు, విద్యావేత్తలు పాయల్ కపాడియాకు మద్దతుగా గళమెత్తారు. ఆమెపై అక్రమంగా బనాయించిన దేశద్రోహం కేసును ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

రుషివ్యాలీలో విద్యాభ్యాసం

తల్లి నళినీ మాలిని చిత్రకారిణి కావటంతో పాయల్ కపాడియా ఆ రంగంలో రాణించటానికి దోహదపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో ఉన్న రుషి వ్యాలీ స్కూల్లో చదువు ఆమె సృజనాత్మక వికాసానికి బాటలు పరిచింది. స్కూల్లోని ఫిల్మ్ క్లబ్‌లో రుత్విక్ ఘటక్, ఆంద్రీ తార్కోవిస్కీ లాంటి దిగ్గజ సినిమా దర్శకులతో ఏర్పడిన పరిచయంతో ఆమె అద్భుతాలు సృష్టించగలిగారు. ముంబైలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాక పుణేలోని 'ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా' (ఎఫ్‌టిఐఐ)లో ఫిల్మ్ డైరెక్షన్ కోర్సులో 2012లో రెండో ప్రయత్నంలో సీటు సంపాదించారు. మరోవైపు అడ్వర్టయిజింగ్ రంగంలో, వీడియో ప్రాజెక్టుల్లో పనిచేస్తూ ప్రతిభకు పదును పెట్టడంతో ఇంత అద్భుతాలు చేయగలిగారు. అలాంటి సృజనశీలిపై దేశద్రోహం కేసు బనాయించటం సిగ్గుచేటు.

నిరసన తెలిపినందుకు ...

2015లో బిజెపి సభ్యుడు, సినీ, టీవీ నటుడు గజేంద్ర చౌహాన్‌గా ఎఫ్‌టిఐఐ చైర్మన్‌గా కేంద్ర ప్రభుత్వం నియామకాన్ని ప్రకటించగా అప్పట్లో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. అతడు విద్యార్థినులను లైంగికంగా వేధించిన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పెద్దలు ఈ సమస్యపై తమతో చర్చించాలని విద్యార్థులు డిమాండ్ చేసినా ఎలాంటి స్పందన రాలేదు. విద్యార్థులు 139 రోజుల పాటు పెద్దఎత్తున ఆందోళనలు జరిపారు. దానికి నాయకత్వం వహించిన వారిలో పాయల్ ఒకరు. ఆ ఆందోళనల కాలంలో ఆ సంస్థ డైరెక్టర్ ప్రశాంత్ పత్రబేనేను నిర్బంధించారంటూ 35 మంది విద్యార్థులపై కేసులు పెట్టారు. ఛార్జిషీట్లో పాయల్‌ను 25వ నిందితురాలిగా చేర్చారు. తరువాతి ఆందోళనల నేపథ్యంలో దేశద్రోహం కేసు బనాయించారు. హాస్టల్ నుంచి ఖాళీ చేయించారు. ఇనిస్టిట్యూట్ నుంచి సస్పెండ్ చేశారు. వచ్చే స్కాలర్‌షిప్‌ను కూడా ఆపేశారు. ఫారిన్ ఎక్స్చేంజ్ పోగ్రామ్ నుంచి ఆమె పేరును తప్పించారు. అయినా, ఆమె ఆత్మస్థైర్యం కోల్పోలేదు. 2015లోనే తాను రూపొందించిన 'ది లాస్ట్ మ్యాంగో బిఫోర్ మాన్సూన్'... 'ఒబెర్హాసెన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం'లో ప్రత్యేక జ్యూరీ పురస్కారం సాధించారు. ఆ తరువాత 'ఆఫ్టర్నూన్ క్లౌడ్స్' లఘు చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు మనదేశం నుంచి అధికారిక ఎంట్రీగా ఎంపికైంది. దీంతో ఎఫ్‌టిఐఐ దిగొచ్చింది.

పాయల్ కపాడియా తీసిన 'అండ్ వాట్ ఈట్ ది సమ్మర్ సేయింగ్' డాక్యుమెంటరీ 'బెర్లిన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం'లో గ్లోబల్ ప్రీమియర్‌గా ప్రదర్శితంకావడంతో పాటు ముంబై అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రయోగాత్మక చిత్రం బహుమతిని, ఆమ్స్టర్డామ్ అంతర్జాతీయ డాక్యుమెంటరీ ఫెస్టివల్లో ప్రత్యేక జ్యూరీ పురస్కారాన్నీ సాధించింది. 2021లో 'ఎ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్' డాక్యుమెంటరీ 'కేన్స్ చలన చిత్రోత్సవం'లో, '26వ బూసాన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం'లో ప్రదర్శితమై ప్రశంసలు పొందింది.

ప్రశ్నిస్తే నిర్బంధాలా?

నియంతృత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, నిర్బంధాలకు గురిచేయడం బీజేపీ ప్రభుత్వ పాలనలో నిత్యకృత్యమయ్యాయి. ఈ పదేళ్ల కాలంలో కవులు, కళాకారులు, రచయితలు సహా మేధావులపై అక్రమ దాడులు పెరిగాయి. ఆ విధంగా కపాడియాపై కేసులు బనాయించి, భయపెట్టాలని చూశారు. అయినా సరే ఆమె ధైర్యం కోల్పోలేదు. దేశం గర్వించే విధంగా కేన్స్ ఉత్సవాల్లో మొదటి భారతీయ దర్శకురాలిగా బహుమతి పొందడం దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసింది. ఇప్పటికైనా కేసులు ఎత్తివేసి పద్మశ్రీ పురస్కారం ఇవ్వాలని మేధావులు, కళాకారులు కోరుతున్నారు.

'బెంజ్'లో అతిథిగా సూర్య

దర్శకుడు లోకేష్ కనకరాజ్ కథ రాసి, సొంతంగా నిర్మిస్తున్న 'బెంజ్' చిత్రంలో లారెన్స్ కథానాయకుడిగా నటించనున్నారు. ఇందులో హీరో సూర్య అతిథి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఆయన 'కంగువ' చిత్రంతో బిజీగా ఉన్నారు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తన 44వ చిత్రాన్ని చేయడానికి సిద్ధమవుతున్నారు. వాడివాసల్ చిత్రం కూడా షూటింగ్ జరుగుతోంది. కమల్ హాసన్ 'విక్రమ్' సినిమా చివరి ఘట్టంలో సూర్య రోలెక్స్ అనే అతిథి పాత్రలో నటించారు.

వచ్చే వేసవికి 'కాంచన 4'

రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంచన'. హారర్, కామెడీ జానర్‌లో ట్రెండ్‌ని సెట్ చేసిన ఈ సినిమా ఇప్పటికే మూడు భాగాలుగా వచ్చి భారీ హిట్‌ను అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి నాలుగో పార్ట్‌ను ప్రకటించారు. 'కాంచన 4' పేరుతో ఇది రానుంది. సెప్టెంబర్‌లో దీని షూటింగ్ ప్రారంభించనున్నారు. దీనికి కూడా లారెన్స్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది వేసవి కానుకగా దీన్ని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

'మా' నుంచి హేమ సస్పెన్షన్

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టయిన టాలీవుడ్ నటి హేమపై మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ (మా) సస్పెన్షన్ వేటు వేసింది. హేమను 'మా' నుంచి సస్పెండ్ చేయడానికి సభ్యుల అభిప్రాయాలు కోరుతూ ప్రెసిడెంట్ మంచు విష్ణు బుధవారం మా అసోసియేషన్ గ్రూప్ లో మెసేజ్ పెట్టారు. సభ్యులంతా హేమను సస్పెండ్ చేయాల్సిందే అంటూ సమాధానం పంపినట్లు సమాచారం. కేసు నుంచి క్లీన్‌చిట్ వచ్చే వరకూ ఆమె సస్పెన్షన్ కొనసాగుతుందని మా అధ్యక్షులు ఎం.విష్ణు ప్రకటించారు.

నేడు 'లవ్, మౌళి' విడుదల

నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ 2.0గా కనిపించబోతున్న చిత్రం 'లవ్, మౌళి'. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్. రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని శుక్రవారం నాడు విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను హీరో నవదీప్ మీడియాతో పంచుకున్నారు. 'ప్రేక్షకుల ఆలోచనలో మార్పు వున్నప్పుడు మనం కూడా మారాలి. లవ్, మౌళికి వచ్చిన స్పందన బట్టి నా తదుపరి చిత్రాల ఎంపిక ఆధారపడి ఉంటుంది' అని వివరించారు.

'కృతిశెట్టిని నా జోడీగా భావించలేను'

హీరో విజయ్ సేతుపతి త్వరలోనే 'మహారాజ'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా ఆయన మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. హీరోయిన్ కృతిశెట్టి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమెతో సినిమాలను తిరస్కరించడానికి గల కారణాన్ని వివరించారు. 'నేను నటించిన 'డీఎస్పీ' సినిమాలో కృతిని హీరోయిన్‌గా తీసుకుంటే చేయలేనని చెప్పా. దానికి కారణం 'ఉప్పెన'లో ఆమెకు తండ్రిగా నటించాను. అది మంచి విజయాన్ని సాధించింది. కుమార్తెగా నటించిన అమ్మాయితో రొమాంటిక్ సీన్స్ చేయలేను. అందుకే వద్దు అని చిత్రబృందానికి చెప్పాను. 'ఉప్పెన'లో కొన్ని క్లైమాక్స్ సన్నివేశాల్లో నటిస్తున్నప్పుడు కృతి కంగారు పడింది. 'నాకు నీ వయసు ఉన్న కుమారుడు ఉన్నాడు. నన్ను నీ తండ్రిగా భావించు' అని ధైర్యం చెప్పాను. కూతురిగా భావించిన ఆమెకు జోడీగా నటించడం నా వల్ల కాదు' అని వివరించారు. 'ఉప్పెన' తర్వాత రెండు సినిమాల్లో హీరోయిన్‌గా కృతిని ఎంపిక చేయగా విజయ్‌సేతుపతి తిరస్కరించారు.

పెళ్లయితే పక్కన పెట్టేస్తారా?

'బాలీవుడ్, సౌత్ ఇండస్ట్రీ మధ్య చాలా తేడా ఉంది. దక్షిణాదిలో పెళ్లయిన హీరోయిన్లని బాగా లేరని పక్కన పెట్టేస్తారు. అదే హిందీలో మాత్రం పెళ్లయినా సరే హీరోయిన్లుగా నటిస్తుంటారు. షర్మిళా ఠాకుర్, హేమమాలిని మొదలుకొని దీపికా పదుకొణె, ఆలియా భట్ లాంటి వాళ్లకు హీరోయిన్లుగా అవకాశాలు వస్తున్నాయి. దక్షిణాదిలో అలాంటి పరిస్థితి లేదు. దీనికి నయనతార అతీతం. ఆమె మంచి సినిమాలు చేస్తోంది. కాగా దక్షిణాదిలో నెలకొన్న ఈ పరిస్థితిని త్వరలో మారుద్దాం' అని కాజల్ అగర్వాల్ అన్నారు. శుక్రవారం నాడు 'సత్యభామ' సినిమా విడుదల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. దక్షిణాది సినిమా పరిశ్రమ గురించి పై విధంగా స్పందించారు. గతంలో ఇలియానా, తాప్సీ, పూజా హెగ్డే ఇలాంటి కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. 'లక్ష్మీ కల్యాణం' అనే తెలుగు మూవీతో హీరోయిన్‌గా కాజల్ పరిచయమైన విషయం తెలిసిందే. 'మగధీర'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

ఇక సెలవు: సునీల్ ఛెత్రీ

భారత్-కువైట్ మ్యాచ్ డ్రా

కోల్‌కతా: భారత్-కువైట్ జట్ల మధ్య సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయర్ ఆఖరి లీగ్ మ్యాచ్ డ్రా అయ్యింది. రెండు అర్ధభాగాల నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. దీంతో 0-0తో మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ మ్యాచ్ తర్వాత ఫుట్‌బాల్ క్రీడకు గుడ్ బై చెబుతున్నట్లు సునీల్ ఛెత్రీ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత అతడు మైదానమంతా తిరుగుతూ ఇంతకాలం ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య ఫుట్‌బాల్ ఆట నుంచి ఇక వైదొలుగుతున్నట్లు, సెలవు... అంటూ తెలిపాడు. సునీల్ ఛెత్రీ కెరీర్‌లో మొత్తం 151 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 94గోల్స్ కొట్టాడు. భారత్ తరపున అత్యధిక గోల్స్ చేసిన ఏకైక, దిగ్గజ ఆటగాడు ఛెత్రీ మాత్రమే. భారత ఫుట్‌బాల్ జట్టుకు కెప్టెన్‌గా సుదీర్ఘ కాలం కొనసాగిన ఛెత్రీ రెండు దశాబ్దాల పాటు జాతీయ జట్టులో కొనసాగాడు. ఛెత్రీ వీడ్కోలుతో భారత ఫుట్‌బాల్ జగత్తులో ఛెత్రీ శకం ముగిసింది.

ఉగాండా అదరహో..

- **టి20 ప్రపంచకప్‌లో తొలి గెలుపు**

గయానా: క్రికెట్ పసికూన, ఆఫ్రికా దేశం ఉగాండా ప్రపంచకప్ టోర్నీల్లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. టి20 వరల్డ్‌కప్ 2024లో భాగంగా పపువా న్యూ గినియా (పిఎన్‌జి)తో జరిగిన మ్యాచ్‌లో ఉగాండ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉగాండా ఆటగాళ్లు, అభిమానులు తమ తొలి విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానుల కేరింతలు, డ్యాన్స్‌లతో గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియం హోరెత్తిపోయింది. మ్యాచ్ అనంతరం ఉగాండా ఆటగాళ్ల సంబురాలు అంబరాన్ని అంటాయి. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఉగాండా.. పపువా న్యూ గినియాను 77 పరుగులకే పరిమితం చేసింది. ఉగాండ 43ఏళ్ల స్పిన్నర్ ఫ్రాంక్ న్సుబు 4 ఓవర్లలో కేవలం 4 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఫ్రాంక్ స్పెల్‌లో 2 మెయిడిన్ ఓవర్లు ఉండటం విశేషం. ఫ్రాంక్‌తో పాటు అల్పేశ్, జుమా మియాగి, కోస్మాస్ క్యేవుటాకు రెండేసి, కెప్టెన్ మసాబాకు ఒక వికెట్ దక్కాయి. పీఎన్‌జీ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్ చేయగలిగారు. వీరిలో హిరి హిరి(15) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఉగాండ 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత రియాజత్ అలీ షా(33), జుమా మియాగి(13) బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఉగాండను గెలిపించారు. వీరిద్దరు ఓ మోస్తరుగా రాణించడంతో ఉగాండ 18.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పపువా న్యూగినియా బౌలర్లలో అలెయ్ నావ్, నార్మన్ వనువాకు రెండేసి, చాడ్ సోపర్, అస్సద్ వలా ఒక్కో వికెట్ పడగొట్టారు.

టి20 ప్రపంచకప్‌లో
అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు...

1.	ఫ్రాంక్ న్సుబుగా(ఉగాండ)	4-2-4-2
2.	బార్ట్‌మన్(దక్షిణాఫ్రికా)	4-1-9-1
3.	మియాజీ(ఉగాండ)	4-0-10-2
4.	ఐరే(నేపాల్)	2-0-6-1

న్సుబుగా నయా చరిత్ర...

43 ఏళ్ల ఉగాండ బౌలర్ ఫ్రాంక్ న్సుబుగా చరిత్ర సృష్టించాడు. టి20 ప్రపంచకప్ చరిత్రలో అతి తక్కువ ఎనాకమీతో (1.00)తో ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టి20 ప్రపంచకప్‌లో భాగంగా పపువా న్యూగినియాపై ఫ్రాంక్.. 4 ఓవర్లలో 4 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. అతని స్పెల్‌లో ఏకంగా 2 మెయిడిన్ ఓవర్లు ఉండటం మరో విశేషం. టి20 వరల్డ్‌కప్ టోర్నీ చరిత్రలో ఇదే అతి తక్కువ ఎకానమీ బౌలింగ్.

ఒమన్‌పై కష్టంగా నెగ్గిన ఆసీస్

గ్రూప్-బిలో ఆస్ట్రేలియా జట్టు ఒమన్‌పై కష్టంగా నెగ్గింది. కెన్సింగ్టన్ ఓవల్ వేదికగా గురువారం ఒమన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 164పరుగులే చేసింది. ఛేదనలో ఒమన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్ల నష్టానికి 125పరుగులు చేసి ఓటమిపాలైంది. ఆసీస్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో ఓపెనర్ వార్నర్(56), స్టొయినీస్ (67నాటౌట్; 36బంతుల్లో 2ఫోర్లు, 6సిక్సర్లు) రాణించాడు. ఒమన్ ఆటగాడు మెహ్రాన్‌ఖాన్ బౌలింగ్‌లో స్టొయినీస్ ఏకంగా నాలుగు సిక్స్‌లు (2, 6, 6, 0, 6, 6) బాది 26 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాత బౌలింగ్‌లోనూ మెరిసి 19 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది.

ఫైనల్‌కు స్వైటెక్, పోలిని

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి టాప్‌సీడ్, పోలండ్‌కు చెందిన ఇగా స్వైటెక్, ఇటలీకి చెందిన 12వ సీడ్ పోలిని ప్రవేశించారు. గురువారం జరిగిన తొలి సెమీస్‌లో స్వైటెక్ 6-2, 6-4తో 3వ సీడ్, అమెరికా సంచలనం కోకా గాఫ్‌పై, పోలిని 6-3, 6-1తో రష్యాకు చెందిన ఆంద్రీవాపై వరుస సెట్లలో విజయం సాధించారు. తొలి సెమీస్ తొలి సెట్‌ను సునాయాసంగా నెగ్గిన స్వైటెక్.. రెండోగేమ్‌లో ఒక బ్రేక్ పాయింట్‌తో మ్యాచ్‌ను ముగించింది. ఈ మ్యాచ్‌లో గాఫ్ మూడు ఏస్‌లను సంధించినా ప్రయోజనం లేకపోయింది. అలాగే నాలుగు డబుల్స్ ఫాల్స్ కూడా గాఫ్ ఓటమికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. రెండో సెమీస్ కూడా ఏకపక్షంగానే సాగింది. తొలి సెట్‌లో రెండు బ్రేక్ ప్రాయింట్లు సాధించి 6-3తో చేజిక్కించుకున్న పోలినికి రెండో సెట్‌లో ఎదురు లేకుండా పోయింది. ఆ సెట్‌లో ప్రత్యర్థికి ఒక్క పాయింట్ మాత్రమే సమర్పించుకొని మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించింది. శనివారం జరిగే టైటిల్ పోరు స్వైటెక్, పోలినిల మధ్య జరగనుంది. స్వైటెక్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను మూడుసార్లు చేజిక్కించుకోగా.. పోలిని కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించింది.

సెమీస్‌లో బొప్పన్న జోడీకి నిరాశ..

పురుషుల డబుల్స్ సెమీస్‌కు చేరి మరో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై గురిపెట్టిన బొప్పన్న-ఎబ్డెన్ జోడీకి ఎదురుదెబ్బ తగిలింది. గురువారం జరిగిన సెమీస్‌లో మాథ్యూ ఎబ్డెన్(ఆస్ట్రేలియా)-బొప్పన్న(భారత్) జోడీ 5-7, 6-2, 2-6తో 11వ సీడ్ ఇటలీకి చెందిన బోలెల్లి-వవస్సోన్‌ల చేతిలో ఓడారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68